

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 41 పేజీలు: 12 వెల: 6.50




ఓపెన్ హైమర్‌కు 'ఆస్కార్' అవార్డుల పంట

- వివరాలు 'తెర'లో



## ఎన్నికల బాండ్ల సమాచారం నేడు ఇవ్వాల్సిందే

### లేదంటే ఎస్‌బిఐపై కోర్టు ధిక్కారం కేసు: 'సుప్రీం' ధర్మాసనం

**న్యూఢిల్లీ, మార్చి 11:** ఎన్నికల బాండ్ల వివరాలను నివేదించేందుకు మరికొంత గడువు కావాలని కోరిన భారతీయ స్టేట్‌బ్యాంకు విజ్ఞప్తిని భారత సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అంతేకాకుండా మంగళవారం నాటికల్లా మొత్తం వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందచేయాలని ఎన్నికల సంఘం కూడా ఈ వివరాలను తన వెబ్‌సైట్‌లో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకల్లా ప్రచురించాలని ఆదేశించింది. అంతేకాకుండా మంగళవారం సాయంత్రంలోపు ఈ వివరాలను వెల్లడించనిపక్షంలో ప్రభుత్వరంగంలోని ఎస్‌బిఐపై కోర్టుధిక్కార విచారణ కొనసాగించాల్సి ఉంటుందని కూడా హెచ్చరించింది. అంతకుముందు స్టేట్‌బ్యాంకు తమకు ఈ వివరాలిచ్చేందుకు మరికొంత సమయం కావాలని కోరుతూ పిటిషన్ దాఖలుచేసింది. ప్రస్తుతం ఈ బాండ్ల వ్యవస్థను రద్దుచేసినట్లుచెప్పిన ఎస్బీఐ మరికొంత గడువు ఇవ్వాలని కోరడంపైసుప్రీం ధర్మాసనం ధనుమాడింది. గడచిన 26 రోజులుగా బ్యాంకు ఈ అంశానికి సంబంధించి ఏంచేస్తున్నట్లని ప్రశ్నించింది. జూన్30వ తేదీకల్లా ఈ వివరాలు అందచేయగలమని అప్పటివరకూ గడువును పొడిగించాలంటూ సుప్రీంలో ఎస్బీఐ ప్రత్యేక పిటిషన్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే. గతనెల 15వ తేదీ సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఎన్నికలబాండ్ల స్కీంను రద్దుచేస్తూ ఇప్పటివరకూ జారీచేసిన బాండ్ల వివరాలను మార్చి 13వ తేదీలోపు వెల్లడించాలని ఎన్నికల సంఘాన్ని కూడా ప్రకటించింది. మరికొంత గడువు కావాలన్న ఎస్‌బిఐ విజ్ఞప్తిని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక తిరస్కరించింది. పిటిషనర్లు ఈ ఎన్నికల బాండ్ల స్కీంను తీవ్రంగా వ్యతిరేకించాయి.

# అభివృద్ధి అంటే ఇదే

## పులివెందుల ప్రగతి అనంతం..

### రూ. 861.84 కోట్లతో పలు నిర్మాణ పనులను ప్రారంభించిన సిఎం జగన్

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



సోమవారం పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సిఎం జగన్

**పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త:** సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరి ముందు నిలుచున్నానంటే మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే కారణమని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది ఇక అనంతం అని, కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుదని, సొంతగడ్డపై మమకారం ఎప్పటికీ తీరిపోయేది కాదని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందులలో రూ.861.84కోట్లతో అభివృద్ధి చేసిన నిర్మాణ పనులను సోమవారం సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.861.84కోట్లతో >>2

## మారిన లెక్కలు!

### బిజెపికి పది అసెంబ్లీ, ఆరు లోక్‌సభ స్థానాలు

### సీట్లు తగ్గించుకున్న పవన్‌కల్యాణ్, టిడిపిలు

### జనసేన 21 అసెంబ్లీ రెండు లోక్‌సభ స్థానాలు

### ఇతర స్థానాల్లోనే టిడిపి పోటీ

**అమరావతి, మార్చి 11:** అటు సార్వత్రిక ఎన్నికలు ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై మూడు పార్టీలమధ్య ఏకాభిప్రాయం కుదిరింది. సోమవారం టిడిపి అధినేత చంద్రబాబు నివాసంలో జరిగిన శిఖరాగ్ర చర్చల్లో >>2



సిఎఎ నోటిఫికేషన్ అనంతరం వారణాసిలో బిజెపి కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# అమల్లోకి సిఎఎ

- దేశవ్యాప్తంగా పౌరసత్వ చట్టం అమలుకు నోటిఫికేషన్
- కేంద్రం సంచలన నిర్ణయం
- 2019 డిసెంబర్‌లోనే పార్లమెంట్ ఆమోదం
- 2014కు ముందు పాక్, బంగ్లా, అఫ్ఘాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం
- దేశంలో ఐదేళ్లు ఉంటేచాలు.. నిబంధన సడలింపు

**న్యూఢిల్లీ, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఎన్డీయే సర్కారు కీలక నిర్ణయాలనుప్రకటిస్తోంది. మరికొన్ని రోజుల్లోనే నోటిఫికేషన్ రావచ్చున్న అంచనాల నేపథ్యంలో ఎన్డీయే సర్కారు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. సోమవారం నుంచే సిఎఎ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. 2016లోనే పార్లమెంటులో ఆమోదం పొందినా చట్టరూపంలోకి రాలేదు. సోమవారం కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదలచేసింది. 2019 డిసెంబరు 11వ తేదీ ఈ పౌరసత్వ సవరణ చట్టం పార్లమెంటు ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి ఆనాటి రాష్ట్రపతి రామ్‌నాథ్ >>2

## 50 ఆలయాల అభివృద్ధికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు 2లో

### టిటిడి డేటా కేంద్రాల నిర్వహణకు 12 కోట్లు



## అగ్ని-5 సక్సెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రక్షణరంగ పరిశోధన సంస్థ డిఆర్డీఓ రూపొందించిన అగ్ని-5 క్షిపణి పరీక్షలు విజయవంతం అయ్యాయి. మిషన్ దివ్యాస్త్రపేరిట రూపొందించిన ఈ క్షిపణి ప్రయోగించిన వెంటనే విభిన్న ధృవాల్లోకి వెళ్లి లక్ష్యాన్ని ఛేదించి >>2


జీవితాలను పణంగా పెడుతూ, రాత్రనకా, పగలనకా సముద్రం పైన కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచుతూ.. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న మన ప్రభుత్వం..

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం లో రూ. 289 కోట్లతో నిర్మించిన

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవం మరియు

ONGC పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు

ఐదో విడతగా రూ.161.86 కోట్ల పరిహారం చెల్లింపు..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

25,000 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలంలో రూ. 289 కోట్లతో నిర్మించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించడంతో పాటు, ONGC పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వమే చొరవ తీసుకుని ONGC ద్వారా ఐదో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ. 11,500 చొప్పున 6 నెలలకుగాను రూ. 69,000, మొత్తంగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ఇప్పుడు అందిస్తున్న రూ.161.86 కోట్ల సాయంతో కలిపి జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వం చొరవతో ఇప్పటివరకు ఐదు విడతల్లో అందించిన ఓఎన్‌జీసీ పరిహారం మొత్తం రూ. 647.44 కోట్లు..

మత్స్య రంగానికి వివిధ పథకాల ద్వారా ఈ 58 నెలల కాలంలో మన ప్రభుత్వం అందించిన లబ్ధి రూ. 4,913 కోట్లు..

మత్స్య, ఆక్వా రైతులకు సేవలు అందించేందుకు వీలుగా వెబ్ అప్లికేషన్ eMatsyakar ప్రారంభం... సహాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్

155251 / జగనన్నకు చెబుదాం 1902

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రత్యేకతలు..

- 25 వేల మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చనున్న ఫిషింగ్ హార్బర్..
- 1,250 మోటరైజ్డ్, మెకనైజ్డ్ బోట్లు నిలుపుకునేందుకు అవకాశం..
- ఏడాదికి 41,250 టన్నుల మేర సముద్ర మత్స్య సంపద ఉత్పత్తి చేసే అవకాశం..
- కోల్డ్ చైన్, ఐస్ ప్లాంట్లు, చిల్ రూమ్‌లు వంటి మౌలిక సదుపాయాల కల్పన, బోట్ రిపేర్ వర్క్ షాపులు, గేర్ షెడ్ లు, నెట్ మెండింగ్ షెడ్ల ద్వారా మత్స్యకారులకు మరింత లబ్ధి..



సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి, వలసలను అరికట్టే లక్ష్యంతో రూ. 3,793 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మన ప్రభుత్వం.. నేడు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం.. చురుగ్గా ఇతర ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులు..

మత్స్య ఎగుమతులకు మరింత ఊతమిస్తూ ఈ 58 నెలల్లోనే సుమారు రూ.16,000 కోట్ల వ్యయంతో 4 పోర్టుల నిర్మాణానికి శ్రీకారం.. శరవేగంగా నిర్మాణ పనులు.. పోర్టుల నిర్మాణంతో పెద్ద ఎత్తున ఉపాధి, తక్కువ రవాణా ఖర్చుతో ఎగుమతులు..



డా॥ సీదిరి అప్పలరాజు
మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సీఎం క్యాంపు కార్యాలయం నుండి 12 మార్చి 2024 మధ్యాహ్నం 3 గం.లకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రారంభించి, ఓఎన్‌జీసీ పైప్‌లైన్ పనుల కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు పరిహారాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



సోమవారం అమరావతిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న చంద్రబాబు

# అమల్లోకి సిఎఎ

>> కోవింద్‌కూడా సంతకంచేసారు. అయితే ఈ సవరణ చట్టంపై తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. నిబంధనలు, విధివిధానాలు మాత్రం ఇప్పటివరకూ కేంద్రం రూపొందించలేదు. అంతేకాకుండా సిఎఎను అమలులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించడం ఇపుడు సంచలనానికి దారితీసింది. ఈ చట్టంప్రకారం 2014కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలనుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతర పౌరులకు భారత పౌరసత్వం కల్పించడమే ఈపౌరసత్వ సవరణ చట్టం ప్రధాన లక్ష్యం. ఎవరైతే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు 2014కంటే ముందు భారత్‌కు వలసవచ్చి ఉన్నవారికి భారత పౌరసత్వం కల్పిస్తారు. అయితే 1995లో వచ్చిన పౌరసత్వ చట్టానికి సవరణలుచేస్తూ 2019లో పౌరసత్వ సవరణ చట్టం తెచ్చింది. ఈ కొత్త చట్టంలో విదేశాలనుంచి వలసవచ్చిన ముస్లింలను మినహాయించడం తీవ్ర వివాదానికి కారణం అయింది. దీనితో 2019లో తీసుకువచ్చిన ఈచట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తనిరసనలు వ్యక్తం అయ్యాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌నుంచి వచ్చిన ముస్లిమేతర పౌరులకు ఎలాంటి ధృవీకరణపత్రాలు లేకపోయినా, గడువు ముగిసినా వారు భారత పౌరసత్వంకోసం దరఖాస్తుచేసుకోడానికి అర్హులని ఈచట్టంచెపుతోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకుంటే భారత పౌరసత్వం అందిస్తారు. ఈ సిఎఎ బిల్లును ముందు 2016లోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోప్రవేశపెట్టింది. అప్పుడు ఎన్డీలో మిత్రపక్షంగా ఉన్న అసోం గణపరిషత్‌పార్టీసహా అన్ని విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అలాగే 2014 డిసెంబరు 31వ తేదీ లోపు భారత్‌కు వలసవచ్చినమతపరమైన మైనార్టీలకు ఆరేళ్లలోపుపౌరసత్వం ఇస్తారు. అయితే వలసదారులు భారత్‌లో కనీసం 11 ఏళ్లు ఉండాలన్న నిబంధనను ఐదేళ్లకు తగ్గించారు. విదేశాలనుంచి వలసవచ్చినవారికి పౌరసత్వం ఇచ్చేందుకు ఇలా మతాన్ని ప్రాతిపదికగా తీసుకోనుండటం మనదేశంలో ఇదే తొలిసారి. ఇక సిఎఎ పరిధిలోముస్లింలను చేర్చకపోవడం కూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది. గజిట్ విడుదలప్రకారం ఈ కొత్తచట్టంలో

- హిందువులు, జైనులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్శీలు 2014డిసెంబరు 31వ తేదీకి ముందు వచ్చి ఉన్నవారైఉండాలి. వీరు బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి వలసవచ్చినవారై ఉండాలి.
- గడచిన 14 ఏళ్లలో కనీసం ఐదేళ్లు అయినా ఉండాలి. అదికూడా గత ఏడాది కచ్చితంగా దేశంలోనే నివసిస్తూ ఉన్నవారై ఉండాలి. వాస్తవానికి 11 ఏళ్లపాటు ఉండాలన్న నిబంధన ఉన్నా ఇపుడు ఐదేళ్లకు సడలించారు.
- అయితే ఈ పౌరసత్వ చట్టం అస్సాం, మేఘాలయ,మిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలను మినహాయించింది. వీటిని రాజ్యాంగంలోని ఆరో అధికరణంలో చేర్చి ఉన్నందున అస్సాంలోని కార్బి ఆంగ్లాంగ్, మేఘాలయిలోని గారో హిల్స్, మిజోరమ్‌లోని చక్మాజిల్లా త్రిపురలోని ఇతర గిరిజన ప్రాంతాలకు ఈ చట్టం మినహాయింపునిచ్చింది.
- ముస్లింలను ఈ చట్టంలో చేర్చకపోవడాన్ని ఇప్పటికీ ఆ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఉగ్రవాద విధ్వంసక చర్యల పాత్ర పొరుగునుంచే ఎక్కువ ఉంటున్నందున ప్రత్యేకించి ఈమూడు దేశాల్లోని ఈ వర్గాన్ని సిఎఎ పరిధిలోకి తీసుకురాలేదని తెలుస్తోంది.
- గడచిన నాలుగేళ్లలో అనేకసార్లు పొడిగిస్తూ వచ్చినతర్వాత ఇపుడు కొత్త చట్టం అమలులో రెండుమూడురోజుల్లోనే హడావుడిగా ఎన్నికలకోసం ప్రకటించిందని ప్రధాన విపక్షాలన్నీ ధ్వజమెత్తుతున్నాయి. అయితే వీటిని ఎన్డీయే ప్రభుత్వం కొట్టిపారేసింది.
- పౌరసత్వ సవరణ చట్టాన్ని రెండుమూడురోజుల్లోనే అమలుకు తీసుకువస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలిపర్యటనల్లో చెపుతున్న సంగతి కూడా తెలిసిందే.

**పలుచోట్ల కట్టుదిట్టమైన భద్రత**

సిఎఎ నిబంధనలను కేంద్ర హోంశాఖనోటిఫై చేయడంతో ఢిల్లీలో పలు చోట్లభద్రతను కట్టుదిట్టంచేసారు. ఈశాన్య ఢిల్లీలోని షాహీన్‌బాగ్, జామియా, ఇతర సున్నిత ప్రాంతాల్లో భారీగా పోలీసులను మొహరించారు. పోలీసులతో పాటు పారా మిలిటరీ బలగాలను కొన్నిచోట్ల మొహరించారు.

# అభివృద్ధి అంటే ఇదే

>> అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశానని, ఇది అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమన్నారు. పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ పులివెందులలో పర్యటించారు. ఉదయం 10.45 గంటలకు బాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు మార్గాన కడపరోడ్డులో రూ.500కోట్ల నాబార్డు, ఆర్ఐడిఎఫ్ నిదులు వెచ్చించి అధునాతన వసతులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ జనరల్‌హాస్పిటల్ భవనాలకు ముఖ్యమంత్రి జగన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో ప్రతి ఏడాది 150మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్‌తో పాటు మొత్తం 750మంది విద్యార్థులు, 627 పడకల సామర్థ్యంతో టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజి, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేశారు. ఈ కళాశాల ప్రాంగణంలో ప్రధానంగా ఓపీడీ బ్లాక్, ఐపీడీ బ్లాక్, 24గంటలు ఆక్యూట్‌రేట్ బ్లాక్ భవనాలు ఉన్నాయి. అనంతరం పులివెందులలోని నల్లపురెడ్డి పల్లె మార్గంలో రూ.20.18కోట్ల రాష్ట్ర ప్రభుత్వం, పాడా నిధులతో జిల్లాకే తలమానికంగా, అత్యాధునిక, సాంకేతిక సదుపాయాలతో 5 ఎకరాల్లోనూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్‌హౌస్‌ను సిఎం ప్రారంభించారు. ఇందులో 600 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న నాలుగు కోల్డ్‌రూములు, 125 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆరు ప్రీ కూలింగ్ ఛాంబర్లు, లేబర్ క్వార్టర్సు, మిషనరీ రూమ్స్, 60మెట్రిక్ టన్నుల వేబ్రిడ్జితో పాటు బనానా, చీనీకాయలకు సంబంధించి వేర్వేరుగా నాలుగు గ్రేడింగ్, క్లీనింగ్, ప్యాకింగ్ లైన్స్ ఏర్పాటు చేశారు. అనంతరం 2.79ఎకరాల్లో రూ.38.15కోట్ల ప్రభుత్వ, పాడా నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ ఆర్ మినీ సెక్రెటేరియట్ కాంప్లెక్స్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. పట్టణ నడిబొడ్డున రూ.70.00లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ జంక్షన్‌ను, వైఎస్ఆర్ విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.
మోడల్‌టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.11.04 కోట్లతో ప్రభుత్వం, ఏపీఎస్పీడీసీఎల్ నిధులతో అభివృద్ధి చేసిన సెంట్రల్ బోలేవార్డును ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం 100 ఎకరాల్లో రూ.65.99 కోట్ల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌ను సిఎం ప్రారంభించారు. అనంతరం రూ.175కోట్ల పెట్టుబడితో 16.63 ఎకరాల్లో నిర్మించిన ఆదిత్యా బిర్లా యూనిట్‌ను సిఎం ప్రారంభించారు.
అనంతరం అక్కడ నుండి ఇడుపులపాయకు సిఎం జగన్ బయలుదేరి వెళ్లి అక్కడ రూ.39.13కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 16 ఎకరాల్లో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ పార్కును సిఎం ప్రారంభించారు. అనంతరం కడపకు వెళ్లి ప్రత్యేక విమానంలో విజయవాడకు వెళ్లారు.

# అగ్ని-5 సక్సెస్

>> విధ్వంసంచేస్తుంది. భారత అణుపాటవానికి నిదర్శనంగా ఈ క్షిపణిని రూపొందించారు. పూర్తి అణుసామర్థ్యంతో ఉన్న అగ్ని-5 క్షిపణి స్వతంత్ర బహుళ లక్ష్యా ప్రవేశిక వాహిక(ఎంఐఆర్‌వి)గా పనిచేస్తుంది. ఈ పరీక్షను మిషన్‌దివ్యాస్త్రగా కేంద్రంప్రకటించింది. మొట్టమొదటిసారిగా ఈ సాంకేతికపరిజ్ఞానం పరీక్ష కూడా విజయవంతం అయింది. అంతేకాకుండా ఏకకాలంలో బహుళ వార్‌హెడ్‌ను విడుదలచేస్తూ ఒకే సారి లక్ష్యాలను ఛేదించుకుంటూ పోతాయి. రక్షణరంగంలో సరిహద్దుల్లేని టెక్నాలజీ ఇపుడు భారత్ సొంతం అయింది. క్షిపణిప్రయోగం విజయవంతం కావడంతోప్రధానిమోడీ డిఆర్డీఓ శాస్త్రవేత్తలను అభినందించారు.



కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి షెకావత్

**ఇంద్రకీలాద్రి, మార్చి 11, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దర్శించుకున్నారు. సోమవారం దుర్గమ్మ దర్శనార్థం ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం చేసుకున్న తరువాత ఆయనకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మారిన లెక్కలు!

>> సీట్ల పంపకాలు కొలిక్కివచ్చాయి. కేంద్ర జలశక్తి వనరులశాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్‌పాండా, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌లు సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. సుమారు ఎనిమిది గంటలపాటు సాగిన ఈ సమావేశంలో ఎట్టకేలకు సీట్ల సర్దుబాటు కొలిక్కివచ్చింది. బిజెపి చేసిన డిమాండ్లకు రెండుపార్టీలుకూడా తలొగ్గాల్సి వచ్చింది. అయితే ఈ కీలక సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురంధీశ్వరి పాల్గొనకపోవడం పలు చర్చలకు దారితీసింది. ఇక సీట్ల పరంగాచూస్తే గతంలో 24 స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించిన పవన్ ఇపుడు మూడు స్థానాలు తగ్గించుకుని 21 స్థానాలకు దిగివచ్చారు. అలాగే రెండు లోక్‌సభ స్థానాల్లో పోటీచేసేందుకు నిర్ణయించింది. ఇక బిజెపినుంచి అయితే తమ పార్టీకి విజయావకాశాలుపెరిగాయని, పార్టీపరంగా పోటీచేసేందుకు ఆశావహులు, ఔత్సాహికులు భారీసంఖ్యలోఉన్నందున రెండంకెల బలాన్ని ఇవ్వాలని కేంద్రమంత్రి పట్టుబట్టారు. దీనితో అటు జనసేన, ఇటు టిడిపిలు రెండూ కూడా తమ సీట్లను అనివార్యంగా తగ్గించుకోవాల్సి వచ్చింది. ఎట్టకేలకు భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో పది అసెంబ్లీస్థానాలు, ఆరు ఎంపి స్థానాల్లో పోటీచేసేందుకు అంగీకరించింది. జనసేనపరంగా ఇప్పటికే నెల్లిమర్ల, అనకాపల్లి, కాకినాడరూరల్, రాజానగరం, రాజోలు, నిడదవోలు, తెనాలిస్థానాల్లో పోటీచేస్తుంది. ఇతర స్థానాల్లోకూడా టిడిపి, బిజెపి, పవన్ పార్టీలు ఎవరెవరు ఎక్కడినుంచి పోటీచేస్తారన్న వివరాలనుకూడా సత్వరమే విడుదలచేసి పార్టీఉమ్మడి కార్యాచరణను ప్రారంభించాలని నిర్ణయించాయి. మారిన లెక్కలప్రకారం తెలుగుదేశం పార్టీ 144అసెంబ్లీస్థానాల్లోను, 17 లోక్‌సభ స్థానాల్లో పోటీకి నిర్ణయించింది. పార్టీ విజయావకాశాలను బేరీజువేసుకుంటూ బిజెపిని తమతో కలుపుకునివెళ్లేదిశగా ఎంతమాత్రం రాజీలేని ధోరణితో జనసేన, టిడిపిలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యేలోపు సమిష్టికార్యాచరణను రూపొందించాలని నిర్ణయించాయి. అంతేకాకుండా మూడు పార్టీల ఆధ్వర్యంలో మహాబహిరంగసభ ఏర్పాటుపైనా ప్రాథమికస్థాయిలో చర్చలుజరిగినట్లు సమాచారం. సీట్లపరంగా పొత్తులు కొలిక్కిరావడంతో ఈనెల 17వ తేదీ మూడు పార్టీలు సమిష్టిగా భారీ బహిరంగసభను నిర్వహించేందుకు నిర్ణయించాయి. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద బహిరంగ సభా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# టెట్, డిఎస్సీ మధ్య గడువు పెంపు

## ఈ నెల 30 నుంచి ఏప్రిల్ మధ్య నిర్వహణ

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్),డిఎస్సీ మధ్య గడువు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 30 వరకు టెట్, డిఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. టెట్,డీఎస్సీ పరీక్షలు వెంటవెంటనే నిర్వహించడం వల్ల తగిన శిక్షణ,అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఉండడం లేదని అభ్యర్దులు ఆరోపించారు. రెండు పరీక్షలు మధ్య తగిన గడువు ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ పలువురు అభ్యర్దులు కోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో తాజా టెట్,డిఎస్సీ షెడ్యూల్‌ను అనుసరించి మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకు రోజుకు రెండు విడుతలగా సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టుల పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్7న ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్(పీజీటీ). ప్రిన్సిపల్ పోస్టులకు ఇంగ్లీషు ప్రావీణ్య పరీక్ష ఉంటుంది.
ఏప్రిల్13 నుంచి ఏప్రిల్ 30 వరకు స్కూల్ అసిస్టెంట్, టిజిటి,పిజిటి,వ్యాయమ డైరెక్టర్, ప్రిన్సిపల్ పోస్టులకు పరీక్షలుఉంటాయి. ఈ నెల20 నుంచి పరీక్ష కేంద్రాల ఎంపికకు అభ్యర్థు ఆప్షన్స్ నమోదుచేసుకోవాలి. ఈ నెల 25 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేశ్‌కుమార్ తెలిపారు.

# దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

**పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిలును సోమవారం మంజూరు చేసింది. 2021 నవంబరు 17న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివశంకర్‌రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టుచేశారు.
సిబిఐ కోర్టు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని రిమాండ్‌పై చంచల్ గూడ సెంట్రల్ జైలుకు పంపించారు. ఈ నేపథ్యంలో హైదరాబాదు హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షలతో రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. అలాగే హైదరాబాదు విడిచి వెళ్లకూడదని, పాసుపోర్టు సరెండరు చేయాలని, ప్రతి సోమవారం హైదరాబాదు సిసిఎస్ పోలీసుల ముందు హాజరు కావాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# 50 ఆలయాల అభివృద్ధికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో 15 చారిత్రాత్మక,పురాతన ఆలయాలు,13 టిటిడి నిర్మించిన ఆలయాలతో బాటు ఆధీనంలోకి తీసుకున్న 22 ఆలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు శ్రీవాణి ట్రస్ట్‌నిధులు ఉపయోగించేందుకు నిర్ణయించారు. టిటిడి ఐటి సేవలకోసం టైర్ 3 డేటా సెంటర్, డిజాస్టర్ రికవరీ సెంటర్‌లు ఐదేళ్లపాటు నిర్వహణకు 12కోట్లు రూపాయలు మంజూరు చేస్తూ ఆమోదించారు. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతా రామిరెడ్డి, బాలసుబ్రమణియన్, పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్,వెంకటసుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం పాల్గొన్నారు. పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. టిటిడిలో గతంలో చాలామంది నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్‌ఓఆర్)ద్వారా కాకుండా బోర్డు ఆమోదంతో పరిపాలన సౌలభ్యం కోసం కాంట్రాక్టు, పొరుగుసేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. జిఓ నంబర్ 114 ప్రకారం కొన్ని నిబంధనలను సడలించి వారి సేవలు ఉపయోగించుకునేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు సిద్దమయ్యారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ఉపయోగంలో ఉన్న యాత్రికుల వసతి సముదాయం (పిఎసి)-1లో 10 లిఫ్టులు ఏర్పాటు చేసేందుకు టెండర్ ఆమోదించారు. తిరుమలలో బాలాజీనగర్ తూర్పువైపు,పద్మావతి విశ్రాంతి భవనం ఔటర్ కారిడార్ ప్రాంతంలో మిగిలిపోయిన ఫెన్సింగ్‌ఏర్పాటుకు 1.50కోట్లు రూపాయలు నిధులు మంజూరుకు ఆమోదించారు. 14కోట్ల రూపాయలతో తిరుమలలోని టిటిడి ఉద్యోగుల పాత సిటైప్ క్వార్టర్స్, డిటైప్,కొత్త సిటైప్, డి టైప్ క్వార్టర్స్‌లలో మిగిలిన ఉన్న 184 క్వార్టర్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. ఐటి స్టాండర్డ్ ప్రోటోకాల్ ప్రకారం లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఏడు సంవత్సరాలకోసారి టెక్ రీప్లేస్‌మెంట్ చేయాలని, ఇందులో భాగంగా ఐదేళ్లపాటు డేటా సెంటర్ల నిర్వహణకు 12కోట్లు రూపాయలు మంజురుకు ఆమోదించారు.
తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో ప్రమాదవశాత్తు మరణించిన తిరుమల ఆలయ పరిచారక యతిరాజన్ నరసింహన్ కుటుంబానికి 5లక్షలు రూపాయలు ఆర్థికసాయం ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల కోడ్ త్వరలో రానుండటంతో సోమవారం టిటిడి పాలకమండలి సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా హైదరాబాద్-తిరుపతి,విశాఖపట్నం-తిరుపతి మధ్య నడిచే పలు విమానాలు ఏకంగా శేషాచలం కొండలపై తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంపై ప్రయాణిస్తున్నాయి. ఈ విమానాలు ఆలయం మీదుగా వెళ్లడాన్ని ఆగమశాస్త్ర నిబంధనలు అంగీకరించవు. ఈ నేపథ్యంలో తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించే పరిస్థితి లేదని సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ తేల్చడంతో పాలకమండలిలో నిర్ణయం తీసుకోలేదు.

## వారం - వర్జ్యం

**తేది: 12-03-2024,మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
విదియ ఉ 7:54,తదియ పూర్తి
రేవతి రా 8:29 వ,ఉ 09:46 -11:12,
దు:ఉ 08:51 - 09:39, 2) రా 11:12-12:00
శుభసమయం ఉ.5:30-6:30,
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు

## వార్తాఫలం

**మేషం**:ప్రయాణాలలో నూతన మిత్రులపరిచయాలుకలుగును. పోటీ పరీక్షల్లో పాల్గొంటారు.

**వృషభ**: కాంట్రాక్టులు పొందుతారు.సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం**:బంధువుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**కర్కాటకం**: విందు, వినోదాలలో పాల్గొంటారు.నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం**: సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు.పాత బాకీలు తీరుస్తారు.

**కన్య**: : కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ధన లాభం.

**తుల** : అరుదైన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తాయి.నూతన వస్తు, వస్త్ర కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం**:ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**ధనుస్సు**: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

**మకరం** :నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం**:దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మీనం** :దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాం, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 953806
2nd Prize Rs.7000/- 82954
3rd Prize Rs.3500/-
05831 18746 24556 53085 59712
68858 74927 78237 88083 97875
4th Prize Rs.200/-
2381 4159 4605 5266 5669 7765 8220
8458 9172 9518
5th Prize Rs.100/-
0958 2488 2522 2753 2783 5777 5968
6663 8514 9866
6th Prize Rs.50/-
0111 0891 2904 4371 6329 8099 9260
0127 1237 2949 4552 6428 8625 9301
0133 1342 3068 4768 6449 8194 9513
0216 1393 3181 4862 6651 8304 9677
0228 1470 3213 4956 6704 8314 9745
0300 1526 3253 4966 6837 8337 9771
0389 1772 3428 5273 6915 8355 9782
0403 1883 3653 5410 6972 8387 9784
0492 1999 3667 5658 7313 8551 9938
0653 2040 3766 5675 7418 8722 9950
0669 2518 3796 5697 7511 8752
0688 2519 4070 5727 7519 8767
0759 2537 4072 5819 7678 9059
0806 2549 4348 5973 8028 9159
0820 2859 4357 6090 8076 9227

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 124795
2nd Prize Rs.7000/- 91571
3rd Prize Rs.3500/-
07636 11567 16217 28502 32417
60177 82177 97505 98515 99722
4th Prize Rs.200/-
0654 0728 1718 1780 2668 2744 5583
6389 6516 7959
5th Prize Rs.100/-
1085 2059 2332 2614 5624 6858 7195
7877 8321 9999
6th Prize Rs.50/-
0137 1153 2522 4960 6686 7845 9058
0234 1169 2773 5066 6704 7882 9061
0303 1255 3723 5090 6810 7935 9171
0351 1362 3733 5227 6837 7965 9219
0566 1379 3886 5266 6919 8002 9221
0772 1438 3917 5356 6920 8006 9259
0785 1480 3920 5380 7214 8111 9452
0841 1552 3963 5469 7299 8250 9931
0898 1568 3971 5550 7341 8537 9956
0952 1728 4140 5872 7449 8597 9989
0968 1837 4337 5966 7526 8608
0969 1897 4352 6050 7678 8610
1015 2003 4522 6127 7795 9006
1059 2130 4803 6420 7803 9040
1112 2312 4939 6508 7809 9054

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 453368
2nd Prize Rs.7000/- 47461
3rd Prize Rs.3500/-
22663 28717 30007 37345 48563
61333 62745 71884 71938 83261
4th Prize Rs.200/-
1917 2331 3238 3521 4001 4249 5156
5350 8432 8881
5th Prize Rs.100/-
0273 2021 4279 4636 6388 6833 7386
7457 7894 8916
6th Prize Rs.50/-
0202 1800 3361 4472 6732 8050 9036
0275 1877 3435 4566 6831 8187 9045
0586 1962 3470 4643 6922 8227 9051
0614 2036 3593 4858 7019 8309 9225
0714 2055 3635 5474 7026 8422 9569
0801 2318 3655 5715 7040 8451 9584
1015 2483 3725 5801 7104 8531 9673
1021 2557 3953 5873 7174 8579 9719
1031 2579 4117 5897 7178 8611 9740
1164 2603 4151 6312 7219 8649 9993
1169 2687 4330 6314 7414 8662
1330 2748 4338 6367 7487 8712
1410 2794 4358 6550 7609 8894
1570 2970 4384 6716 7639 8899
1729 3111 4455 6726 7730 8964

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 244979
2nd Prize Rs.7000/- 27324
3rd Prize Rs.3500/-
18494 20030 27149 43443 50548
51137 83466 86483 93351 96401
4th Prize Rs.200/-
0603 0894 1629 3140 4204 4766 5554
5866 7061 8388
5th Prize Rs.100/-
0775 1329 1558 2626 3422 5502 6737
7851 8982 8836
6th Prize Rs.50/-
0080 2241 3148 4457 6062 7982 8996
0127 2286 3156 4490 6100 8148 9031
0153 2347 3468 4515 6159 8190 9408
0209 2400 3658 4566 6166 8327 9421
0356 2489 3672 4769 6300 8391 9549
0869 2516 3704 4911 6365 8551 9695
0904 2525 3815 4926 6504 8568 9736
1320 2715 3843 5054 6726 8581 9819
1403 2740 3875 5149 7064 8676 9882
1432 2786 3878 5224 7113 8683 9913
1604 2841 4040 5353 7139 8753
1619 2887 4072 5489 7496 8785
1637 2918 4105 5602 7587 8819
1879 2968 4443 5792 7592 8877
2053 3077 4448 6007 7973 8995

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 351227
2nd Prize Rs.7000/- 19864
3rd Prize Rs.3500/-
18631 28433 29404 35371 45061
64116 67561 70846 78149 79484
4th Prize Rs.200/-
3398 3526 4744 4883 5407 6614 8321
8713 9546 9911
5th Prize Rs.100/-
0154 0778 1286 2847 3454 4780 4819
5019 9147 9366
6th Prize Rs.50/-
0002 1266 2709 4260 5750 7521 9099
0037 1271 2802 4309 5844 7700 9129
0097 1299 2943 4556 6097 7766 9230
0124 1453 2990 4607 6254 7797 9260
0239 1523 3123 4699 6388 8231 9307
0360 1612 3307 4768 6637 8255 9472
0487 1690 3608 4927 6764 8259 9537
0595 1717 3621 4982 6948 8335 9638
0952 2089 3688 5004 7005 8553 9671
1032 2149 3853 5063 7012 8579 9768
1087 2204 3859 5131 7057 8676
1102 2377 3927 5354 7082 8681
1113 2427 3963 5378 7219 8788
1249 2540 3977 5448 7265 8872
1264 2692 4173 5656 7356 8950

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 513642
2nd Prize Rs.7000/- 74623
3rd Prize Rs.3500/-
01388 26071 48058 56864 57391
68844 70596 72561 83583 91909
4th Prize Rs.200/-
0279 0542 0988 2215 3904 4766 6289
6945 9383 9595
5th Prize Rs.100/-
0464 0552 1100 1831 3471 4943 4970
7406 7558 9778
6th Prize Rs.50/-
0041 1713 2448 4517 6408 7424 8829
0176 1839 2591 4531 6422 7516 8964
0256 1942 2672 4588 6509 7541 8987
0317 1945 2975 4860 6537 7662 9240
0450 1955 3226 5114 6702 7883 9551
0800 1969 3255 5139 6806 8016 9577
0948 2003 3342 5204 6881 8176 9655
0995 2065 3399 5215 6889 8192 9881
1131 2098 3624 5224 6931 8273 9960
1362 2117 3909 5250 7174 8311 9979
1444 2297 4175 5456 7285 8419
1451 2346 4192 5484 7330 8548
1460 2379 4233 5502 7365 8558
1528 2398 4244 6249 7415 8621
1633 2412 4363 6321 7422 8672

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 734206
2nd Prize Rs.7000/- 62805
3rd Prize Rs.3500/-
14385 20992 28934 53793 63612
74322 80081 83770 84059 92241
4th Prize Rs.200/-
0206 0582 0857 1322 4849 5111 5798
6487 8828 8940
5th Prize Rs.100/-
1162 2959 3133 4274 6191 6920 7481
8540 8691 9078
6th Prize Rs.50/-
0131 1647 3858 5026 6019 7113 9087
0342 1880 3922 5175 6030 7388 9121
0382 2184 3932 5196 6060 7411 9127
0557 2271 3992 5214 6069 7560 9320
0602 2297 4002 5224 6075 7628 9350
0632 2320 4056 5234 6216 7670 9468
0653 2514 4096 5246 6279 7719 9702
0730 2529 4142 5265 6379 7789 9753
0733 2624 4163 5326 6584 7951 9854
0749 2735 4193 5379 6627 7995 9930
1013 3027 4297 5570 6706 8254
1334 3232 4309 5603 6737 8417
1362 3369 4335 5775 6844 8611
1394 3677 4456 5815 6955 8993
1450 3678 4629 5817 6976 9058

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 843111
2nd Prize Rs.7000/- 42339
3rd Prize Rs.3500/-
00012 07609 08684 17551 24649
27162 34650 35179 43551 93188
4th Prize Rs.200/-
0846 1393 3535 6886 6946 6982 7075
7123 8202 8482
5th Prize Rs.100/-
0121 1364 2364 4944 5271 6596 7334
7560 8301 8833
6th Prize Rs.50/-
0018 1336 3335 4300 6021 7570 9284
0083 1630 3379 4301 6137 7693 9290
0305 1780 3421 4486 6158 7933 9422
0467 2011 3457 4665 6182 7943 9495
0522 2024 3529 4742 6300 8067 9528
0728 2087 3647 4885 6418 8325 9631
0827 2193 3710 5016 6424 8423 9756
0967 2346 3809 5125 6563 8541 9863
0993 2469 3825 5157 6696 8676 9922
1032 2500 3917 5192 6701 8704 9931
1145 2573 4049 5202 6880 8711
1155 2583 4066 5406 6978 8992
1236 2678 4089 5731 7271 8994
1239 3045 4220 5751 7455 9189
1288 3183 4287 5755 7513 9193

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 638173
2nd Prize Rs.7000/- 74934
3rd Prize Rs.3500/-
16704 21391 29848 37790 41593
51043 60202 72582 81715 82601
4th Prize Rs.200/-
0249 0732 1037 1874 1884 2583 6126
6666 8376 9925
5th Prize Rs.100/-
2929 3644 4265 5310 5539 5639 5986
6125 6723 7864
6th Prize Rs.50/-
0133 1427 3503 4988 5880 6967 8970
0170 1546 3548 5061 5923 6988 9135
0282 1711 3734 5083 6048 6993 9394
0366 1735 3831 5099 6058 7147 9490
0448 1780 3853 5134 6080 7587 9602
0597 1807 3863 5280 6172 7842 9609
0760 2050 3929 5300 6218 7857 9610
0795 2144 3931 5438 6449 7902 9670
0837 2319 4089 5546 6487 8093 9762
0991 2332 4143 5548 6563 8145 9858
1034 2388 4187 5567 6619 8539
1121 2425 4365 5605 6717 8575
1136 3073 4712 5606 6771 8660
1150 3216 4870 5707 6848 8712
1186 3432 4972 5727 6924 8949

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 263232
2nd Prize Rs.7000/- 83325
3rd Prize Rs.3500/-
02083 16049 21922 27372 40962
64410 69860 78615 83743 88820
4th Prize Rs.200/-
1538 2127 2165 2230 3164 4858 5611
6007 6763 9203
5th Prize Rs.100/-
2000 2130 2891 6212 6315 6611 7822
9173 9450 9641
6th Prize Rs.50/-
0037 1778 2968 4628 6130 7381 8704
0041 1787 2976 4918 6200 7522 8788
0084 1796 3152 5175 6294 7585 8863
0107 1845 3346 5236 6371 7636 8883
0170 1857 3506 5319 6464 7707 8916
0308 1896 3585 5517 6499 7859 8989
0475 1932 3863 5597 6528 7893 9015
0586 1945 3954 5699 6922 7946 9089
0670 2081 4116 5707 6952 7971 9410
0703 2174 4197 5886 7026 8024 9440
0805 2197 4282 5983 7273 8175
0812 2360 4365 6027 7279 8362
1078 2374 4397 6037 7357 8549
1439 2673 4437 6081 7360 8627
1700 2816 4621 6127 7363 8629

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 258903
2nd Prize Rs.7000/- 93329
3rd Prize Rs.3500/-
14121 25263 25608 36242 36754
47195 58189 69603 71624 82889
4th Prize Rs.200/-
0261 0520 2448 4081 4892 6431 6869
7179 8486 8888
5th Prize Rs.100/-
0457 1476 1760 1803 3999 5870 6331
6512 7405 8814
6th Prize Rs.50/-
0160 1338 2232 3887 5352 8171 9349
0176 1339 2361 3966 5666 8180 9447
0198 1374 2570 3976 6028 8221 9469
0237 1421 2666 4109 6384 8310 9607
0391 1528 2672 4125 6537 8464 9610
0519 1626 2881 4147 6593 8506 9664
0545 1692 2974 4183 6636 8701 9670
0739 1720 3058 4188 6751 8716 9724
0789 1825 3161 4439 6818 8800 9894
1144 1834 3241 4440 6919 8823 9945
1203 1842 3262 4824 7114 8828
1222 1939 3408 4920 7436 8912
1241 2131 3656 5064 7763 9018
1243 2143 3675 5168 7829 9034
1257 2153 3871 5297 7876 9339

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 768124
2nd Prize Rs.7000/- 92138
3rd Prize Rs.3500/-
13316 13727 24447 35933 46671
57718 68989 79172 81752 92869
4th Prize Rs.200/-
1726 1832 5000 5232 5772 7459 7793
9085 9550 9989
5th Prize Rs.100/-
0824 1922 2321 2661 3328 4756 6191
6321 7243 7532
6th Prize Rs.50/-
0096 1208 3080 4787 5745 7496 9275
0150 1317 3158 4800 5932 7587 9289
0335 1325 3496 4894 6112 7694 9293
0404 1703 3577 4962 6356 7727 9319
0526 2077 3579 5305 6515 7842 9394
0538 2103 3992 5352 6562 7877 9548
0550 2214 4104 5375 6601 7948 9633
0562 2294 4117 5534 6625 8142 9767
0760 2393 4207 5552 6699 8436 9786
0850 2507 4333 5560 6846 8510 9843
0851 2589 4361 5594 6969 8580
1023 2705 4563 5630 7001 8720
1076 2726 4675 5652 7207 8882
1092 3026 4705 5659 7351 9032
1126 3031 4710 5669 7391 9208

## నరసాపురం టౌన్ ఎస్సై, రైటర్ అరెస్ట్

### రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఎసిబి

**ప్రభాతవార్త : నరసాపురం.** నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా సిబ్బందితో దాడిచేశారు. ఏలూరు ఏసిబి ఇన్‌చార్జ్ డిఎస్పీ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో ఈ దాడి నిర్వహించారు. నెం. 498 కేసులో లంచం అడగటంతో సంబంధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

ఎస్సై ప్రసాద్‌కు ఇరవై వేలు, రైటర్ నాగేశ్వరరావుకి ఇరవై ఐదు వేలు ఇవ్వటంతో ఏసీబీ సిబ్బంది వారిరువురిని ట్రాప్ చేశారు. ఇచ్చిన నగదు జీపులో పెట్టి వెళ్ళిపోతుండగా ఎస్సై ప్రసాద్‌ని ఏసిబి అధికారులు పట్టుకున్నారు. దీంతో ఈ సంఘటన పట్టణంలో సంచలనం కల్గించింది.

ఇరువురిని అదుపులోకి తీసుకుని నగదు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీశ్రీహరిరాజు తెలిపారు.

## సిద్ధం సభలకు అధికార పార్టీ రూ.600కోట్లు ఖర్చు ప్రభుత్వ ఆదాయం దోచుకుంటోంది



- ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల టిడిపి, జనసేన, బిజెపిల అనైతిక పొత్తు, ఇప్పటికి రాష్ట్రంలో ప్రధాని మోడీ వారసుడు జగనే

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** సిద్ధం సభలకు అధికారపార్టీకి రూ.600కోట్లు ప్రభుత్వ ఆదాయం దోచకుంటోందని పీసీసీ అధ్యక్షురాలు విరుచుకుని పడ్డారు.ఒక్కో సిద్ధం సభలకు రూ.90కోట్లు ప్రభుత్వం ఖర్చుచేస్తోందని ఆరోపించారు.ఒక్కో సిద్ధం సభకు రూ.90కోట్లు ఖర్చు చేస్తోందని ఆరోపించారు.మొత్తం సిద్ధం సభలన్నింటి ఖర్చు ప్రభుత్వమే ఖర్చుచేసిందన్నారు.ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలన్నారు.టీడీపీ,జనసేన,బీజెపిల పొత్తు అనైతికం అన్నారు.ఆదివారం విజయవాడ షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలో కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగువారి ఆత్మగౌరవాన్ని చంద్రబాబు.జనసేన పవన్ కల్యాణ్ తాకట్టు పెట్టారు.ఇంత తంతు జరిగినా ఇప్పటికి ప్రదాని నరేంద్రమోడీ ఏపీ నిజమైన వారసుడు జగన్ అన్నారు.చంద్రబాబు.పవన్, నరేంద్రమోడీ, అమిత్‌షాలపై ఆమె ఘాటైన విమర్శలు చేసారు.సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నింటి మరిచారన్నారు. మెగా డీస్సీ పేరుతో నిరుద్యోలను దగా చేసారన్నారు.గత ఎన్నికల ప్రచారంలో జగన్ ఇచ్చిన మాట ప్రకారం ఏపీపీఎస్సీ ద్వారా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్నారు.ఉద్యోగాలపై మేం నిలదీస్తే తీవ్రవాదుల్లో చేసారు.గృహనిర్బంధాలలు,అరెస్టులు చేసారు. ప్రతి పక్షలకు కనీసం ప్రశ్నించే హక్కులేకుండా పోయిదన్నారు.కేంద్రంతో బిజెపి 10 ఏళ్ళుగా అధికారంలో పదేళ్ళ 20 కోట్లు ఇవ్వాలి,ఎక్కడ ఇచ్చింది ఎక్కడ అన్నారు.తాను ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలనే దానిపై చర్చ జరిగిందన్నారు.పూర్తి వివరాలు ప్రకటిస్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రత్యేక హోదా అనే కీలక నినాదం,విభజన హామీల అంశాన్ని కీలకం తెస్తామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వామపక్ష పార్టీలతో పొత్తులో వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్తామన్నారు.

## తిరుమల సమాచారం

## నిబంధనలు పాటించకుంటే వెంకన్న దర్శనానికి అనుమతి నో

- మాజీ బోర్డుసభ్యులకు తాజా పాలకమండలి ఆదేశం

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు రోజూ వస్తుండటంతో టిటిడి మాజీ పాలకమండలి సభ్యుల దర్శనంలో నిబంధనలు మరింత కఠినతరం చేశారు. మాజీ పాలకమండలి బోర్డు సభ్యులు సంవత్సరంలో కొన్నిసార్లు మాత్రమే వారి కుటుంబసభ్యులతో (భార్యపిల్లలతో)స్వామివారి దర్శనం చేసుకోవచ్చు. అయితే ఇటీవల కొందరు మాజీ బోర్డుసభ్యులు తమకున్న ప్రాధాన్యతను ఇతరులతో కలసి రావడం, మాజీ హోదాలో బయటివారిని తీసుకురావడం ఎక్కువైంది. దీంతో ఆలయ అధికారులు, ఉద్యోగులు మాజీల పెత్తనంతో విసిగిపోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సోమవారం తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ అంశంపై చర్చించి కీలక ప్రకటన చేశారు. సాధారణంగా మాజీ టిటిడి బోర్డుసభ్యులకు కొన్ని సార్లు మాత్రమే వారి కుటుంబంతో తిరుమలకు వస్తే ప్రాధాన్యతతో ఇష్టదైవమ్ వేంకటేశ్వరుని దర్శనం చేసుకునే వీలుంది. అయితే ఇటీవల కొందరు మాజీ బోర్డు సభ్యులు అందుకు విరుద్ధంగా తమ కుటుంబసభ్యులతో గాకుండా ఇతరును వెంట బెట్టుకుని ఆలయంలోనికి స్వామివారి దర్శనం కోసం పదేపదే వస్తున్నారు. దీంతో మాజీ బోర్డు సభ్యులు ఆ హోదాలో కేవలం వారి కుటుంబ సభ్యులతో మాత్రమే స్వామివారి దర్శనానికి రావాలని, ఇతరులతో వస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ శ్రీవారి దర్శనానికి అనుమతించేదిలేదని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు.

## అనంతకృష్ణశర్మకు ఘన నివాళులు



**తిరుపతి,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలను రాగిరేకుల నుండి పరిష్కరించి , గ్రంథస్తం చేయడంతో బాటు వందల కృతులను స్వరపరిచిన సంగీత సాహిత్య విద్వాంసుడు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అని వక్తలు కొనియాడారు. 45వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం అన్నమాచార్య కళామందిరంలో, పద్మావతివర్సిటీ కూడలిలో ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, ఆచార్య రాళ్ళపల్లి దీప్తి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ వస్తే సిఫార్సులేఖల స్వీకరణ రద్దు

### పాలకమండలి నిర్ణయం

**తిరుమల,మార్చి 11 ప్రభాత వార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు మరి కొద్ది రోజుల్లో నోటి ఫికేషన్ వెలు వడనున్న నేపథ్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరణ అంశంపై సోమవారం టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అది .కార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు.ప్రజాప్రతినిధులు తదితరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సులేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల



మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు ,ఐఎఎస్,ఐపిఎస్ అధికారుల సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే ఆ తరువాత దర్శనాల సిఫార్సులేఖలు స్వీకరణ రద్దుచేస్తూ పాలకమండలి నిర్ణయం తీసుకుంది.

## రూ.85వేల కోట్ల వ్యయంగల ఆరు వేల ప్రాజెక్టులు నేడు జాతికి అంకితం..

### - నేడు పట్టాలకెక్కనున్న వందేభారత్ రైళ్లు..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ డిసిఎం మనోజ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 11 ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.85వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆరు వేల భారీ ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ నెల 12న మ ంగళవారం వర్చువల్ ద్వారా జరిగే కార్యక్రమంలో ప్రారంభించడంతోపాటు, మరికొన్నింటిని శంకుస్థాపనలను చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిసిఎం మనోజ్‌నాగరాజన్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో డిసిఎం సోమశేఖర్ నాయుడుతో కలిసి ఆయన మాట్లాడారు. గుంటూరు-గుంతకల్లు మధ్య చేపట్టిన 401.47 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గంలో ఇప్పటికే పూర్తి అయిన దాదాపు 303 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గానికి ప్రధాని మోదీ నేడు జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు సౌకర్యార్థం సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య అదనంగా మరో వందేభారత్ ఎక్స్ ప్రెస్‌తోపాటు, దేశ వ్యాప్తంగా 10 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వన్ స్టేషన్-వన్ ప్రోడక్ట్ ్ర పథకం కింద దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1650 రైల్వేస్టేషన్లలో ఉత్పత్తి విక్రయ కేంద్రాలను, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఏర్పాటు చేసిన 223, గుంతకల్లు డివిజన్ పరిధజలో 23 విక్రయ కేంద్రాలను ప్రధాని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మూడవ గతిశక్తి కార్గో టెర్మినల్‌లలో, నక్కనదొడ్డి ఐఒసికి సంబంధించి ఒకటి, ముద్దనూరు, ప్రసన్నాయనపల్లి రైల్వే స్టేషన్‌లలో గూడ్స్ షెడ్‌లను, తిరుపతిలో ఏర్పాటు చేసిన జన ఔషధ కేంద్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సాయి ప్రసాద్‌రావు, సుశృల్ గుప్తా, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని ఇద్దరు కార్మికులు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

### ప్రమాదానికి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటున్న మృతుల బంధువులు

### ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్‌పిఎఫ్ డిఎస్‌పి మురళీకృష్ణ

**తుగ్గలి,మార్చి 11,ప్రభాతవార్త** మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల కిష్టన్న(64),ఏకాసి ఓబులేసు(42)లు గుంతకల్లు వైపు నుండి డోన్‌కు వెళ్తున్న (07822 నంబరు) రైలు ఢీకొని దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మద్దికెర,తుగ్గలి రైల్వేస్టేషన్ల మద య 341-22కి.మీ వద్ద రాంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ప్రైవేటు రైల్వే కార్మికులు రైల్వే లైను మరమత్తు పనులు చేస్తున్నారు. అయితే ఒకే సమయంలో ఒక లైన్‌లో తుగ్గలి నుండి మద్దికెరకు గూడ్స్ రైలు,మరొక లైన్‌లో మద్దికెర నుంచి తుగ్గలికి డెమో రైలు ఒకే సమయంలో రావడం జరిగింది. అయితే రైళ్ల శబ్దానికి రైల్వే లైన్ మరమత్తు పనుల్లో నిమగ్నమైన ప్రైవేటు కార్మికులను డెమో రైలు ఢీకొనడంతో రాంపల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికులు గుజ్జుల కిష్టన్న,ఏకాశి ఓబులేసులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కొప్పు కాశీ అనే వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి. రైలు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మృతుల బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని రైల్వే లైన్ల మధ్య జీవులుగా పడి ఉన్న మృతదేహాలను చూసి బోరున విలపించారు. రైల్వేలైన్ మరమత్తు పనులు చేసే సమయంలో రైల్వే పనులను పరిశీలిస్తూ ప్రైవేటు కార్మికులకు తగు జాగ్రత్తలను చెప్పవలసిన రైల్వే అధికారులు కానీ సిబ్బంది కానీ ఆ ప్రాంతంలో లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. రైలు శబ్దాలను గమనించక లైను మరమత్తు పనిలో ఉన్న ఇద్దరు ప్రైవేటు కార్మికులను రైలు ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. మృతిచెందిన గుజ్జుల కిష్టన్నకు ఇటీవల భార్య మృతిచెందారు. ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. అలాగే మృతిచెందిన ఏకాశి ఓబులేసుకు భార్య లక్ష్మిదేవి,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు వున్నారు. మృతిచెందిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.30లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని ప్రమాదానికి భాద్యులైన రైల్వే అధికారులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మృతుల బంధువులు కోరుతున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న స్థానిక వైసిపి నాయకుడు రాంపల్లి నాగభూషణం రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు రాంపల్లి తిరుపాల్ నాయుడులు ఘటన స్థలానికి చేరుకుని మృతుల బంధువులను ఓదార్చారు. అలాగే ఘటన స్థలాన్ని రైల్వే ఆర్‌పిఎఫ్ డిఎస్పీ మురళీకృష్ణ,సిఐ,ఎస్‌ఐలు పరిశీలించి జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## ఎపి పిఎస్సీ గ్రూప్1 పరీక్ష హాల్ టెక్కట్లు విడుదల

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పీపీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్1 పరీక్ష హాల్ టెక్కట్లు విడుదలయ్యాయి. రాష్ట్రంలో వివిధ విభాగాల్లో మొత్తం 81 గ్రూప్-1 పోస్టుల భర్తీకి జనవరి 23 వరకు ఆన్‌లైన్‌లో దకఖాస్తులు స్వీకరించింది. మొత్తం 81 గ్రూప్ పోస్టుల భర్తీకి జనవరి 28 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించారు,మార్చి 17న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు.18 జిల్లా కేంద్రాల్లోనా పలు సెంటర్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరుకు పేపర్ 1, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటలకు వరకు పేపర్ 2 పరీక్ష జరుగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 1,48,881 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.అభ్యర్థులు తమ ఓటీపీఆర్ ఐడీ పాస్ వర్ట్ ఎంటన్ చేసి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడులు చేసుకోవచ్చు. మరో వారంలో అంటే ఈ నెల 17న గ్రూప్ 1 పరీక్షలకు ఏపీపీపీఎస్సీ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రతి పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది.ఈ పరీక్షల కీపే రెండు రోజుల లోపు విడుదల చేసారు.

## వెంకన్న ఆలయంపై రెండు హెలికాప్టర్లు చక్కర్లు

### - సకాలంలో స్పందించని టిటిడి విజిలెన్స్



**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ కొలువైన వైఖానస ఆగమ ఆలయంపై తరచూ విమానాలు, హెలికాప్టర్లు ప్రయాణించడం భక్తులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించే విషయంలో కేంద్ర విమానయానశాఖ సహకరించకపోగా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం రెండు హెలికాప్టర్లు ఏకంగా దేవదేవుడు గోవిందుని ఆలయంపై వెళ్ళడంతో శ్రీవారి భక్తుల్లో మరింత అలజడి రేపుతోంది. వైఖానస ఆగమం ప్రకారం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరుడు సాక్షాత్తు వైకుంఠంలో మహావిష్ణువు అని, విమానవేంకటేశ్వరుడు కావడంతో ఆలయం పరిసరాల్లో విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్‌లు వినియోగం నిషేధం. అయితే దీన్ని పటిష్టంగా కఠినంగా అమలుచేయడంలో టిటిడి యంత్రాంగం చర్యలు తీసుకోలేకపోతోంది. సోమవారం ఉదయం ఏకంగా రెండు హెలికాప్టర్లు ఆలయం మీదుగా చక్కర్లు కొట్టడంతో ఆలయ అర్చకులు ఒకింత ఆందోళన చెందారు. ఇప్పటికే తిరుమల ఆలయం మూడెంచెల భద్రతలో ఉంది. అయితే తరచూ విమానాలు, హెలికాప్టర్లు వెళుతున్నా పట్టించుకునేవారే లేదు. హెలికాప్టర్లు ఆలయం మీదుగా చక్కర్లు కొట్టడం ఎక్కడ నుండి వచ్చాయనేది తెలుసుకోలేకపోయారు. చెన్నై విమానాశ్రయం ఏటిసి కంట్రోల్ పాయింట్, నేవీ అదికారుల నుండి రాత్రి 7గంటల వరకు తగిన సమాచారం లేకపోయింది. విజిలెన్స్ వర్గాలు కూడా ఆరా తీస్తున్నా సమాచారం మాత్రం బయటకు రాలేదు.

## రుద్రాక్షల పల్లకిలో స్వామి, అమ్మవార్లు దర్శనం



**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** శ్రీ కా ళ హ స్తీ శ్వ రా ల య ం లో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామిఅమ్మ వార్లు రుద్రాక్షల పల్లకిలో భక్త జనులకు దర్శనమిచ్చారు.ఆదివారం రాత్రి నుంచి పట్టణంలో ఎటు చూసిన భక్తులే స్వామి అమ్మవార్ల వివాహ వేడుకల్లో పరవశించారు. సోమవారం వేకువ జామున జరిగిన వివాహానికి భారీ ఎత్తున కానుకలు సమర్పించారు. ఉదయం నూతన వధూవరులు భక్తుల నీరాజనాల్ని అందుకుంటూ హారతులందుకుంటూ ముందుకు సాగారు.బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీదుల్లో భక్తుల నుంచి హారతులందుకుంటూ ఉదయం 9గంటలకు బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్న ఏనుగుల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సంప్రదాయ డోలు, సన్నాయి కళాకారులు ఆదమరచి నాట్యాలు చేస్తూ ఆలయానికి చేర్చారు. ఆలయం నుంచి బోయిలు మోసుకుంటూ పట్టణంలో ఊరేగింపు సాగించారు. స్వామి అమ్మవార్లు రుద్రాక్షల పల్లకిల్లో పయనిస్తుండగా 'రుద్రాక్షల కదలిక శివ శివా అన్నట్లు' వినబడింది. ఉత్సవాల్ని నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం మీదుగా సాగించారు.



## ఎస్సీ,బహుజన వర్గాలు చంద్రబాబుకు ఓటెయ్యరు

### - వైఎస్సార్సీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** దళితుల పుట్టుక ప్రశ్నించినా,బలహీన వర్గాలను తోక కోస్తానని హెచ్చరించిన చంద్రబాబును ఆయా సామాజిక వర్గాలు నమ్మరని,ఎన్నటికి ఆయన మద్దతు ఇవ్వరని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి(ఎస్సీ),ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ ఆరోపించారు. దళితులను నువ్వెంత హీనంగా చేస్తావో బహుజన వర్గాలు మరవలేవనారు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, ఆయన అనుకూల మాధ్యమాలు పేద ప్రజలకు సంక్షేమపథకాలు అందకుండా చేసి,మరో పక్క దొంద వాగ్దానాలు చేసారన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు ముసుగులో డబ్బును ఏటీఎంగా వాడుకున్నారని ఆరోపించా రన్నారు.

## ఆర్యవైశ్యసామాజికవర్గం ఎక్కువగా ఉన్నచోట సీట్లు కేటాయించాలి:

### ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వరరావు

**విజయవాడ, మార్చి 11, ప్రభాత'వార్త' :** రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్య సామాజిక వర్గ ప్రజలు ఎక్కడ ఎక్కువగా వుంటే ఆయా నియోజకవర్గాల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రాధ్యక్షులు జయంతి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టికెట్‌ను ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు కేటాయించాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కోరుతూ ఆర్యవైశ్య మహాసభ తీర్మానం చేసింది. రాష్ట్రకార్యవర్గ సమావేశంలో అన్ని జిల్లాల పాలకవర్గం పాల్గొని రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యుల పాత్రపై దృష్టిసారించి చర్చలు నిర్వహించారు.

## వైభవంగా గౌరీ శంకరుల కళ్యాణం


**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిఆదేశాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక



శ్రీనివాసులు ఇఒ వి యస్.నాగేశ్వరరావు గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించారు. అందుకు చర్యలు తీసుకున్నారు. ప్రణాళికలు రచించుకున్నారు. విజయం సాధించారు.శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా సోమవారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు,మొక్కులు కల్గిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళి చేసుకోవాలనుకునే వారు పాల్గొని స్వామి అమ్మవార్ల మాంగల్యధారణ సందర్భంగా వివాహం చేసుకోవటంఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గోలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2005వ సంవత్సరం సరాసరి ఇక్కడకు మానవహక్కుల కమీషన్ రావటంతో ఈ సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత చోటు చేసుకుంది.అప్పటి నుంచి ఇక్కడ బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా రెవెన్యూ,పోలీసు, దేవదాయశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. సోమవారం వేకువజామున జరిగిన కళ్యాణోత్సవంలో బాల్యవివాహాలు దాదాపుగా కనబడలేదనే చెప్పాలి.వివాహాలు చేసుకున్న వారంతా రెవెన్యూశాఖ అధికారుల వద్ద ధృవీకరణ పత్రాలు తెచ్చుకున్నారు. దాంతో సమస్య కనబడలేదు. కైలాసనాధుని కళ్యాణోత్సవం అంటే శ్రీకాళహస్తి చుట్టుపక్కల జనానికి ఎంతో సంబరం తమ ఇంటిలో వివాహ సంబరం ఉన్నట్లు భావిస్తారు.

చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా భక్త జనం కళ్యాణోత్సవం రాత్రి కదలి వచ్చారు. దాంతో పట్టణంలో ఎటు చూసినా భక్తజనుల సందడికనబడింది. ఈ నేపథ్యంలో బాల్యవివాహాల పీట ముడి స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి వచ్చే జనం తగ్గారు. అయినా స్వామి అమ్మవార్ల కళ్యాణం చూడటానికి భక్తులు సంబర పడుతుంటారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అలంకారమండపంలో శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసిన కైలాసనాధుని వధువుగా ముస్తాబు చేసారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారిని వధువుగా కన్నుల మిరుమిట్లు గోల్పునట్లు, ఇట్టె ఆకట్టుకునే విధంగా శోభాయమానంగా ముస్తాబు చేసారు.పట్టణంలోని తేరువీదిలో గల వాహనాల మండపం వద్ద స్వామి వారిని అంబారి వాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మొదట పూజల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.యస్.నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ మొదటి పూజలు అందించి శ్రీకారం చుట్టారు.

## నూతన ఆర్టీఐ కమీషనర్ల ప్రమాణ స్వీకారం



నూతన ఆర్టీఐ కమీషనర్లుగా నియమితులైన సునీల్ చావలి, రెహనాబేగం,ఉదయభాస్కర్ అల్లారెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమాచార కమీషన్ పరిధిలో నూతనంగా కమీషనర్లు నియమమితులైన సునీల్ చావలి, రెహనాబేగం,ఉదయభాస్కర్ అల్లారెడ్డి తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేయించారు.విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.రాజ్యాంగబద్ధంగా రూపొందించిన సమాచార హక్కు చట్ట పరిరక్షణకు కృషి చేస్తామని వారంతా ప్రమాణం స్వీకారం సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు.రాష్ట్రంలో అత్యంత బాధ్యతాయుతంగా సమాచార కమీషన్ వ్యవహరిస్తోందని సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.ఆర్టీఐ కమీషనర్లు అంతా నిష్పక్షపాతంతో వ్యవహరించాలని సూచించారు.వారంతా తమ పదవులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్టీఏ పరిధిలోని ప్రతి యాక్ట్ పట్ల మంచి అవగాహనతో ముందుకు అడుగులు వేయాలన్నారు.ఆర్టీఏ మన రాష్ట్రంలో నిర్మాణాత్మకం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమీషన్ ముఖ్య సమాచార కమీషనర్ మెహబూబ్ భాషా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సమాచార కమీషనర్లు ఐలాపురం రాజా, శ్యామూల్ జోనాతన్,కాకర్ల చెన్నారెడ్డి, సమాచార కమీషన్‌లా సెక్రటరీ జి.శ్రీనివాసులు ప్రభుత్వ సలహదారు నేమాని భాస్కర్,నూతన సమాచార కమీషనర్లు పాల్గొన్నారు.



## పురందేశ్వరితో గుడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ భేటీ

### తిరుపతి లోక్‌సభ సీటు కోరిన వరప్రసాద్

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్తప్రతినిధి:** గుడూరు ఎంఎల్ఏ వరప్రసాద్ సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని కలుసుకున్నారు.ఇటీవలే అధికార పార్టీ వైకాంగ్రెస్‌కు ఆయన రాజీనామా చేసారు.తిరుపతి పార్లమెంటు టికెట్టు ఆశించిన వరప్రసాద్ ఎంఎల్ఏ సీటును తిరిగి ఇవ్వడానికి సీఎం జగన్ అంగీకరించలేదు.దాంతో ఆగ్రహించిన ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో బేటీ అయ్యారు.

వార్త

తమ కాళ్లమూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు

'దొరతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు'ఇది ఎవరిని ఉద్దేశించి ఏ సందర్భంలో ఎంతకాలం క్రితం అన్నారోకానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకుపూర్వం కూడా శ్రీనాథ కవి ' సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునే వాడికి నీకెందుకు ఇద్దరు భార్యలని' ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వం కానీ, సంస్థలు కానీ, కనీస ఆదాయం లేకుండా నడిపించడం సాధ్యంకాదనేది వాస్తవం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వాలు వెచ్చిస్తున్న ఈ రోజుల్లో పాలకులకు నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మనది సంక్షేమ ప్రభుత్వం. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలకు చేయూతనందించాల్సిన అవసరం ఉంది. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. సంక్షేమ కార్యక్రమాలు లెక్కకు మించి అమలు చేస్తున్నప్పుడు నిధులు ఎంత అవసరమో ప్రస్తావించాల్సిన పనిలేదు. ఇందుకోసం ప్రజల మీద భారం వేయాల్సిందే. అధికారంలో ఎవరు ఉన్నా ఏదో ఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బు వసూలు చేయడం తప్పదు. కానీ అందుకు ఒక పద్ధతి, విధానం ఉండాలి. మార్గం ఉండాలి. ఈ నిధుల సేకరణలో ప్రజలకు కష్టనష్టాలు ఉండకూడదు. అది మోయలేని భారంగా కాకూడదు. పన్నుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. పన్నుల కారణంగానే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్క నిత్యావసర వస్తువులే కాదు వైద్యం, విద్య, ఒకటేమిటి అన్ని రకాలుగా వ్యయం అందుకోలేనంతగా పెరిగింది. రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని వారి సంగతే కాదు మధ్యతరగతి ప్రజలు, ఎగువ మధ్యతరగతి వర్గాలు అల్లాడిపోతున్నారు. సంక్షేమ కార్యక్రమాలు పెరిగేకొద్దీ ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అప్పులు తీసుకున్నా వడ్డీల రూపంలో కూడా భారం పడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా పన్నులు ఎక్కడ వేయాలి? ఎలా వేయాలి? అనేది పాలకుల నిత్యాన్వేషణగా మారిపోయింది. మద్యంవిషయంలో ప్రభుత్వం ఆర్థికపరంగానే కాదు, ఆరోగ్యపరంగా కూడా ప్రజలతో ఆడుకుంటుంది. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. యేడాది యేడాదికి మద్యం ఆదాయం పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలోనే ఈ ఆర్థిక సంవత్సరంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆదాయం పెంచుకునేందుకే టార్గెట్‌లు పెట్టి మద్యం విక్రయాలు చేస్తున్నారు. బెల్టుషాపులతో ఎన్నికోట్ల మంది ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారో ప్రధానంగా అనారోగ్యానికి గురై కొందరు శాశ్వత రోగాలపాలై మంచం పట్టి కృంగి కృశించి పోతున్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరోకపక్క మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాల్లో అధికశాతంవాహన చోదకులు మద్యంమత్తులో ఉన్నవారేనని దర్యాప్తు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇక అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు లాంటి నేరాలు పెరగడానికి మద్యం మత్తే కారణమవుతున్నది. మద్యం మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. మద్యపానానికి డబ్బు ఇవ్వలేదని సొంత తండ్రినే కుమారుడు చంపుతున్న ఉదంతాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా ఆదాయం కోసం మద్యాన్ని వదిలిపెట్టే పరిస్థితుల్లో పాలకులు లేరు. వాస్తవంగా మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు మనకు అందించిన అమృతసందేశం. మద్యపానానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడు ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీనుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగానే రాయలసీమ, ఆంధ్రప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగాఅమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరోకపక్క అక్రమంగామద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూఆనాడు ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా వ్యవహరించింది. తాగుబోతులు అంటే ప్రజల్లో ఆనాడు హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. ఒకదశలో మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టక తప్పదనే పరిస్థితి తీసుకువచ్చారు. కానీ కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో మద్యపాన నిషేధానికి తూట్లు పొడవడం ఆరంభించి ఇప్పుడు ఆదాయం కోసం ప్రభుత్వమే తాగించే పరిస్థితికి చేరుకుంది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోతున్నది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా పాలకులు విశాల దృక్పథంతో ఆలోచించాలి. సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించడం ఏమాత్రం సమంజసంకాదు.

నిన్నటి తప్పుల గురించి కాని రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడటమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.



జాన్సన్

## ప్రజావాక్కు



### శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

ప్రతి నిత్యం దేవుని మందిరాల వద్ద, అనేక ఉత్సవాల సందర్భంగా, ఊరేగింపుల సందర్భంగా పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లతో, డీజేబాక్స్‌లతో పెద్దగా భరించరానంత శబ్దంతో పాటలు పెట్టడం ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అయిపోయింది. ఈ శబ్దకాలుష్యం మూలంగా పసిపిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పసిపిల్లలు ఎంతో భయపడుతున్నారు. ఎంతో మందికి నిద్రాభంగం. రాత్రివేళల్లో ఎవరికీ ప్రశాంతత ఉండడం లేదు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు. చదువుపై ఏకాగ్రత చూపలేకపోతున్నారు. మానసిక రోగులకు, గుండె జబ్బులున్నవారికి మరీ ప్రమాదకరం. అధికారులు శబ్దకాలుష్యాన్ని అరికట్టాలి. శబ్దకాలుష్య నివారణలో అందరూ భాగస్వాములు కావాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపలి

### కృషి చేయాలి

రామప్పకి యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేసినట్టే వెయ్యి స్తంభాల గుడికి కూడా యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేయాలి. కాకతీయ రాజు రుద్రదేవుడు తన స్వతంత్రను ప్రకటించుకోవడానికి గుర్తుగా వేసిన హనుమకొండ శాసనం, కట్టిన రుద్రేశ్వర ఆలయం తెలంగాణ చారిత్రక ఆస్తి కాబట్టి యునెస్కో గుర్తింపు వల్ల మన చరిత్ర విశ్వవ్యాప్తంగా మారి ఎక్కువ మంది పర్యాటకులను కూడా ఆకర్షించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. అది మాత్రమే కాదు ఓరుగల్లు కోట కూడా అందుకు అర్హమైనదే.

-భారత అవినాష్, జనగామ

### రక్షణ కల్పించాలి

చదువుల కోసం ఉన్న ఊరిని వదిలి వచ్చి వసతి గృహాల్లోఉంటున్నఅమ్మాయిలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితేకానీ ప్రభుత్వం సమస్య పరిష్కారానికిసరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి.

-కె.ఆదిత్య, హైదరాబాద్

### నమ్మినవారికే ఓటు వేయండి

ఎన్నికలకాలం. తెల్లారకముందే వినపడుతున్న మైకుల శబ్దాల్లో తమ నాయకుల గొప్పతనాన్ని ప్రతినాయకులపై దూషణను వింటూనే నిద్ర లేస్తున్నాం. ప్రజల సమస్యల పరిష్కారాల వాగ్దానాలు వినపడుతున్నట్టు లేదు. పనిలేకుండా పాటల డిజి స్పీకర్ల గర్జింపులు, పాదయాత్రలతో పలకరింపులు, ఇవన్నీ మీ గుమ్మం గడప తొక్కి ఓటు కోసం మీ క్షేమాలు విచారిస్తున్నప్పుడు పొంగిపోకుండా, మీ మనసులో ఉన్న నాయకుల కోసం కుంగిపోకుండా రాష్ట్ర సంక్షేమం, విషయం కన్ఫ్యూజన్ లేకుండా గుర్తుచేయండి. మీ ఆలోచనలకు తగ్గ నాయకుడిని మీకు గుర్తించగలిగిన వానికి పార్టీతో పనిలేకుండా తప్పక ఓటు వేయండి. మనకెందుకులే అనుకూంటూ మనం నిద్రనటిస్తే గుక్కెడు నీళ్ల కోసం, పట్టెడన్నం కోసం కొత్తగా కొలువుదీరే ప్రభుత్వాల కోసం పడిగాపులు కాసే వాళ్లెంతోమంది శాశ్వత నిద్రలోకి జారుకుంటారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### కాంగ్రెస్ పార్టీలో కష్టజీవులెందరో

తాను చాయ్‌వాలానని చిన్నతనంలో గుజరాత్ రైల్వే స్టేషనులో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని ప్రధాని నరేంద్రమోడీ తరచు చెబుతుంటారు. ఇది ఎంతవరకు నిజమో తెలియదు. కాని పెద్ద సంసారాన్ని పోషించదానికి తండ్రి పడుతున్న కష్టాన్ని చూడలేక చిన్నతనంలో ఇంట్లోంచి వెళ్లిపోయి రైల్వే స్టేషన్ సమీపంలో బూట్‌పాలిష్ కూలి పనిచేసి రైల్వేస్టేషన్‌లో తినుబండారాలు అమ్ముతూ రాత్రింబవళ్లు అదే రైల్వేస్టేషను ప్లాట్‌ఫారమ్‌లో ఉన్న లైట్ల కింద చదువుకొని అక్కడే పడుకుని ఇలా ఎన్నో కష్టాలు పడి ఉన్నత స్థితికి వచ్చారు. లాయరుగా, జడ్జిగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవడమే కాక కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖలను కూడా సమర్థవంతంగా నిర్వహించిన వారు పి.శివశంకర్‌గారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బరి తెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక, మరీ కక్కుతికి, అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం.

-బి.మధు బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈసారైనా నవభారతం ఆవిష్కృతమవుతుందా?

**త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సా మాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాట వాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజ స్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమో వేచిచూడాలి.**

**తిప్పినేని రామదాసప్ప నాయుడు**

భారత రాజకీయ యవనిక మీద మరో ఎన్నికల సంగ్రామం ప్రారంభమైంది. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు దేశ సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలు 17సార్లు జరిగినాయి. ఇందులో నాలుగుసార్లు మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు 18వసారి ఎన్నికలకు జాతర ప్రారంభమైంది. డెబ్భైఐదు సంవత్సరాల వెనక్కి వెళ్లి ఆ తర్వాత జరిగిన జరుగుతున్న పరిణామాలను ఒకసారి పరిశీలిస్తే అనేక రకాల ఆసక్తికరమైన అంశాలు అవగతమవుతున్నాయి. మనదేశం, మన ఆత్మగౌరవం, మన రాజ్యాంగం, మన పాలనా విధానం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది అనేక విధాలుగా పోరాడి ఎన్నో అవస్థలుపడ్డారు. కోట్లాది ప్రజల భారత గొంతుకనాడు స్వరాజ్యం కోసం కదం కలిపింది. వేలాది మంది వీరులు అమరులయ్యారు. ఇలా వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత అనేవిధంగా ప్రజాస్వామ్యం ఏర్పడింది. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల ద్వారా త్వరితగతిన అభివృద్ధి సాధించబోతున్నామని చెప్పారు. ఇలా 17 సంవత్సరాలు పాలన సాగించారు. తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి కేవలం 18 నెలలు మాత్రమే అధికారంలో కొనసాగి కాంగ్రెస్ పార్టీపెద్దలు చెప్పినట్లు నడుచుకున్నారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రధానిగా వచ్చారు. 'గరీబీ హఠావో', (పేదరికం నిర్మూలన), నినాదాన్ని భుజానికెత్తుకొని దేశమంతా కలియతిరిగారు. మధ్యలో రెండున్నర సంవత్సరాలు మినహా ఈమె కూడా 1966 నుంచి 1984 వరకు ఇంచుమించు 17 సంవత్సరాలు పాలన సాగించారు. నియంతృత్వానికి చరమగీతం పాడి అసలైన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ కాంగ్రెసేతర పార్టీలు అన్నీ ఒకేకూటమిగా ఏర్పడ్డాయి. 1977లో జనతా పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి తరపున మొరార్జీ దేశాయ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఏవేవోకొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అనేక పార్టీల కూటమి కావడంతో రకరకాల లుకలుకలు వచ్చాయి. కూటమి చీలిపోయింది. ప్రభుత్వం కూలిపోయింది. పార్లమెంట్‌లో అడుగుపెట్టకుండానే చరణ్‌సింగ్ ఆరునెలలు ఆపద్ధర్మ ప్రధానిగా వ్యవహరించారు. మళ్లీ 1980లో ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నిక అయ్యారు. 1984లో అక్టోబరు 31న దారుణహత్యకు గురయ్యారు. ఇందిరాగాంధీ తర్వాత రాజీవ్ గాంధీ ప్రధానిగా వచ్చారు. 1989 వరకు ఆ పదవిలో కొనసాగారు. 'బేకారీ హఠావో' (యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన) నినాదాన్ని హోరెత్తించారు. 1989లో మళ్లీ కొన్ని పార్టీలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మరో గొడుగు కిందికివచ్చాయి. ఈకొత్త కూటమి ద్వారా 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓడిపోయింది. జనతాదళ్ పార్టీ కూటమి ద్వారా విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. జాతీయ పార్టీ బిజెపి, ఆ కూటమికి బయటి నుంచి మద్దతు ఇచ్చింది. వి.పి.సింగ్ సామాజిక న్యాయం అంటూ మండల కమిషన్‌ను తెరమీదకు తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా బిసిలకు అగ్రతాంబూలమంటూ 'మండల కమిషన్' సిఫార్సు మేరకు బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారు. ఇది మరో రూపంలో అవతలి వర్గాల ఆందోళనకు దారితీసింది. దాని ద్వారా విపి సింగ్ ప్రభుత్వం యేడాది కాలానికే కుప్పకూలింది. చంద్రశేఖర్ ఆరు నెలలుప్రధానిగా కొనసాగారు. 1991 మధ్యంతర పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఉన్న రాజీవ్ గాంధీ హత్య చేయబడ్డారు. పివి నరసింహారావు మొదట కాంగ్రెస్ (ఐ)పార్టీకి సారధిగా ఎన్నికై ఆ తర్వాత ప్రధానిగా ఎంపికయ్యారు. అయితే పివి కూడా మైనార్టీ కూటమి ద్వారానే అయిదేళ్లు పాలన సాగించారు. వీరు ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు. 1996లో పి.వి ప్రభుత్వం ఓడిపోయింది. కాంగ్రెసేతర పార్టీల కూటమి ద్వారా 'యునైటెడ్ ఫ్రంట్' అధికారం చేపట్టింది. దేవేగౌడ పియం పీఠం మీద ఆశీనులయ్యారు. వీరు కూడా యేడాది కాలానికే పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఐ.కె గుజ్రాల్ కేవలం నాలుగు నెలలు ప్రధానిగా కొనసాగారు. 1998 నుంచి 2004 వరకు ఏడు సంవత్సరాలు అటల్‌బిహార్ వాజ్‌పేయి బిజెపి కూటమి ద్వారా ప్రధానిగా వ్యవహరించారు. వీరు సుపరిపాలన, జాతీ యపాలన అనుసంధాన ప్రక్రియ అంటూ ముందుకు సాగారు. 2004లో కాంగ్రెస్ (ఐ) పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. మన్మోహన్ సింగ్ పదేళ్లు ప్రధానిగా కొనసాగారు. పేదలకు, రైతు కూలీలకు అండదండలు అంటూ పారదర్శక పాలన అంటూ కొన్నిసంస్కరణలు తీసుకువచ్చారు. 2014 లో యుపిఎ కూటమివద్ద ఎన్డీయే కూటమిముందు అంటూ దేశ ప్రజలు మళ్లీ బిజెపి కూటమి అయిన ఎన్డీయేకు అధికారం అప్పగించారు. ఈ ఎన్నికలలో బిజెపికి మ్యాజిక్ ఫిగర్ దాటి 287 సీట్లు వచ్చాయి. నరేంద్రమోడీ ప్రధాని అయ్యారు. నల్లధనం వెలికితీత, నిరుద్యోగ నిర్మూలన, జాతీయస్థాయిలో నదుల అనుసంధానం, అవినీతి నిర్మూలన, పేదరిక నిర్మూలన అంటూ చెప్పారు. 2019ఎన్నికలలో మళ్లీప్రధానిగా మోడీయే ఎన్నికయ్యారు. ఈసారి బిజెపికి 303సీట్లు వచ్చాయి. ఇంకా మోడీ ప్రధానిగా కొనసాగుతున్నారు. పదేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఇలా ఎంతోమంది నేతలు ప్రధానులుగా కేంద్రమంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా పాలన అందించారు. అనేక రాజకీయ పార్టీలు దేశ సార్వభౌమాధికారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుంటూ వస్తున్నాయి. అయినా నేటికీ 140కోట్ల భారత జనాభాలో నలభై కోట్ల మంది పేదలుగా ఇరవై కోట్లమంది అత్యంత నిరుపేదలుగా జీవిస్తున్నారు. కూడు, గూడు, గుడ్డలేని వారు కూడా చాలా మంది ఉన్నారు. నేటి మన పాలకుల విధానాల ద్వారా ధనవంతుడు మరింత ధనవంతుడిగా, పేదవాడు మరింత పేదవానిగా మారిపోతున్నాడు. సగటు మధ్యతరగతి ప్రజలు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే చనిపోతున్నారు. నాటి ప్రధాని నెహ్రూ మొదటి, రెండు పంచవర్ష ప్రణాళికల కాలాన్ని అప్పటి పరిస్థితులను బట్టి వ్యవసాయరంగానికి పెద్ద పీటవేశారు. ఆ వ్యవసాయం రంగమే నేడు రైతులకు గుదిబండగా మారింది. నేటికీ మనదేశంలో 49శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర అనేది ఎండమావిగానే మిగిలిపోయింది. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయికరణతోపాటు భూపరిమితి చట్టాన్ని తీసుకువచ్చి కొంతమేర పేదలకు భూములు పంచడం వంటివి చేశారు. అయితే ఆమె హయాంలో ప్రారంభమైన రాజకీయ అనైతిక పద్ధతులు నేడు వికృత రూపం దాల్చాయి. విపి సింగ్ ఆ రోజు చెప్పిన బిసిలకు రిజర్వేషన్లు అనేవి నేటికీ చట్టసభల్లో బిసిలబిల్లు అనేది అమలుకావడం లేదు. వాజ్‌పేయి హయాంలో జాతీయ స్థాయిలో తీసుకొచ్చిన కొన్ని అనుసంధాన విధానాలు కొంతమేర మంచిఫలితాలు ఇస్తున్నప్పటికీ నదుల అనుసంధానం అనేది ఇంకా పూర్తికాలేదు. నీటి కోసం కొన్ని ప్రాంతాల మధ్య, కొన్ని రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగే ప్రమాదం ముంచుకొస్తున్నది. మన్మోహన్ సింగ్ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో నేటి పాలకులు సవాలక్ష కొర్రీలతో అడ్డుకట్టలు వేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కూడా వారి హయాంలోనే వచ్చింది. దీనిని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయవలసిఉంది. మోడీ హయాంలో 370 ఆర్టికల్ రద్దుద్వారా ఒకే దేశం ఒకే ప్రజ' అనేనినాదం బాగున్నప్పటికీ నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పరిస్థితులు అగుపిస్తున్నాయి అనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.' త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సామాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాటవాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజస్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమోవేచి చూడాలి. ●



# దేశంలో పేదరిక నిర్మూలన అంకెల్లోనే?

**ఐ.పి.రావు**

భారతదేశంలో ఐదు శాతం మంది గత దశాబ్దకాలంలో పేదరికం నుంచి బయటపడ్డారు అని ఘనంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2011-12 కుటుంబ వినియోగ వ్యయ సర్వేతో పోల్చుతూ నేడు నీతిఆయోగ్ నివేదిక పేర్కొంది. కానీ 2011-12 సర్వేలోని ప్రమాణికాలు పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం ప్రస్తుత ఈరోజు ఆదాయం, రుణాలు, ప్రభుత్వ ఉచిత పథకాలు ఆధారంగా పేదరికం తగ్గింది అని ప్రకటించారు. ఇది ఏమాత్రం సమంజసం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, అధిక ధరలు పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుంటే, పేదరికం తగ్గింది అని ఎలా చెప్పగలరు అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం పెరుగుతుంది. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో డిగ్రీలు, బి.టెక్ వంటి సాంకేతిక విద్యలో పట్టాలు పొంది మార్కెట్లోకి ప్రవేశిస్తున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక అలమటిస్తుంటే, పేదరికం తగ్గింది అని చెప్పడం హాస్యాస్పదం. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు, దేవాలయాలు, విగ్రహాలు నిర్మాణంచేస్తూ, సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వందే భారత్ రైళ్లు ప్రవేశపెడుతూ ఇదే అభివృద్ధి అని, త్వరలో మూడోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుంది అని నేటి పాలకులు చెబుతూ పేదరికంపై అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రజల కనీస అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డ లేకుండా కొన్ని కోట్ల మంది ప్రజలు దేశంలో కాలం గడుపుతున్నారు. అందుచేతనే కదా అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్రప్రభుత్వం ఉచిత, సంక్షేమ పథకాలు పెంచుతూపోతున్నారు. వాస్తవంగా ప్రజలు పేదరికం నుంచి బయటపడితే ఉచిత సంక్షేమ పథకాలు తగ్గాలి కదా? మరి రోజురోజుకు పెరగడం ఏమిటి? అని ఆర్థిక నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా పేదరికం తగ్గితే వలసలు ఆగాలి కదా? రోజురోజుకు అంతర్గత, అంతర్జాతీయ వలసలు పెరగడం ఏమిటి? కనీసం తాగడానికి నీళ్లు లేని ఆవాసాలు దేశంలో అనేక రాష్ట్రాల్లో నేటికీ కనపడుతుంది. డోలీలు పైనే గిరిజనుల ప్రయాణాలు, విద్యుత్ లేని ఇల్లు లక్షల సంఖ్యలో ఉన్నాయి. ఆకలి సూచీలో మనం ఎక్కడఉన్నామో మన అందరికీ తెలుసు. నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఎలా మండుతున్నాయో, ఆ మంటల్లో మన వేతనాలు ఎలా కరిగిపోతున్నాయో పాలకులకు తెలియడం లేదా? కేవలం సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, జిఎస్టీ ప్రతి నెలా 1.7 లక్షల కోట్ల రూపాయలు రావడంతో దేశం అభివృద్ధి చెందుతున్నది అని పాలకులు చెబుతున్నమాట. మేడిపండు చూడ మేలిమై ఉండు అన్నట్లు ఉంది. వాస్తవానికి పేద, మధ్యతరగతి ప్రజల జీవనప్రమాణాలు ఎలాఉన్నాయో ఇకనైనా పాలకులు గ్రహించాలి. విద్యావైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలన చేయాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో కూడా వ్యవసాయరంగానికి తక్కువ నిధులు కేటాయించారు. సబ్సిడీలు రాయితీలపై కోతలు విధించారు. ఉన్నత విద్యారంగానికి కేటాయింపులు అంతంత మాత్రమే జరిగాయి. ప్రత్యేకించి యు.జి.సికి 60 శాతం మేర నిధులు తగ్గించడం జరిగింది. నేటికీ దేశ ఆర్థిక వ్యవస్థకువెన్నుముకగా వ్యవసాయ రంగమే ఉన్నది. అటువంటి వ్యవసాయ రంగానికి రైతులకు బడ్జెట్లో నిధులు కోత పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో రైతులు పోరాడుతున్న 'కనీస మద్దతు ధర'కు నేటికీ కేంద్ర ప్రభు త్వం భరోసా ఇవ్వకపోవడం గమనార్హం. అంటే వ్యవసాయ రంగం, రైతులపై నేటి పాలకులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో కనీసం ఎన్నికల వేళ పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. రాబోయే ఎన్నికల్లో పేద మధ్యతరగతి, రైతులు, యువత ఆశయాలు నెరవేర్చే పార్టీలకు దేశ ప్రజలు అండగా నిలవాలి. ●

# కాలుష్యంతోనే ఉష్ణోగ్రత పెరుగుదల

**మోటె చిరంజీవి**

మార్చి మొదలైంతో లేదో అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. పలుచోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చిలోనే ఎండలు ఇలా దంచికొడుతుంటేముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయట అడుగుపెట్టేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత బయటకు వస్తున్నారు. మిగతా సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. గతేడాది మార్చి నెలతో పోల్చితే ఈ యేడాది ఇదే నెలలో ఎండలు పెరగనున్నాయి. గతేడాది మార్చినెలలో 36డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లేవారు తెల్లవారుజామున పనికి వెళ్తున్నారు. ఉపాధి పనికి కూడా ఉదయాన్నే వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అటకెక్కించిన కూలర్లను కిందికి దించుతున్నారు. కొందరు కూలర్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు, మరికొందరు ఎసిలు, ఫ్యాన్లు, కూలర్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. మధ్యాహ్నం కూల్‌డ్రింగ్ షాపులు, చెరుకురసం, పళ్ల రసాలు, కొబ్బరిబోండాల దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తున్నది. ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఎండకు తాళలేక చిరువ్యాపారులు మధ్యాహ్నం కాకముందే ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్చిలోనే ఇంత ఉక్కపోతగా ఉంటే మరి ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏంటి? ఈ విధంగా రోజురోజుకు వడగాలులు పెరగడానికి కారణం ఏమిటి అని పరిశీలిస్తే భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు, అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పనిచేయడానికి సహాయపడుతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావ రణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. తీవ్రమైన వేడి, పొడి గాలుల కారణంగా సంభవించే అడవి మంటలు,



సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడంవల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచుపలకలు ధ్రువీకరణ చెందడం ఇవన్నీకూడా పర్యావరణ మార్పులవల్ల వస్తున్నాయి. రానున్న రోజులలో మనదేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బందిపడుతుందని వాతావరణమార్పులపై అంతర ప్రభుత్వాలసంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారతదేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి, పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. 1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15 శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడంవల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెల, మేకల పెంపకం, చెరువులలో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలోకన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల మొబైల్ వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలనుకాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమైన భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలైన ఓజోన్‌పై ప్రభావంచూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. ●

# 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు పిఎం శంకుస్థాపన

## ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని



**గురుగ్రామ్, మార్చి 11:** ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని హర్యానా సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం గురుగ్రామ్‌లో ప్రారంభించారు. అలాగే దేశవ్యాప్తంగా 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇవి ఏకంగా లక్షకోట్ల రూపాయల విలువైనవి. ఎని మిది లైన్ల హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే దేశంలోనే తొలి ఎలివేటేడ్ హైవే. ఈ రహదారి ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య నేషనల్ హైవే 48పై ట్రాఫిక్‌ను తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేయనుంది. 19 కిలో మీటర్ల పొడవున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేను రూ. 4,100కోట్లతో నిర్మించారు. ఎక్స్‌ప్రెస్‌వే మొత్తం రూ. 10,000కోట్లతో నిర్మిస్తుండగా హర్యానా విభాగంలో రెండు ప్యాకేజీలు ఉన్నాయి. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి ఆర్‌ఒబి (10.2కి.మీ), బసాయి ఆర్‌ఒబినుంచి ఖేర్కి దౌలా (క్లోవర్‌లీఫ్ ఇంటర్‌చేంజ్) (8.7 కి.మీ) వరకు.

**మహిళా శక్తి అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి లిఖిస్తా: ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ :** తాను మూడోసారి ప్రధానమంత్రిగా గెలిస్తే దేశంలో మహిళల అభ్యున్నతికి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సశక్త్ నారీ-వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏ సమాజం అయితే మహిళల అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తుందో ఆ సమాజం వృద్ధి చెందుతుందని తాను నమ్ముతానని అన్నారు. తమ ప్రభుత్వం వనితల కోసం అమలుచేసిన కేంద్ర ప్రభుత్వపథకాలను ఉదహరించారు. కార్య క్రమంలో భాగంగా స్వయంసహాయక బృందా లకు (ఎస్‌హెచ్‌జి) బ్యాంకు రుణాలుగా దాదాపు రూ. 8,000 కోట్లను మోడీ పంపిణీ చేశారు. రాబోయేలోక్‌సభ ఎన్నికల్లోఅధికారాన్ని నిలుపుకో గలమన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ. 8 లక్షల కోట్లకుపైగా నగదును మహిళలకు పంపిణీ చేశామని ప్రధాని మోడీ తెలిపారు. ఇప్పటివరకు కోటి మంది స్త్రీలు లఖపతి దీదీలుగా మారారని ఆయన అన్నారు. మహిళలకు చిన్న సహాయం చేసినా వారు తిరిగి ఇతరులకు సహాయం చేస్తారనే విషయం తన అనుభవం ద్వారా తెలుసుకున్నానన్నారు. తమ కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించే రాజకీయ నాయ కులు దీనిని ఎప్పటికీ అర్థం చేసుకోలేరని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చేవి కావని తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో పథకాలను చేపట్టిందని తెలిపారు. మహిళలు గౌరవంగా జీవించడానికి వారికి మరుగుదొడ్ల ఏర్పాటుచేయడం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం గురించి అవగాహన కల్పించడం, వంట చెరుకు పొగ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడం వంటి మహిళల సమస్యల గురించి మాట్లాడిన మొదటి ప్రధాని తానే అని మోడీ పేర్కొన్నారు. ఇలా చేసినందుకు కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు నాడు తనను ఎగతాళి చేశాయని, అవమానిం చాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి పని గురించి అడిగి తెలుసుకున్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ మద్దతుతో విజయం సాధించిన, స్వయం సహాయక బృందాల అభ్యున్నతికి సహకరిస్తున్న 'లఖపతి దీదీ'లను మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంబంధిత ప్రయోజ నాలకు కోసమే డ్రోన్‌లను ఆపరేట్ చేయడానికి ఎంపికైన 1,000 మంది 'నమో డ్రోన్ దీదీస్' మహిళలకు వాటిని అందజేశారు.

# ఆస్కార్ వేదికపై పరువు పోగొట్టుకున్న ట్రంప్



**న్యూఢిల్లీ, మార్చి 11:** ఆస్కార్ అవార్డుల వేదికపై డొనాల్డ్ ట్రంప్ నవ్వుల పాలయ్యారు. ఈ వేడు కల వ్యాఖ్యాతను ఉద్దేశించి ఆయన పోస్టు చేసిన గంటలోనే ప్రతిస్పందన వచ్చింది. అవార్డుల ప్రదానోత్సవంపై ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. దీనిలో వ్యాఖ్యాత జిమ్మీను విమర్శించారు. ఈ విష యం వేడుకలు జరుగుతుండగానే అతడి దృష్టికి వచ్చింది. ఇక ఉత్తమ సినిమా అవార్డు ప్రకటించే సమయంలో జిమ్మీప్రేక్షకులను ఉద్దేశించి మాట్లా డుతూ ఇప్పుడే తన పనితీరుపై ఓ సమీక్ష అం దిందని పేర్కొన్నాడు. ట్రంప్ పేరు చెప్పకుండా సోషల్ మీడియా పోస్టును చదువుతూ 'ఆస్కార్ వేడుకల్లో జిమ్మీని మించిన చెత్త హోస్ట్ ఎవరూ లేరు. సాధారణ స్థాయి కంటే తక్కువ వ్యక్తి తనకు సాధ్యంకాని దాన్ని ప్రయత్నిస్తున్నట్లు ఉంది. అది ఎప్పటికీ జరగదు. ముందు అతడిని తొలగించి ఎవరైనా చౌకబారు వ్యక్తితో భర్తీ చేయండి అతడు కూడా వేదికను బలంగా చేయ గలడు. బ్లా.. బ్లా.. బ్లా.. అని ' రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇక దీనికి సమాధానంగా కిమ్మెల్ స్పందిస్తూ మీరు ఆ పోస్టును ఏ మాజీ అధ్య క్షుడు ట్రూత్ సోషల్లో రాసి ఉంటారో ఊహిం చగలరని అతిథులతో అన్నారు. ఇక ఈ కార్యక్ర మాన్ని వీక్షించినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత ' మీ జైలు గడువు ఇంకా ముగియలేదా?' అని వెటకారంగా ప్రశ్నించాడు. ఈ మాటకు అక్కడున్న ప్రేక్షకులు గొల్లున నవ్వారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులను ఎదుర్కొం టున్న విషయం తెలిసిందే. వాటికి సంబంధిం చిన విచారణలు కూడా వేగంగా జరుగు తున్నాయి. మరోవైపు ట్రంప్ 2024 ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

## కరడుగట్టిన అల్ ఖైదా ఉగ్రవాది మృతి..

# అతడి తలపై రూ.40 కోట్ల రివార్డు

**వాషింగ్టన్, మార్చి 11:** ఉగ్రసంస్థ అల్-ఖైదా యెమెన్ శాఖ నాయకుడు ఖలీద్ అల్-బటర్ఫీ మృతి చెందినట్లు మిలిటెంట్ గ్రూప్ ప్రక టించింది. అతడి మృతికి గత కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. అల్-ఖైదా జెండాలో చుట్టి ఉన్న మృతదేహాన్ని చూపుతూ ఓ విడియో విడుదల చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. అతని వయసు 40 యేళ్ల వరకు ఉంటుందని అంచనా. ఖలీద్ తలపై అమెరికా గతంలో దాదాపు రూ.40 కోట్ల రివార్డు ప్రక టించింది. అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమా దకరమైన గ్రూపుగా యెమెన్ శాఖ అవత రించినట్లు చెబుతుంటారు. ఇకపై సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉగ్రసంస్థ తాజా విడియోలో వెల్లడించింది. పలుసార్లు అమెరికాపై దాడికి పిలుపునిచ్చిన కారణంతో అక్కడి ప్రభుత్వం ఇతడిపైనా దాదాపు రూ.50 కోట్ల రివార్డు ప్రకటించింది. అమెరికాలో ఓ వాణిజ్య విమా నాన్ని పేల్చివేసేందుకు అల్ ఖైదా యెమెన్ శాఖ 2009లో విఫలయత్నం చేసింది. 2015లో ఫ్రాన్స్‌లో జరిగిన దాడులు తమ పనే అని ప్రకటించింది. అప్పటి నుంచి అమెరికా ఈ గ్రూప్‌ను అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణిస్తూ వస్తోంది. 2020లో అమెరికా డ్రోన్ దాడిలో ఈ ఉగ్రసంస్థ నాయకుడు ఖాసీం అల్-రిమీ హతమయ్యాడు. అతడి నాయకత్వంలోనే సౌదీలోని అమెరికా నావికాస్థావరంపై దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు. అతడి మృతి తర్వాత ఖలీద్ అల్-బటర్ఫీ బాధ్యతలు తీసుకున్నాడు. సౌదీ అరేబియాలో పుట్టిపెరిగిన ఖలీద్ అల్-బటర్ఫీ 1999లో ఆఫ్ఘానిస్థాన్‌కు మకాం మార్చాడు. అక్కడ తాలిబన్లతో కలిసి అమెరికా సైన్యంపై దాడులకు పాల్పడ్డాడు. 2010లో అల్ ఖైదాలోచేరాడు. యెమెన్‌లోని అబ్యాన్ ప్రావిన్స్ ఆక్రమణలో కీలక పాత్ర పోషించినట్లు అమెరికా తెలిపింది. 2020లోనే అతడు అగ్ర రాజ్య సైని కుల చేతికి చిక్కినట్లు వార్తలు వచ్చాయి.

# సిఎం యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేక్ విడియో వైరల్..

**లక్నో, మార్చి 11:** సమాజానికి ముప్పుగా మారు తున్న డీప్‌ఫేస్ విడియోలు, ఫోటోల కట్టడికి కేంద్రం చర్యలు చేపడుతున్నా వీటి బెడద మాత్రం తప్పడం లేదు. మార్ఫింగ్ విడియోలను ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేస్ విడియో నెట్టింట వైరల్‌గా మారింది. డయాబెటిక్ ఔషధానికి ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉంది. మధుమేహ బాధితులు ఔషధాన్ని కొనుగోలు చేయాలంటూ ఆదిత్యనాథ్ ప్రోత్సహిస్తున్నట్లు కేటుగాళ్లు ఈ విడియోను సృష్టించారు. ఓ న్యూస్ ఛానల్ క్లిప్‌లో ఆయన మాట్లాడుతున్నట్లుగా ఉంది.



హజ్రత్‌సింగ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నకిలీ విడియోలు వైరల్‌గా మారిన విషయం విదితమే. వారు బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం చేస్తున్నట్లు మార్ఫింగ్ చేశారు. తీవ్ర ముప్పుగా మారుతున్న నకిలీ సమాచార వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులను కేంద్రం ఆదేశించింది.

# ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకు కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** సార్వత్రిక ఎన్నికలకు ముం దు ఎన్నికల కమిషనర్ల నియామకం కొత్త వివా దానికి తెరలేపింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని కమిటీ వీరిని ఎంపిక చేయనుంది. అయితే దీన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్ర యించింది. 2023లో నాటి తీర్పును అను సరించి ఈ నియామకాలు చేపట్టేలా ఆదేశాలి వ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సం ఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోడీ, కాం గ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రక్రి యను సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత జయా ఠాకుర్ సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలు చేశారు. ఈసీల నియామకాలపై 2023 లో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి తాజాగా నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెం టులో చట్టం చేసేవరకు, ప్రధానమంత్రి నేతృ త్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) కలిసి సిఇసి, ఇసి నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో





అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే గతేడాది డిసెంబరులో కేంద్రం దీనిపై కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. ఎంపిక కమి టీలో సిజెఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్ర మంత్రిని చేర్చింది. ఈ కొత్త చట్టాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎంపిక కమిటీలో కేం ద్రానికి ఎక్కువ అధికారం ఉంటే, ఈసీ స్వతం త్రతకు ముప్పు వాటిల్లితుందని ఆరోపించాయి. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై ఏప్రిల్‌లో విచారణ జరగనుంది.

# ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), మార్చి 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి గత నెల 17న ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు ప్రారంభించింది. ఈ శాటిలైట్‌లోని ఆన్‌బోర్డులో ఆధునిక ఇమేజర్, సౌండర్ పేలోడ్ల ద్వారా భూమి యొక్క అందం చిత్రీకరించబడింది. ఈ ఉపగ్రహంలోని అత్యంత సాంకేతిక ఉపకరణాలు అద్భుతంగా పనిచేస్తున్నట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా షార్ నుంచి ఈ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం అందిన మొట్టమొదటి డేటా భారతీయ శాస్త్రవేత్తలకు మిరియోలాజికల్ అధ్యయనాలు, వాతావరణ సూచనలతో పాటు వాతావరణ డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైన ఇన్‌పుట్‌గా ఉపయోగపడుతుందని ఇస్రో సోమవారం ఎక్స్‌లో పేర్కొంది. గతంలోను ఇన్‌శాట్ తరహా సమాచార, వాతావరణ అధ్య యనాలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఉపగ్రహాలు భూకేంద్రాలకు ఇప్పటికీ సమాచారం అందిస్తూనే ఉన్నాయి. అయితే సరికొత్త సాంకేతిక విప్లవం ఈ ఇన్‌శాట్ 3డిఎస్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అందడం మొదలుపెట్టింది.

**ముఖద్వారాల ప్రారంభం మళ్లీ వాయిదా:** శ్రీహరికోట సమీపంలో బంగాళాఖాతం, పులి కాట్ సరస్సులు కలిసేచోట డ్రెజ్జింగ్ పనులకు మరోసారి అంతరాయం ఏర్పడింది. మంగళ వారం పులికాట్ పూడిక తీత పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేస్తారని ప్రకటించి ఉన్నారు. ఇందుకు సంబంధించి తడ లో ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. అయితే సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు స్థానిక అధికారులకు సమా చారం అందింది.



ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం తీసి పంపించిన భూమి

# 'ప్రథమ మహిళ'గా అధ్యక్షుడి కుమార్తె.. పాక్ కీలక నిర్ణయం



**ఇస్లామాబాద్, మార్చి 11:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సహ చైర్మన్ ఆసిఫ్ అలీ జర్దారీ రెండో సారి దేశాధినేత పగ్గాలుచేపట్టారు. పాక్ 14వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ క్రమంలోనే దేశ ప్రథమ మహిళగా తన కుమార్తె 31 యేళ్ల ఆసిఫా భుట్టోను అధికారికంగా గుర్తి స్తూ ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలి సింది. ఈ మేరకు పాక్ మీడియా కథనాలు సోమవారం వెల్లడించాయి. సాధారణంగా దేశాధ్యక్షుడి సతీమణికి ప్రథమ మహిళ హోదా లభిస్తుంది. అయితే జర్దారీ భార్య, మాజీ ప్రధా ని బెనజీర్ భుట్టో 2007లో హత్యకు గురైన విషయం విదితమే. ఆ తర్వాత ఆయన మరో వివాహం చేసుకోలేదు. 2008-13 మధ్య తొలి సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో ప్రథమ మహిళ హోదాను ఖాళీగా ఉంచారు. ఈ క్రమంలోనే తాజా పదవీ కాలంలో ఈ హోదా చిన్న కుమార్తె ఆసిఫాకు ఇవ్వాలని జర్దారీ నిర్ణ యించినట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఈ విషయంపై అధ్యక్షుడి పెద్ద కుమార్తె భక్తావర్ భుట్టో చేసిన పోస్ట్ ఈ కథనాలను మరింత బలపరుస్తోంది. 'కోర్టు విచారణలు, న్యాయపో రాటం దగ్గర్నుంచి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసే వరకు జర్దారీకి అన్ని వేళలా మా పాక్ ప్రథమ మహిళ ఆసిఫా వెన్నంటే నిలిచింది' అని ఆమె పోస్టు చేశారు. దీంతో పాక్ ప్రథమ మహిళగా ఆసిఫా భుట్టో ప్రకటన ఖాయమనే తెలుస్తోంది. 2020లో ఆమె తొలిసారిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి పిపిపి పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. జర్దారీ ప్రమాణస్వీ కార కార్యక్రమానికీ ఆమె హాజరయ్యారు. అధ్యక్షుడి జీవిత భాగస్వామి కాలం చేస్తే ఆయన కుమార్తెలు, సోదరీమణులు లేదా మేనకోడళ్లకు ప్రథమ మహిళ హోదా ఇవ్వడం కొన్ని దేశాల్లో అధికారికమే. అమెరికా మాజీ అధ్యక్షుడు ఆండ్రూ జాక్సన్ తన హయాంలో తన మేన కోడలు, ఎమ్లీ డోనెల్సన్‌ను దేశ ప్రథమ మహి ళగా ప్రకటించారు. అగ్రరాజ్యంలో మరో ఇద్దరు మాజీ అధ్యక్షుడు చెస్టర్ ఆర్థర్, గ్రోవర్ క్లీవ్ ల్యాండ్ తమ సోదరీమణులకు ఆ హోదా కల్పిం చారు.

# బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి ఎంపి రాహుల్ కాశ్వాన్



**జైపూర్, మార్చి 11:** రెండుసార్లు చురు నియోజ కవర్గంనుంచి ఎంపిగా గెలిచిన షెకావత్‌ప్రాంత జాట్ నాయకుడు యువ లోక్‌సభ సభ్యుడు రాహుల్ కాశ్వాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. 47 ఏళ్ల కాశ్వాన్ 2.94 లక్షల ఓట్ల మార్జిన్‌తో 2014ఎన్నికల్లో గెలిచారు. చురు లోక్‌సభ నియోజకవర్గం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ మెజార్టీని ఆయన సాధించారు. తనతండ్రి రామ్‌సింగ్ కస్వాన్ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2019లో మరోసారిచురునియోజకవర్గంనుంచే కాశ్వాన్ ఎన్నికయ్యారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి రఫీక్ మాండేలియాపై సుమారు 3.34 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఢిల్లీనుంచి డిగ్రీ పొందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సేల్స్‌నుంచి డిప్లొమా కూడా తీసుకున్నారు. విద్యార్థి దశనుంచేక్రి యాశీలక రాజకీయాల్లో ఎక్కువ పాల్గొనే రాహుల్ సొంతంగా వ్యాపార సంస్థను నెలకొ ల్పారు. కశ్వాన్ పూర్వీకులు చురు జిల్లాలోని కల్రి గ్రామానికి వలసవచ్చారు. హర్యానాలోని భివాని జిల్లా మాతాని తహసీల్‌లో ఉంది. నీలు కాశ్వా న్‌ను 2000వ సంవత్సరంలో వివాహం చేసుకున్న రాహుల్‌కు ఇద్దరు కుమారులున్నారు. కాశ్వాన్ తాత దీప్‌చంద్ కాశ్వాన్ స్వాతంత్ర్య సమరయోధులు. తల్లి కమలా కాశ్వాన్‌కూడా సాదుల్‌పూర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. చురుజిల్లాలో ఆయనకు మంచి పలుకుబడి ఉంది. సీనియర్ బిజెపినేత మాజీ సీఎం వసుం ధరరాజేకు అత్యంత ఆప్తునిగా కొనసాగారు. రాజస్థాన్‌లో 15శాతం వాటాతో ఉన్న పవర్‌ఫుల్ జాట్ తెగకు చెందిననాయకుడిగా మంచి పేరుంది. రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేసిన కుట్రలను ఆయన తీవ్రంగా వ్యతిరే కించారు. బిజెపికి ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎంపి పదవికి కూడారాజీనామాచేసారు. ఈసారి ఎన్నికల్లో కశ్వాన్‌కు పార్టీఇ టికెట్ ఇచ్చే ఉద్దేశ్యం లేదు. పారాలింపిక్స్ నక్రీడాకారుడు దేవేంద్ర ఝఝూరియాకు చురు టికెట్ ఇస్తోంది. అందు వల్లనే కాశ్వాన్ వెంటనే రాజీనామా చేసి కాం గ్రెస్‌లో చేరారు.

# ఐటి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను సవాల్ చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,మార్చి 11:** ఆదాయపు పన్ను పెనాల్టి కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ హైకో ర్టులో అప్పీలుచేసింది. పిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలన్న కాంగ్రెస్ విజ్ఞప్తికి హైకోర్టు అనుమతించింది. ఆదాయపు పన్ను అప్పిలేట్




ట్రిబ్యునల్ తమ అభ్యర్థనను తిరస్కరించడంపై స్టే ఇవ్వాలని కోరుతూ అప్పీలును ఇపుడు ఢిల్లీ కోర్టు విచారణ చేయనున్నది. 2018-19 సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను బకాయిలను జరిమానాతో సహా వసూలుకు ఐటి శాఖ నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీనియర్ న్యాయవాది వివేక్ ఠంకా ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. చీఫ్‌జస్టిస్ మన్మోహన్; జస్టిస్ తుషార్‌రావ్ గేదెల బెంచ్‌పై పిటిషన్ విచారణకు వచ్చింది. గత వారంలోనే ఐటిఎటి కాంగ్రెస్ అప్పీలును తిరస్కరించింది. పన్ను రిటర్నుల్లో గతసంవత్సరాలకు సంబంధించి ఉన్న లోపాలు, అవకతవకలపై భారీ జరిమానాలు విధించింది. పార్టీ అంత కుముందు ఐటి ట్రిబ్యునల్ ఉత్తర్వులనుకూడా హైకోర్టులో సవాల్‌చేసింది. లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఉద్దేశ్యపూర్వకంగా ఐటిశాఖ వ్యవహరించిందని వాదించింది. అయితే కాంగ్రెస్ అప్పీలును ట్రిబ్యునల్ తిరసనకరించింది. 210 కోట్లు చెల్లించాలని జారీచేసిన ఆదాయపు పన్నుశాఖ నోటీసులపై స్టేవిధిం చేందుకు తిరస్కరించింది.

# బిజెపి 'చోర్ బజార్'ను నాశనం చేస్తాం శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే

**ముంబై, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 'దొంగ మార్కెట్'ను నాశనం చేస్తామని శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే అన్నారు. గతంలో తమ స్నేహాన్ని చూసిన బిజెపి ఇప్పుడు తమ ఎన్నికల గుర్తు అయిన కాగడ మంటల సెగ చూస్తుందని మండిపడ్డారు. ఆదివారం ముంబై సబర్బన్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఉద్ధవ్‌ఠాకరే మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎప్పు డూ ఏ ఉద్యమంలోనూ, పోరాటంలో పాల్గొ నలేదని గుర్తు చేశారు. 'స్వాతంత్ర ఉద్యమంలో, సంయుక్త మహారాష్ట్ర పోరాటంలో లేదా మరాఠ్వాడా ముక్తి సంగ్రామంలో బిజెపి భాగం కాలేదు. దానికి లాక్కోవడమే తెలుసు. ఎన్నికల్లో బిజెపి 'చోర్‌బజార్'ను నాశనం చేస్తాం. బిజెపి మా స్నేహాన్ని చూసింది. ఇప్పుడు మన 'మషాల్' (ఎన్నికల చిహ్నం కాగడ) వేడిని చూస్తుంది' అని అన్నారు.




కాగా, బిజెపి అవినీతి కార్యక్రమాల్లో భాగం కావద్దని ముంబై పౌర అధికారులను ఉద్ధవ్‌ఠాకరే కోరారు. ముంబై వాయువ్య లోక్‌సభ స్థానం అభ్యర్థి అమోల్ కీర్తికర్ అని పునరుద్ఘాటించారు. మరోవైపు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన సిట్టింగ్ ఎంపి గజానన్ కీర్తికర్ కుమారుడు అమోల్‌ను అభ్యర్థిగా ఉద్ధవ్ ఠాకరే ప్రకటించడంపై 2019లో అక్కడి నుంచి పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నాయకుడు సంజయ్ నిరుపమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని మోడీ 'అరుణాచల్' పర్యటనపై చైనా అక్కసు!

**బీజింగ్,మార్చి 11:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. ఈ విషయమై భారత్‌తో దౌత్యపరంగా తమ నిరసనను తెలియజేసినట్లు సోమవారం వెల్లడించింది. 'జాంగ్‌నన్' ప్రాంతం తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు ..సరిహద్దు వివా దాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని డ్రాగన్ విదే శాంగ మంత్రి ప్రతినిధి వాంగ్‌వెన్‌బిన్ పేర్కొ నడం గమనార్హం. అరుణాచల్‌ను చైనా 'జాం గనన్'గా పేర్కొంటోంది. జాంగ్‌నన్ ప్రాంతం చైనాలో భాగం. చట్ట విరుద్ధంగా ఏర్పాటుచేసిన అరుణాచల్‌ను మేం ఎన్నడూ గుర్తించలేదు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇరుదేశాల సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. జాంగ్‌నన్‌ను అభివృద్ధి చేసే హక్కు ఆ దేశానికి లేదు. ఇటువంటి చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత జటిలం చేస్తాయి. చైనా భారత్ సరి హద్దులోని తూర్పుప్రాంతంలో ఆ దేశ ప్రభు



త్వాధినే పర్యటనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నాం. ఈ విష యమై 'మా నిరస నను తెలి యజే శాం' అని వెన్‌బిన్ తెలిపారు. చైనా -భారత్ సరిహ ద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను సాయుధ సంపత్తిని తర లించేందుకు ఉపయో గపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ప్రధాని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా అరుణాచల్ ప్రదేశ్‌లో నేతలు పర్యటించిన ప్పుడల్లా డ్రాగన్ అభ్యంతరం తెలుపుతోంది. అయితే ఈ రాష్ట్రం తమ అంతర్భాగమని భారత్ పలు మార్లు తేల్చి చెప్పింది. గతేడాది ఇక్కడి 11 ప్రాంతాలకు బీజింగ్ కొత్త పేర్లు పెట్టడాన్ని కూడా తీవ్రంగా ఖండించింది.

# ప్రాణం తీసిన టెస్లా కారు రివర్స్

**వాషింగ్టన్,మార్చి 11:** అమెరికాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. డ్రైవింగ్ మోడ్‌లో ఉండాల్సిన టెస్లా కారును పొరపాటున రివర్స్ మోడ్‌కు మార్చడంతో అది చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అమెరికా రిపబ్లికన్ పార్టీ సెనెటర్ మిట్స్ మెకానెల్ బంధువు, ప్రముఖ షిప్పింగ్ కంపెనీ ఫార్‌మోస్ట్ గ్రూప్ సీఈఓ ఎంజెలా చావో (50) మృతి చెందారు. ఆమె మిత్రులతో కలిసి టెక్సాస్‌లోని ఆస్టిన్ సమీపంలో ఉన్న తన ప్రైవేటు అతిథి గృహానికి వెళ్లారు.



# కుమార్తె గొంతు కోసి చంపిన ప్రొఫెసర్.. ఆ తర్వాత ఆత్మహత్య

**చండిగఢ్,మార్చి 11:** యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన వ్యక్తి తన కుమార్తె గొంతుకోసి హత్యచేశాడు. ఆ తర్వాత అతను కూడా గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యూని వర్సిటీలోని ఆ ప్రొఫెసర్ ఆఫీస్‌లో ఇద్దరి మృతదేహాలను భార్య గుర్తించింది. హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల సందీప్ గోయల్ 2016నుంచి హిసార్‌లోని లాలా లజపత్ రాయ్ యూనివర్సిటీ ఆఫ్ వెట ర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 8ఏళ్ల కుమార్తెతో కలిసి స్కూటర్‌పై రెడ్‌కు వెళ్తున్నట్లు భార్యకు చెప్పాడు. అయితే యూనివర్సిటీ తన కార్యాలయానికి కూతుర్ని తీసుకెళ్లాడు. అక్కడ సర్జికల్ బ్లేడ్‌తో ఆమె గొంతు కోసి చంపాడు. అనంతరం అదే బ్లేడ్‌తో తన గొంతుకోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, భర్త సందీప్, కుమార్తె ఇంటికి తిరిగి రాక పోవడంతో భార్య ఆందోళన చెందింది. యూనివర్సిటీకి వెళ్లి చూడగా వెటర్నరీ సర్జరీ, రేడియోలజీ విభాగం బయట సందీప్ స్కూటర్ కనిపించింది. అక్కడ గేటు మూసిఉండడంతో సెక్యూరిటీ గార్డును పిలిచింది. ఆఫీస్ గదిలోకి వెళ్లి చూడగా భర్త సందీప్, కుమార్తె రక్తం మడు గుల్లో మరణించి ఉన్నారు. దీంతో షాకైన భార్య పోలీసులకు సమాచారం ఇచ్చింది. మరోవైపు ప్రొఫెసర్ సందీప్ డిప్రెషన్‌లో ఉన్నట్లు సహో ద్యోగులు చెప్పారని పోలీసులు తెలిపారు. డాక్టర్ తో మాట్లాడి ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకుంటామని అన్నారు. ఫోరెన్సిక్ బృం దాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. తండ్రి కుమార్తెల మృత దేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈసం ఘ టనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పద్మశాలీ కల్యాణ మంటప నిర్మాణానికి నా వంతు కృషి చేస్తా

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో మార్చి 11, ప్రభాతవార్త**

పద్మశాలీ కల్యాణ మండపం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ ( రుడా) రౌతు సూర్యప్రకాశరావు హామీ ఇచ్చారు. సోమవారం 45 వ డివిజన్ ఆర్ అండ్ బి స్థలంలో 725 గజాల విస్తీర్ణంలో నిర్మాణం కానున్న పద్మ శాలి కల్యాణ మండపం నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చేనేతలుగా ప్రసిద్ధి చెందిన పద్మశాలీ సంఘీయులు నిరంతర శ్రమతో ఎదిగారని తెలిపారు.తొలుత ఎంపీ మార్గాని భరత్ రామ్ పద్మశాలీ కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం వైకాపా ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మార్గాని నాగేశ్వరరావు పాల్గొని పద్మశాలి సంఘీయుల అభివృద్ధి కి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షురాలు జామి శెట్టి గాంధీ, అధ్యక్షుడు ఎర్ర మోతు ధర్మ రాజు, కార్యదర్శి ఇమంది కన్నా రావు ,సంయుక్త కార్యదర్శి నీలం గణపతి, సప్పా దుర్గా ప్రసాద్, ఆమంచి ఆంజనేయ గురు స్వామి, చక్రధర్ ఆసుపత్రి ఎండీ మోటూరి చక్రధర్, కాకినాడ శాఖ అధ్యక్షులు పసగడుగుల సత్యనారాయణ,



## జిల్లా స్థాయి స్పందన లో 152 అర్జీలు స్వీకరణ

### కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో మార్చి 11, ప్రభాతవార్త**

సోమవారము కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి 152 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తో కలిసి స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అర్జీలను సంబందించి మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత సమయం లో పరిష్కారము చెయ్యాలని ఆదేశించారు. ఈరోజు స్వీకరించిన నిర్వహించిన అర్జీలని తక్షణం పరిష్కారం చెయ్యాలని స్పష్టం చేశారు.నిడదవొలు కి చెందిన తిరుగూడెం కి చెందిన కృష్ణ వికలాంగ సంఘం కి చెందిన ఐదు గురు సభ్యులు కుటీర పరిశ్రమ కోసం బ్యాంకు రుణం మంజూరుకై అర్జీ అందచేశారు. బ్యాంకు ఋణం మంజూరు కై చర్యలు తీసుకోవాలని ఎల్ డి ఎం కి సూచనలు చేశారు.రాజానగరం మండలము కానవరం కి చెందిన కాజులూరి వర్షిత అంత్యోదయ రేషన్ కార్డు కోసం అర్జీ ఇవ్వడం జరిగింది. దేవర పల్లి మండలము కి చెందిన దుద్దుకూరు కి చెందిన వార చంద్ర రావు పెన్షన్ కొరకు అర్జీ ఇవ్వడం జరిగింది.ద్వారకా తిరుమల కి చెందిన గద్దె సత్యవతి.. తన ఆస్తిని పెద్ద కుమారుడు, కుమార్తె తనకు తెలియకుండా, వేరే వారికి అమ్మేసారనీ , ప్రస్తుతం చిన్న కుమార్తె వద్ద ఉన్నానని తగిన న్యాయం జరిగేలా చూడాలని అర్జీ అందచేశారు. సబ్ కలెక్టర్ కొవ్వూరు వారినీ విచారణ జరిపి నివేదిక అందజేయ్యాలని కలక్టర్ సూచనలు చేశారు.



## మహిళలకు మెడికవర్ హాస్పిటల్ సేవలు అభినందనీయం

### : పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక

**కాకినాడ రూరల్, మార్చి 11( ప్రభాత వార్త):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అచ్చంపేట జంక్షన్ సమీపంలో మెడికవర్ హాస్పిటల్స్ మహిళ లకు అందిస్తున్న సేవలు అభినంద నీయం అని పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి అన్నారు. “ఆరోగ్య మహిళలు ఆరోగ్యకరమైన కుటుంబం” లక్ష్యంతో మహిళలకు తక్కువ ఫీజుతో టెస్టులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన హెల్త్ ప్యాకేజీని ఆమె క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమ్మలమడక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఎలాగైతే ఇస్తుందో, అదే విధంగా మెడికవర్ హాస్పిటల్ మహిళలకు ప్రత్యేక హెల్త్ ప్యాకేజీని అందించడం హర్షనీయమన్నారు. మారుమూల ప్రాంత ప్రజలు ఆరోగ్యపరమైన ఇబ్బందులతో జీవిస్తూ తగిన వైద్యం పొందేందుకు అవసరమైన ఆర్థిక పరిస్థితులు లేని కారణంగా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారికి ఇదొక వరమన్నారు. తక్కువ ప్యాకేజీతో 4 వేలకే 21రకాల మెడికల్ టెస్ట్ లతో పాటు కాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు అందిస్తున్నారని, మహిళల ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రత్యేక ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత...

### మంత్రి విశ్వరూప్

**అమలాపురం/ఉప్పలగుప్తం, మార్చి11,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి నిధులు కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిధిలో పలు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.తొలుత కూనవరం గ్రామంలో నరేగా నిధులైన రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.తదుపరి గోపవరం గ్రామంలో నరేగా నిధులైన రూ 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. చల్లపల్లి సచివాలయం మూడు నందు గడపగడపకు మన ప్రభుత్వం నిధులైన రూ.40 లక్షలతో నిర్మించనున్న మూడు సీసీ రోడ్లకు శంకుస్థాపన శిలాఫలకాలు ఆవిష్క రించి భూమిపూజ నిర్వ హించారు. అదేవిధంగా చల్లపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాలు సీసీ రోడ్లకు శంకుస్థాపన, భూమి పూజలు నిర్వహించారు. సిఎస్ఆర్ వేదాంత నిధులైన రూ 26 లక్షలతో చల్లపల్లి కుసుమ వారి పేట ఓహెచ్ ఎస్ఆర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన,భూమి పూజ నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులైన రూ.40 లక్షలతో చల్లపల్లి సచివాలయం 1సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అదేవిధంగా సచివాలయం రెండు నందు గడపగడపకు మన ప్రభు త్వం నిధులైన రూ 40 లక్షలతో వాసాల తిప్ప నందు సిసి రోడ్లు కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ నిర్వహించారు. సి ఎస్ ఆర్ వేదాంత నిధులైన రూ 95 లక్షలు అంచనా వ్యయంతో వేసిన పైపులైను మంత్రి ప్రారంభించారు. స్థానిక బాలయోగి ఘాటు నందు నవర త్నాలు పేదలందరికీ ఇళ్లు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులను పంపిణీ చేశారు.పురపాలక సంఘ పరిధిలోని సాయమ్మ పేట నందు సిఎస్ఆర్ నిధులను రూ.8 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి గెద్దం సంపద రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బి మేరీ కుమారి,దంగేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి న్యాయం చేయాలి.

**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

గత నెల 26 వ తేదీన విశాఖ జిల్లా మధురవాడకు చెందిన పోతిన సాయి విజయ పవన్ కళ్యాణ్ ( 24) హత్య జరిగిన సంఘటన పై గండేపల్లి ఫోటోగ్రాఫర్ల యూనియన్ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎన్ రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు ఐక్యత వర్ధిల్లాలని మృతి చెందిన సాయి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రాంబాబు, పి. సూరిబాబు, బి. కోటేశ్వరరావు, కడియాల సత్యనారాయణ, పల్లి సత్తిబాబు, దాసరి ధన కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.




## టిడిపి తోనే జనరంజక పథకాలు అమలు

### యనమల నాగేశ్వరరావు

### ఏవి నగరంలో శంఖారావం కిట్లు పంపిణీ

**తొండంగి /శంఖవరం మార్చి 11 ప్రభాతవార్త**

తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రజలకు జనరంజక పథకాలను అమలు చేయగలరని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీ ల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలంతా సహకరించాలని యనమల నాగేశ్వరరావు కోరారు. తొండింగి మండలంలోని ఏవీ నగరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యనమల దివ్య ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయని, దీంతోనే ప్రజలు విశేషంగా పార్టీలో చేరడం జరుగుతుందని, ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ నినాదంతో తెలుగుదేశం జనసేన పార్టీ లు అధికారంలోకి వస్తే అమలు చేయబోయే . టిడిపి జనసేన. ప్రవేశపెట్టిన మేనిఫెస్టివల్. బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటింటికి వెళ్లి యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు. లేదా నెలకు రూ. 3.000నిరుద్యోగ భృతి స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ..15.000, ప్రతి రైతుకు ఏటారూ..20.000ఆర్థిక, సాయం ప్రతి ఇంటికి ఉచితంగ ఏడాదికి 3. గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు రూ..1500,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 50. సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి. రూ.4000. పింఛన్ అందించడం జరుగుతుందని కావున తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం శంఖారావం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యనమల కృష్ణ , కొయ్య కేశవ యనమల సత్యనారాయణ కొయ్య సూరిబాబు పేర్ల సత్యనారాయణ మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**అనపర్తి, మార్చి 11, ప్రభాతవార్త :**

ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను భేఖాతరు చేస్తూ రంగంపేట మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరుతో ఈ విషయాన్నీ ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకువెళతామని టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. అనపర్తి మండలం రామవరంలో అనపర్తి నియోజకవర్గ టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల సమీపిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ వాలంటీర్లు కానీ, ఇతర సచివాలయ ఉద్యోగులు కానీ, ఉద్యోగులు కానీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ను , ఎన్నికల సంబంధించి రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమంలో పాల్గొనరాదని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారని కానీ అనపర్తి నియోజకవర్గంలో నిబంధనలు కానీ, నియమవళిని కానీ యద్దేచ్ఛగా ఉల్లంశీ%ఘి%శీ%చడం జరుగు తుందన్నారు. అనపర్తి మండలం కొప్పవరంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి అయన సతీమణి ఆదిలక్ష్మి సాక్షాత్తు వాలంటీర్లకు చీరలు పంచిపెడుతూ వారికి వేరే పేరు పెట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అదే విధంగా రంగంపేట మండలం నల్లమిల్లి గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి జరిపిన ఎన్నికల ప్రచారంలో అధికారులు పాల్గొన్నారని అన్నారు. ఈ ప్రచారంలో సచివాలయ ఉద్యోగులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహాలక్ష్మి , ఆశా వర్కర్స్ గొల్లపల్లి సత్యవేణి , గొల్లపల్లి శాంత కుమారి, యానిమేటర్స్ ప్రగడరెడ్డి ఉమాదేవి, పామర్తి తులసి అదే విధంగా తొమ్మిది వాలంటీర్లు కలపి ఈ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, ఇది ఏ విధంగా సమర్థనీయమో అధికారులు ఆలోచన చేయాలన్నారు. ముఖ్యంగా దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లడం జరుగుతుందని, ఎన్నికల నియమాళికి విరుద్ధంగా ఎవరైతే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారో, అధికారులను ఆ కార్యక్రమం భాగస్వాములు చేస్తు ఉన్నారో వారిపై కూడా చర్యలు తీసుకోమని ఎలక్షన్ కమిషన్ కోరడం జరుగుతుందని తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని వారిని ఉద్యోగం నుండి తొలగించాలని, అదే విధంగా ఇంజనీర్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆశ వర్కర్లులతో ప్రచారం నిర్వహిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ను కోరారు.



# ఉమా రామలింగేశ్వర స్వామి రూ 10 లక్షల విరాళం

-వైసీపీ కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ చలమల శెట్టి సునీల్

**సామర్లకోట/గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

సామర్లకోట మండలం వేట్లపాలెం ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమానికి పెద్దాపురం వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు తో కలిసి కాకినాడ పార్లమెంటు వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి చలమల శెట్టి సునీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ స్వాగతం పలికారు.అనంతరం కమిటీ సభ్యులు వైసిపి నాయకులు శాలువతో సత్కరించి శివుడి గర్భగుడిలో ప్రత్యేకమైన పూజలు జరిపించారు. దేవాలయ అభివృద్ధి పనుల కోసం వైసిపి కాకినాడ పార్లమెంటు ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వారికి వడ్డించి భక్తులతో కలిసి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వైసీపీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు



# గోకవరంలో ప్రకృతి వ్యవసాయం స్టాళ్లు ఏర్పట్లు ప్రతి వారం

**గోకవరం మర్చి 11 ప్రభుత వార్త**

గోకవరం మండల ఆఫీస్ వద్ద సోమవారం పకృతి వ్యవసాయ ఉత్పత్తులు స్టాళ్లను 30 వారాలు ఏర్పాటు చేస్తున్నామని . మండల ఇన్చార్జి దేవి అన్నారు. దేవి మాట్లాడుతూ. ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటలు పండించవచ్చని ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందని అన్నారు వీటితో పాటు కరివేపాకు పొడి మునగాకు పొడి కూరగాయలు సంబంధించిన అన్ని రకాల పచ్చడ్లు తయారుచేసి అమ్మటం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయాన్ని పాటించాలని మంచి దిగుబడులను పొందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గోకవరం మార్కెట్ యం.టి అబ్బులు ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి దేవి ఏపీ సీఎం అఫ్ సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం ఎస్సీ రైతులకు కార్పొరేషన్ ద్వారా 200 లీటర్ల పేట్టే డ్రమ్ములు పంపిణీ

**గోకవరం మర్చి 11ప్రభాత వార్త**

గోకవరం మండలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ ఫార్మర్స్ కు 147 మంది రైతులకు 200 లీటర్లు పెట్టే డ్రమ్ము ఒకటి 100 లీటర్ల డ్రమ్ము ఒకటి ఇవ్వడం జరిగింది మండల ఇన్చార్జి దేవి అన్నారు. మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పురుగులు తెగుళ్ల కొరకు కషాయాలు తయారు చేయుట కొరకు ఈ డ్రమ్ములు ఎంతగానో ఉపయోగపడతాయి ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతం జీవామృతం తయారు చేయాలంటే ఈ డ్రమ్ములు తప్పనిసరి ఎందుకంటే ద్రవ జీవామృతం తయారు చేయాలంటే రెండు రోజులు తయారైన జీవమృతాన్ని మురగబెట్టాలి తరువాత ఉపయోగించుకోవాలి.అలాగే కసాయాలు,ద్రావణాలు తయారీ మరియు పిచకారీ కి డ్రమ్ములు అవసరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ప్రతి ఒక్కరు కూడా ఈ డ్రమ్ములు ను ఉపయోగించుకుని కావలసినప్పుడు తయారైన ఈ జీవామృతం, కశయాలు,ద్రావణాలు పిచకారి చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తూర్పుగోదావరి జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం తాతారావు ,మరియు అడిషనల్ డీపీఎం మహబూబ్ వలీ వివరించడం జరిగింది గోకవరం మండలం ప్రకృతి వ్యవసాయ భాగంలో పనిచేస్తున్న ఎల్. దేవి అబ్బులు యూనిట్ ఇన్ చార్జీలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై

- ఉమ్మిడి వెంకటరావు.

వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా .

**ప్రత్తిపాడు మార్చి 11**

పలు రకాల వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కోఆర్డినేటర్,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెంబర్ ఉమ్మిడి వెంకటరావు మీడియాకి తెలిపారు.తన రాజీనామాని వెంటనే ఆమోదించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ఏపీసిసి సభ్యురాలు షర్మిల,కాకినాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుకోటి పాండురంగారావు,సిడబ్ల్యుసి మెంబెర్ పల్లంరాజులని కోరారు.ఇప్పటివరకు పార్టీలో సముచిత స్థానం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి నిర్ణయాన్ని త్వరలో తెలియజేస్తానని తెలిపారు.



# మహిళల ఆర్థికాభివృద్దే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం..

## ఎమ్మెల్యే చిట్టిబాబు, వైసిపి ఇన్చార్జి వేణుగోపాలరావు..

**అంబాజీపేట,మార్చి 11, ప్రభాతవార్త..**

మహిళల ఆర్థికాభివృద్దే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,ఉమ్మడి తూర్పు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి విప్పర్తి వేణుగోపాలరావులు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్దఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నాల్గవ విడత వైఎస్సార్ చేయూత పథకంనిధుల మంజూరు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు ఇన్చార్జివేణు గోపాలరావులు మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పతకంలోభాగంగా ప్రభుత్వం 45-60 ఏళ్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ మహిళలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.18,750లు చొప్పున నాలుగేళ్లకు రూ.75లు అందించామన్నారు. మండలానికి సంబంధించి 4వ విడతలో రూ.4,129 మందికి సంబంధించి 7.74 కోట్లు మంజూరయ్యాయన్నారు. అర్హులైన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారత, మహిళల స్వయం ఉపాధికివైఎస్సార్ చేయూత పథకం భరోసాగా నిలుస్తోందన్నారు. చేయూత ద్వారా చిన్నపాటి వ్యాపారాలు నిర్వహిస్తూ లాభాలు ఆర్జించాలని మహిళలకు సూచించారు.అనంతరం లబ్దిదారులకు మెగా చెక్కును అందజేశారు.ఈకార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో బి.మమత,రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ పి.కె.రావు,జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీలు నేతల నాగరాజు, సూదాబత్తుల లక్ష్మీభార్గవి,సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, నందుల ఆదినారాయణ, బొంతు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపునాగరాజు, చిరతపూడి సర్పంచి కోట బేబీ రాణి, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ ఎం.ఎం.శెట్టి, ఎంపీటీసీలు మట్టా పార్వతి, వడలి కృష్ణమూర్తి, పబ్బినీడి రాంబాబు, నెల్లి ఏడుకొండలు, వెలుగు ఏపీఎం ఆర్. గంగాధర్, వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్,మట్టపర్తి హరి, నందెపు సూరిబాబు,కడలి సత్యనారాయణ,బొర్రా రమేష్, రాయుడి కృష్ణ మహేష్, పితాని వీరస్వామి, డ్వాక్రా యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రచార వేదికగా చేయూత సభ :**




**సభ నుండి వెళ్ళిపోతున్న మహిళలను ఆపేందుకు యానిమేటర్ల పాట్లు..**

డాక్టర్ వైయస్సార్ 4వ విడత చేయూత కార్యక్రమం ఎన్నికల ప్రచార వేదికను మరిపించింది. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన చెక్కు పంపిణీ కార్యక్రమంను ఎన్నికల ప్రచార వేదికగా వినియోగించుకున్నారు. సోమవారం మధ్యాహ్న మూడు గంటలకు సభ ప్రారంభమవుతుందని తెలపడంతో ముందుగానే సభా ప్రాంగణంనకు మహిళలు చేరుకున్నారు. ప్రజాప్రతినిధులు ఆలస్యంగా రావడం, సభలో సుదీర్ఘ ప్రసంగాలకు విసుగు చెంది వెళ్లిపోతున్న మహిళలను అడ్డుకునేందుకు డ్వాక్రా యానిమేటర్లు, డ్వాక్రా కార్యాలయ సిబ్బంది ప్రధాన గేటు వద్ద కాపలాకాసారు. ఈ సభలో నియోజవర్గ ఇన్చార్జి విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ వైసీపీ అధిష్టానం పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను నియమించిందని, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, అమలాపురం పార్లమెంటు అభ్యర్థిగా రాపాక వరప్రసాదరావులను గెలిపించేందుకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై గుద్దాలని కోరారు.

# ఆదిత్య లో ఏ పి ఎస్ ఎస్ డి సి వర్క్ షాప్

**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధ్వర్యంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్ అనే అంశంపై విద్యార్థుల అభివృద్ధి శిక్షణా కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆరు రోజుల పాటు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేసారు.ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి ఎస్ వరప్రసాద్ నిర్వహిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎస్ రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎం వి రాజేష్, వర్క్ షాప్ కోఆర్డినేటర్ ఎం రాజబాబు అన్నారు.



# టీచర్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తా

-మురారి ఉప సర్పంచ్ జాస్తవసంత్

**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్ది భావి భారత పౌరులుగా తయారు చేసే ఉపాధ్యాయులకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానని మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ అన్నారు. మురారి హైస్కూల్లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వసంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాయక్ మండల యుటిఎఫ్ శాఖ వసంత్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.



# ప్రతీ ఉద్యోగి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

## -జిజియూలో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభం

## -చైతన్య సంస్థల ఛైర్మన్చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 11 (ప్రభాతవార్త):**

తమ విద్యా సంస్థలలో పనిచేసే ప్రతీ ఉద్యోగి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జి జి యు)లో మెడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైతన్య సంస్థల చైర్మన్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కె వి వి సత్యనారాయణ రాజు చైతన్య రాజు సోమవారం ప్రారంభించారు.తూర్పు గోదావరి జిల్లా రాజానగరం గైట్ విద్యాసంస్థ లో ప్రాంగణంలో జి జి యు ప్రో ఛాన్సలర్ లు కె .శశికిరణ్ వర్మ,కే రవి కిరణ్ వర్మ, గైట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె లక్ష్మీ శశివర్మ పాల్గొన్న సమావేశంలో చైతన్య రాజు మాట్లాడుతూ ఆధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మెడ్ యునైటెడ్ ఆసుపత్రి బలం అని చెప్పారు. తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇక్కడ దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జి. జి.యు ఉద్యోగులు, విద్యార్థులు విద్యార్థులతో పాటు ఇతరులు కూడా ఈ ఆసుపత్రి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమలాపురంలోని కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె .రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన ఉద్దేశంగా ఈ యునైటెడ్ ఆసుపత్రిని ప్రారంభించినట్లు చెప్పారు.ఈ ఆసుపత్రిలో టెలి మెడిసిన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చామన్నారు. రోగులు తమ ఆరోగ్య సమస్యలపై అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలను టెలిమెడిసిన్ ద్వారా పొందవచ్చని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని రవికిరణ్ వర్మ ప్రకటించారు. జి. జి .యు.ప్రో ఛాన్స్ లర్ శశికిరణ్ వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎవరైనా అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మేడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైర్మన్ చైతన్య



రాజు జనరల్ వార్డును, శశికిరణ్ వర్మ ఫార్మసీని, రవికిరణ్ వర్మ కన్సల్టేషన్ గదులను, డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ పి ఎం ఎం ఎస్ శర్మ ప్రత్యేక గదులను డైరెక్టర్ టీవీ ప్రసాద్ ప్రారంభించారు. గైట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మీ శశి వర్మ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, ప్రిన్సిపల్స్ డాక్టర్ పి ఎం ఎం ఎస్ శర్మ,డాక్టర్ ఎం వి ఎస్ బాబు, డాక్టర్ పి జి రామానుజం,డాక్టర్ కే వల్లి మాధవి, ఫార్మసీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రన్ డైరెక్టర్లు , డీన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా నరసింహం.. ఎంపీగా సునీల్ ను గెలిపించాలి..

-జగనన్న అభివృద్ధికి చేయూతనివ్వాలి

-మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి కోడలు శ్రీనిధి



**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం ఎమ్మెల్యే గాను, కాకినాడ పార్లమెంట్ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ ను ఎంపీ గాను గెలిపించుకుని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనా అభివృద్ధి చేస్తున్న జగనన్నకు చేయూతనివ్వాలని మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి కోడలు శ్రీనిధి ఇంటింటా ప్రచారంలో కోరారు.సుబ్బయ్య పేట గ్రామ సర్పంచ్ బొబ్బర శివకుమార్,సత్తిబాబు,అప్పారావు, అబ్బాయి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారానికి వాణి,శ్రీనిధి హాజరయ్యారు. జగనన్న ఇంటింటికి లబ్ధి చేకూర్చిన పత్రాలను అందిస్తూ మరోసారి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి - ఎస్పీ రాజశేఖర్న్

**యానాం, మార్చి 11, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ట్రాఫిక్ నిబంధనలను ప్రతీ ఒక్కరూ విధిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని యానాం ఎస్పీ రాజశేఖరన్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా ఆ కళాశాలలో పలు అంశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, మితిమీరిన వేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడి యువకులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. వీటి వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.వేలాయుధం మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు చైతన్యవంతంగా వ్యవహరించి, సాధికారతను,ఆర్థిక స్వావలంబన సాధించడానికి తగిన కృషి చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణపై అందరూ బాధ్యతగా ఉండాలన్నారు. ఈ సదస్సులో ఎన్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ. శేరు నూకరాజు మాట్లాడుతూ పలు అంశాలను వివరించారు.సదస్సు అనంతరం కళాశాల ఎన్.ఎస్.వలంటీర్లు స్వచ్ఛభారత్ నిర్వహించి స్థానిక ఫెర్రీ రోడ్ లోని. జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా పరిపాలనాధికారి ఆర్.మునుస్వామి, ఎస్పీ రాజశేఖరన్ లు వలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్, ఎస్సై మురుగునాదం,శేరు నూకరాజు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలి - ఎంపిపి గుర్రాల జ్యోత్స్న.

**సీతానగరం మార్చి 11 ప్రభాతవార్త.**

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఎంపిపి గుర్రాల జ్యోత్స్న అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గళ్ళ గ్రామంలో సింజెంటా ప్రైవేట్ లిమిటెడ్,మహిళా మార్గదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు క్రీడల్లో, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెంది, వారి హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సింజెంటా ప్రైవేట్ లిమిటెడ్,మహిళా మార్గదర్శి స్వచ్ఛంద సేవా సంస్థలు ఆవిధంగా అవగాహన కల్పించడం మహిళలను బాలికలకు చేయూతను అందించడం అభినందనీయమని అన్నారు. సింజెంటా జోనల్ మేనేజర్ నాయుడు మాట్లాడుతూ తమ కంపెనీ రైతులు, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని మహిళా మార్గదర్శి స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆర్థిక సహాయ సహకారాలను కూడా రైతులకు కల్పిస్తోన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింజేంటా కంపెనీ ఆర్గనైజర్ ఎమ్.సత్తిబాబు, ఎమ్. శీను వాసు, మహిళా మార్గదర్శి సంస్థ సిబ్బంది కోఆర్డినేటర్ మీనా, రమ్య కృష్ణ, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఎఎస్సైల పదోన్నతి సభలో ఎస్పీ రాజశేఖరన్

## పదోన్నతి పొందడం ద్వారా మరింత బాధ్యత పెరిగింది..

**యానం మార్చి 11, ప్రభాత వార్త:**

యానం నియోజకవర్గం యానం సమాజంలో శాంతిభద్రతలు కాపాడటంలో పోలీస్ శాఖ కీలకపాత్ర పోషిస్తోందని ఆవిధంగా కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహిస్తున్న వారికి ఎఎస్సైలుగా పదోన్నతులు పొందడం ద్వారా మరింత బాధ్యత పెరిగిందని యానాం ఎస్పీ రాజశేఖరన్ పేర్కొన్నారు. సోమవారం యానాం పోలీస్ శాఖలో రిజర్వుబెటాలియన్(ఐఆర్మ్)లో కానిస్టేబుల్స్ పనిచేస్తున్న 27 మంది ఎస్సైలు గా పదోన్నతి పొందిన సందర్భంగా ఏర్పాటుచేసిన పదోన్నతి, బ్యాడ్జిల బహుకరణ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎఎస్సైలుగా పదోన్నతి పొందినవారికి బ్యాడ్జు, క్యాప్ తదితరమైనవాటిని ఆయన చేతులమీదుగా అందజేశారు. అనంతరం సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, ఎస్సై జిల్లెళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం.

**మామిడికుదురు.మార్చి11 ప్రభాతవార్త.**

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ఉపవాస దీక్షలు నేటి నుండి ప్రారంభమయ్యాయి.సోమవారం రాత్రి నెలవంక దర్శనమివ్వడంతో ముస్లింలు ఉపవాస దీక్షలు ప్రారంభించారు.కఠోర నియమ నిష్ఠ లతో 30 రోజుల పాటు ఈ ఉపవాస దీక్షలు చేస్తారు. తెల్లవారుజామున 4.30 గం.లకు సహెరి తో దీక్ష చేపట్టి రాత్రి 6.30 గం.లకు ఇఫ్తార్ తో దీక్షను విరమిస్తారు.ప్రతీరోజూ రాత్రి మసీదుల్లో ఖురాన్ పఠనం చేస్తారు.రంజాన్ మాసంలో ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించడంతో ఈ నెలకు మరింత ప్రాముఖ్యత చేకూరింది. ఈసందర్భాన్ని పురస్కరించుకుని మామిడికుదురు మండలం లోని మొగలికుదురు, నగరం,మామిడి కుదురు,పెదపట్నం, కొమరాడ,మగటపల్లి గ్రామాల్లో ఉన్న ఏడు మసీదులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.మసీదులకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు.



# పవన్ కళ్యాణ్ వెంటే మేమంతా

## -ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ

**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గం లో అసెంబ్లీ స్థానానికి జనసేన టిడిపి పొత్తులో భాగంగా టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు అధిష్టానం ఆదేశాల మేరకు మద్దతు చేయడం జరుగుతుందని గెలుపుకు అన్ని విధాల కృషి చేస్తామని జనసైనికులు తెలిపారు.గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో శుభప్రద్ కళ్యాణ మండపం లో మల్లేపల్లి జనసేన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల జనసేన ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ మాట్లాడుతూ జగ్గంపేటలో ఇప్పటివరకు జనసేన తరపున నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న పాఠం శెట్టి సూర్యచంద్ర స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండటంతో జనసైనికు లందరూ జ్యోతుల నెహ్రూకి అండగా ఉండి అఖండ మెజార్టీతో గెలిపించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో మా అధినాయకుడు పవన్ కళ్యాణ్ మాటే మాకు శిరోధార్యంగా ఉంటుందని, జన సైనికులు ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కార్యదర్శి బలిరెడ్డి గణేష్ ,వెలిది చిన్నోడు,బత్తుల వెంకటరమణ,పితాని వీరబాబు,బత్తుల కాపు, రామకుర్తి సత్యనారాయణ, తెమ్మనబోయిన రాజు, కంచర్ల సుబ్రహ్మణ్యం , పోతుల లోవరాజు, మల్లేపల్లి జనసైనికులు పాల్గొన్నారు.



# ఆదిత్య లో కృత్రిమ మేధ పై సదస్సు

**గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో సి.ఎస్.ఇ - ఎఐ ఎంఎల్ విభాగంలో రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ సారధ్యంలో ది అర్ట్ అఫ్ జనరేటివ్ ఎఐ అనే అంశంపై విద్యార్థుల అభివృద్ధి శిక్షణా కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం అయిదు రోజుల పాటు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ లో విశేష సేవలు అందిస్తున్న ఎల్ వెంకట శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఇ - ఎఐ ఎంఎల్ విభాగంలోని ద్వితీయ సవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అని డీన్ అకాడమిక్స్ డాక్టర్ పుల్లెల రవికుమార్, విభాగాధిపతి డాక్టర్ బి. కిరణ్ కుమార్, వర్క్ షాప్ కోఆర్డినేటర్ కె. సత్యనారాయణ అన్నారు.




# వైభవంగా వడ్డేర కాలనీ హర్చ్ ప్రారంభోత్సవం...

## పాల్గొన్న మంత్రి విశ్వరూప్

**అమలాపురం టౌన్, మార్చి 11 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణంలో రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ సోమవారం వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు. పట్టణంలో 25వ వార్డు కౌన్సిలర్ దొంగా నాగ సుధారాణీ చిన్నా అధ్యక్షతన వడేర కాలనీ ముఖద్వారం 5 లక్షలతో నిర్మించిన హర్చ్ ను మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవం లో వడేర కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసిన సందడి పట్టణమంతా మార్మోగింది. మంత్రి విశ్వరూప్ విమాన వేగంతో 15,16,17,27 వార్డులలో సిసి రోడ్లను ప్రారంభించారు, అలాగే 9,29 వార్డుల్లో అంభేడ్కర్ కమ్యునీటి భవనాలను ప్రారంభించారు. అనంతరం 30 వ వార్డులో వాటర్ పైప్ లైను ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి కౌన్సిలర్లు కొల్లాటి దుర్గాబాయ్,వాసర్ల లక్ష్మీ, దొమ్మేటి రాము, గొవ్వాల రాజేష్, చిట్టూరి పెదబాబు, మట్టపర్తి నాగేంద్ర, గోవిందు, రామకృష్ణ, యనమదల పద్మ, కట్టోజు దాసు, మున్సిపల్ కమీషనర్ ఎస్,మనోహర్, డిఈ సతీష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వడ్డేర కాలనీ సంఘం పెద్దలు వేముల చిన్నా, వేముల అంజనేయులు, వేముల చిన్న వెంకటేశ్వరులు, వేముల బుల్లియ్య, చంద్రగిరి పైడిరాజు, గుంజే అంకాలు, వల్లెపు శ్రీను, గుంజే బసవయ్య, శివరాత్రి ఏడుకొండలు, వల్లెపు కోటయ్య, వేముల అంజి, వడేర యూత్ వేముల రామ కృష్ణ, బత్తుల దుర్గరాజు, చేపూరి బుధయ్య, వేముల షోలోమన్ రాజు,గుంజే సత్తిబాబు, చంద్రగిరి ఏసు, తమ్మిశెట్టి రాము, వేముల దుర్గ గణేష్, వల్లెపు వెంకటేష్,గువ్వ శ్రీను, బండి గుంజే సుబ్బరాజు, కూరకుల ఏసు తదితరులు పాల్గొన్నారు.



# అరకొర నిర్మాణాలు.. ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు..

## పుల్లేటికుర్రులో నిరసన చేపట్టిన పంచాయతీ పాలకవర్గం..

**అంబాజీపేట,మార్చి 11, ప్రభాతవార్త..**

పూర్తికాని నిర్మాణాలు,మౌలిక వసతుల లేమితో ఉన్న భవనాలను ప్రారంభోత్సవం చేయడం ఎందుకని,అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాతే ప్రారంభోత్సవం చేయాలని పుల్లేటికుర్రు పంచాయతీ పాలకవర్గం నిరసన వ్యక్తం చేసింది. మండలంలోని పుల్లేటికుర్రులో రూ.61.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే,సచివాలయ భవానలను ప్రారంభించేందుకు పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సోమవారం విచ్చేశారు. భవనాలను ప్రారంభించేముందు సర్పంచి జల్లి బాలరాజు ఆధ్వర్యంలో నూతన భవనాలలో మౌలిక సదుపాయాలు కల్పించలేని విషయాన్ని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ భవనాలలో అన్ని సదుపాయాలు కల్పించిన తర్వాతే ప్రారంభోత్సవం చేయాలని ఎమ్మెల్యే చిట్టి బాబుకు వివరిస్తుండగా, సర్పంచ్ బాలరాజు చెప్పే సమస్యను ఏమాత్రం పట్టించుకోని ఎమ్మెల్యే చిట్టిబాబు భవనాలను ప్రారంభించేశారు.దీంతో సర్పంచ్ బాలరాజు తన పాలకవర్గ సభ్యులతో అక్కడే ఉన్న రహదారిపై బైఠాయించారు. గ్రామ ప్రథమ పౌరుడికి ఏమాత్రం విలువ లేదని నిరసించారు.ఏ విధమైన మౌలిక వసతులు సమకూర్చకుండా భవనాలను ఎలా ప్రారంభిస్తారని, తమ పంచాయతీ కార్యాల యంలో ఉన్న సచివాలయ కార్యాలయమును రేపటి నుండే నూతన భవనాలలోకి మార్చుకోవాలని సూచిస్తామన్నారు. విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో విధులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఎన్నికల సమీపిస్తున్న తొందరలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న భవనాలను ప్రారంభించడం ఏమాత్రం సమంజసం కాదని సర్పంచ్ బాలరాజు అన్నారు.అనంతరం మొసలపల్లి, గంగలకుర్రు, మాచవరం 2,3 గ్రామాల్లోసర్పంచ్లు కాండ్రేగుల శ్రీనివాసరావు, నాగాబత్తుల శాంతకుమారిల అధ్యక్షతన నూతనంగా నిర్మించిన సచివాలయ నూతన భవన నిర్మాణాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబుమాట్లాడుతూ మొసలపల్లిలో రూ.40 లక్షలతోను, గంగలకుర్రులోరూ.40 లక్షలు, మాచవరం 2, 3 సచివాలయాలను రూ. 65 లక్షలతో గ్రామసచివాలయ భవనాలను నిర్మించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ సీఎం వైఎస్. జగన్మోహన్రెడ్డి అన్నివర్గాల సంక్షేమాన్ని కోరుతూ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటివెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి,పేరి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు దొమ్మేటి సత్యమోహన్,నందుల ఆదినారాయణ, ఎంపీటీసీలు నెల్లి ఏడుకొండలు, మట్టా పార్వతి, వడలి కృష్ణమూర్తి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, దొమ్మేటి నాగన్న, నీతిపూడివెంకటరమణ, బొక్కా సత్యనారాయణ, గోగి శ్రీరామ మూర్తి, పితాని కాళి,రాయుడు కృష్ణ మహేష్, బొర్రా రమేష్ దితరులు పాల్గొన్నారు.



# జన సైనికుల వద్దకు జ్యోతుల నెహ్రూ

## -జనసేన, టిడిపి కార్యకర్తలు ఆత్మీయ కలయిక -రెండు రోజులు ప్రతి గ్రామం పర్యటన

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 11 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గం టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రెండు రోజులపాటు జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులను ప్రత్యక్షంగా కలిసేందుకు కార్యాచరణ తెలియజేశారు.13వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు మామిడాడ గ్రామంలో ప్రారంభించి నరేంద్ర పట్నం,భావారం, కాండ్రేగుల,గొల్లలగుంట, సగరు పేట, గుర్రంపాలెం, మర్రిపాక, రామవరం గ్రామాల్లో టిడిపి, జనసేన నాయకులు ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు గండేపల్లి మండల జడ్పిటిసి పరిమి వెంకట లక్ష్మీ మంగతాయారు బాబు వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిక 14వ తేదీ గురువారం జగ్గంపేట టౌన్, సీతానగరం కాట్రావులపల్లి, జే కొత్తూరు, సీతారాంపురం, రాజపూడి,మన్యం వారి పాలెం, గోవిందపురం వెంగయమ్మపురం, మల్లి సాల గ్రామంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ఆత్మీయ కలక నిర్వహిస్తున్నామని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం ఉంటుందని నెహ్రూ తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# విద్యుత్ ఛార్జీలు పెరగవు

## : ఎపి ఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి



విద్యుత్తు టారిఫ్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు వినియోగదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది.కరెంటు చార్జీలు పెంచేదిలేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు పెరుగుతాయనే ఆందోళన అవసరం లేదని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులపై అదనపు భారం పెరగకుండా కొత్త టారిఫ్‌ను రూపొందించడం జరిగిందని వివరించారు.విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ,. రైతు శిక్షణా కేంద్ర సభా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్తు టారిఫ్‌ను జస్టిస్ నాగార్జున రెడ్డి ఆవిష్కరించారు.చట్టప్రకారం టారిఫ్ రూపకల్పన జరిగిందన్నారు.ఇంధన ధల అంచనాలకు,వాస్తవికతకు తేడా ఉంటుందన్నారు.అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార్షిక ఆదాయం అవసరాల నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.56,573.03 కోట్లకు ప్రతిపాదనలు పంపగా రూ.56,501.81 కోట్లకు కమిషన్ ఆమోదం తెలిపిందన్నారు. వార్షిక ఆదాయం అంతరం నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.13,624,67కోట్లు ప్రతిపాదించగా రూ.15,299.18కోట్లకు కమీషన్ ఆమోదించిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ మూడు డిస్కమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13,589,18కోట్లు సబ్సిడీ3 ఇవ్వ నుం దన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవ త్స రం రూ.3, 45 3. 96 కోట్లు ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుందన్నారు. రైల్వే ట్రాక్షన్‌కు మినహా మరే ఇతర వర్గానికి చార్జీల పెంపు లేదన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.10,1355.22 కోట్లు రాయితీ పోలిస్తే వచ్చే ఆర్థిక సంవత్సరం మొత్తం 13,598.18 కోట్లు రాయితీ భారాన్ని భరించేందుకుఉ రాష్ట్ర ప్రభుత్వం ముందుకుఉ రావడంతో తద్వారా పంపిణీ సంస్దల ఆదాయలోటును పూడ్చుకోవడానికి, వినియోగదారులపై చార్జీలను పెంచాల్సిన అవసరాన్ని నివారించడంలో ప్రభుత్వం ఎంతగానో సహకరించిందన్నారు.

# రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో 1,134 కి.మీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం : ప్రధాని నరేంద్రమోడీ

## - వర్చువల్‌గా ఎపిలోని 35 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని



ఎపిలో వర్చువల్‌గా ఏపీలోని 35 జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న ప్రధాని మోడీ

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో 1,134 కి.మీటర్ల పొడవైన జాతీయ రహదారులను నిర్మిస్తున్నారు.35 ప్రాజెక్టులుగా వీటి నిర్మాణం చేపడుతున్నారు. ఈ రోడ్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించారు.వీటన్నింటిని ప్రధాని మోడీ హర్యానాలోని గురుగ్రామ్ నుంచి ప్రారంభించారు.ఏపీలో ప్రారంభించిన జాతీయరహదారుల ప్రాజెక్టులతో పాటు ఆయన రూ.1లక్ష కోట్లుకుపైగా వ్యయంతో 114 జాతీయ రహదారి ప్రాజెక్టులు ప్రారంభించారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో జాతీయ రోడ్డు రవాణ ,జాతీయ రహదారి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన జాతీయ రహదారుల నిర్మాణ సమీక్ష సమావేశంలో జాతీయ రహదారుల సంస్ద అధికారులు ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రధానికి వివరణాత్మకం తెలిపారు.ఆయన మాట్లాడుతూ దేశ,రాష్ట్ర ఆర్థిక పెరుగుదలకి.సమగ్రాభివృద్ధికి జాతీయ రహదారులు దోహదపడతాయన్నారు. విజయవాడ ఈస్ట్‌బైపాస్., బోగాపురం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం వల్ల భారీ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రధానంగా ప్రయాణీకుల భద్రతతో పాటు సురక్షిత.వేగవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తున్నామన్నారు.తద్వారా ట్రాఫిక్ తగ్గడమేగాక సమయం,డబ్బు ఆదా అయి ప్రయాణం సులభతరం అవుతుందని పేర్కొన్నారుఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా నేడు ప్రారంభించిన ప్రాజెక్టుల్లో 30శాతం ఏపీకి చెందినవే,.ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేలోని హరియాణా సెక్షన్(ఢిల్లీ- గూర్‌గ్రామ్), ఏపీ దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారులను జాతికి ప్రధాని మోడీ అంకితం చేసారు. .2047 నాటికి వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ప్రపంచవ్యాప్తంగా 3వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలన్నదే తమ లక్ష్యమన్నారు.ఎంపీ సీఎం రమేష్. ఎంపీ వల్లభనేని శౌరి.కెఆర్ రామకృష్ణరాజు,మాజీ ఎంపీ డి.పురందేశ్వరి, రాష్ట్రరోడ్లు,.భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న,ఎన్‌హెచ్ఏఆర్ రీజినల్ ఆఫీసర్లు రాకేష్‌కుమార్,ఆర్అండ్‌హబి చీఫ్ ఇంజినీరింగ్ వి.రామచంద్ర, డిప్యూటీ జనరల్ మేనేజర్ నీరజ్‌గుప్తా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వీరంతా కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసారు.

# పారిశ్రామిక ఉపాధి దిక్సూచిగా ఎపి

## - విశాఖ రాజధాని ఏర్పాటుతో మారనున్న రాష్ట్ర ముఖచిత్రం




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 11,ప్రభాతవార్త:** రానున్న ఐదేళ్ళలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక,ఉపాధి రంగాలకు దిక్సూచిగా నిలుస్తుందని ఏఎన్‌యు ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన ఫ్రర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో సోమవారం వాయిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే అంశంపై పరిశ్రమలు,ఉపాధి కల్పించే అధికారులకు అవగాహన సదస్సును విశ్వవిద్యాలయంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ పారిశ్రామిక రాజధానిగా దినదినాభివృద్ధి చెందుతుందని,మరో ఐదేళ్ళలో రాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందనా న్నరు.ఎల క్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్,ఐటి ఇండస్ట్రీ అభివృద్ధి జరుగుతుందని వివరించారు.ఏపి ఎన్ఆర్‌టి చైర్మన్ ఎస్.వెంకట్ మేడపాటి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాదీవెన,వసతి దీవెన,విదేశీ విద్యాదీవెన,ఏపి ఎ న్నార్టీ ద్వారా ఉచితంగా జిఆర్ఈ,టోఫెల్,ఐఈఎల్టీఎస్ కోచింగ్‌లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన్ఫరే మషన్ టెక్నాలజీ అకాడమి సీఈవో డాక టర్ డివి రామకోటిరెడ్డి మాటా ్లడుతూ మరో ఐదేళ్ళలో పారిశ్రామిక రాజధానిగా ఏపి గుర్తింపు పొందుతుందన్నారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్మోహనరెడ్డి విప్లవాత్మకమైన మారు ్పలు తీసుకొచ్చారని వెల్లడించారు.రాష్ట్రంలో ప్రతి ఏటా దాదాపు లక్షమంది విద్యార్థులు ఆయా కోర్సులు పూర్తి చేస్తున్నారని అందులో 60వేలమంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.ఏ విద్యార్థి కూడా నిరుదో ్యగిగా ఉండకూడదనే లక్ష్యంతో సీఎం రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు.చెన్నై నుంచి హెచ్‌సిఎల్ ప్రతినిధిగా పాల్గొన్న వినోద్ మాట్లాడుతూ ఏపి ఐటిఏ,హెచ్‌సిఎల్‌లు సంయుక్తంగా డేటా ఇంజనీరింగ్,పుల్‌స్టాక్ జావా కోర్సుల్లో శిక్షణతోపాటు సర్టిఫికేట్ అందజేస్తామని వివరించారు.విజయవాడ హెచ్‌సిఎల్ ప్రతినిధి సిహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనికేషన్స్ సి ్కల్స్ మెరుగుపర్చుకోవాలని తద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ ్చని వివరించారు.టెక్ మహేంద్ర ప్రతినిధి వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్న్‌షిప్,సర్టిఫికేషన్,. వ్యాల్యూయాడెడ్ కోర్సుల ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.కార ్యక్రమంలో ఫిక్కిటి ఎడెక్స్ ఉపాధ్యక్షుడు మూర్తి నిరంజన్,వరి ్సటీ రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య,డీన్ ఆచార్య ఈ శ్రీనివాసరెడ్డి,ఏపిటిపిఓ కన్సార్టియం సెక్రటరీ డాక్టర్ ఎన్వి సురేంద్రబాబు,ఐక్యూ ఏసి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ తౌసిఫ్ అహ్మద్,డాక్టర్ గోపికృష్ణ, టిపిఓలు, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు,ఉద్యోగులు సిబ్బంది,విద్యారు ్ధలు పాల్గొన్నారు.

# కాకాణి చేష్టలు ఘోరం

## ఏ ఒక్క కేసులో నుంచి తప్పించుకోలేడు: మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు క్రైం, మార్చి 11, ప్రభాతవార్త** వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేష్టలు అడవి మృగాలకన్నా ఘోరంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించాడు. సోమవారం నగరంలోని నెల్లూరు జిల్లా కోర్టుకి కాకాణి సృష్టించిన నకిలీ డాక్యుమెంట్లపై సోమిరెడ్డి సివిల్ పరువు నష్టం దావాకు సంబంధించి ఆయన కోర్టుకు వచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి 2016 డిసెంబర్ 23న నాతోపాటు నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యికోట్ల ఆస్తులున్నాయని, నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి మీడియా ముందు పెట్టాడన్నాడు. నన్ను మానసికంగా, రాజకీయంగా, ఆరోగ్యపరంగా దెబ్బతీయాలనే కుట్రతోనే నకిలీ డాక్యుమెంట్లు, పాస్‌పోర్టులు, వీసాలు సృష్టించాడన్నాడు. ఈ కుట్రపై అప్పట్లోనే నేను క్రిమినల్ కేసు పెట్టడంతోపాటు సివిల్, క్రిమినల్, పరువునష్టం దావాలు వేశానని తెలిపాడు. సివిల్ పరువు నష్టం దావాలో ఇప్పుడు విచారణ మొదలై, డాక్యుమెంట్ల మార్కింగ్ చేశారన్నాడు. మళ్ళీ 15న మరికొన్ని డాక్యుమెంట్ల మార్కింగ్ జరగనుందని, 21వ తారీఖున విజయవాడలోని ప్రత్యేక కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసులోనూ విచారణ ప్రారంభం అవుతుందన్నాడు. క్రిమినల్ కేసుకు సంబంధించి హియరింగ్ కూడా త్వరలోనే మొదలు అవుతుందన్నాడు. మలేషియాలోని పలు బ్యాంకుల్లో నాకు నా కుటుంబానికి ఖాతాలు ఉన్నట్లు, నిలాయ్ సిటీలో 68ఎకరాల భూమి, కౌలాలంపూర్‌లో ప్లాటు, మలేషియాకి చెందిన ఇద్దరితో మాకు నగదు లావాదేవీలు జరిగినట్లు, బ్యాంకాక్‌లో పవర్ ప్రాజెక్టు ఉన్నట్లు, హాంకాంగ్, సింగపూర్‌లలోనూ ఆస్తులున్నట్లు కాకాణి నకిలీ పత్రాలు, స్టాంపులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు తయారు చేయించాడన్నాడు. 2014 ఎన్నికల సమయంలో విషపూరితమైన నకిలీ మద్యాన్ని పంచి ఏడుగురి ప్రాణాలని బలితీసుకున్నాడని సోమిరెడ్డి చెప్పాడు. అవే కాకుండా వావిలేటిపాడులో రూ.25కోట్లు విలువ చేసే దళితుల భూములను కబ్జా చేశాడని ఆయన తెలియచేశాడు. ఉదయగిరి నారాయణ మృతదేహం పోస్టుమార్టమ్ రిపోర్టుని మార్చిన ఘనుడన్నాడు. వెంకటాచలంలో ఇద్దరు ముస్లింలను చంపిన ఎస్సైని వెనుకొచ్చాడు. ఈ పాపాలన్నింటికి కాకాణి ఫలితం అనుభవించకతప్పదన్నాడు. ఇకపై ఆయన పాత ఇనుముకోసం కోర్టు ఆవరణలోకి దొంగలు రాకూడదని, కుక్కలు అరిచి వారితో ఫైళ్ళ దొంగతనం చేయించే పరిస్థితులు తీసుకురాకూడదని కోరుకుంటున్నానని చంద్రమోహన్‌రెడ్డి అన్నాడు. గోవర్ధన్‌రెడ్డి దుర్మార్గపు పనులకి శిక్ష అనుభవించక తప్పదన్నాడు. నేను పెట్టిన ఏ ఒక్క కేసులోనూ ఆయన తప్పించుకోలేడన్నాడు.



# రైతులను ఆదుకోవటంలో జగన్ సర్కార్ వైఫల్యం

## -టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ధ్వజం

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణను విస్మరించి, రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షానికి కారణమైన జగన్ సర్కార్, నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ఘోరంగావిఫలమైందని టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, వైకాపా ప్రభుత్వ అసమర్ధత విధానాలతో రాష్ట్ర రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారని అన్నారు. కరువు మండలాల ప్రకటన, కేంద్ర ప్రభుత్వం నుంచి కరువుసాయం పొందటంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరించిందన్నారు. రాష్ట్రప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలతోరాష్ట్రంలో సుమారు 93.2 శాతం సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను జగన్ సర్కార్ పట్టించుకోనందునే రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షం నెలకొందని తెలిపారు.. ప్రకృతి విపత్తులు, కరువు వల్ల రాష్ట్ర రైతాంగం రూ. 80వేల కోట్లు పంట నష్టపోయిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో ధాన్యం సేకరణలో వైకాపా దళారుల దోపిడీతో వరిరైతులు 5 ఏళ్లలో రూ.21వేల కోట్లు నష్టపోయారని చెప్పారు. విద్యుత్ సబ్సిడీ ధర పెంపుతో ఆక్వా రైతులు రూ.10వేల కోట్లు నష్టపోతే , సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లేక రైతాంగం రూ.10వేల కోట్లు నష్టపోయిందని అన్నారు. చంద్రబాబు పాలనలో ఖరీఫ్, రబీ సీజన్లలో కోటి 42 ఎకరాలు సాగైతే, జగనన్‌రెడ్డి హయాంలో 2023-24 రెండు సీజన్లలో కూడ కేవలం 30 లక్షల ఎకరాలు మాత్రమే సాగైందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం గడచిన 5 ఏళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు యాంత్రీకరణ పరికరాల కోసం రూ.65 కోట్లు ఖర్చుచేస్తే, జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం రూ.30వేల కోట్లు మాత్రమే ఖర్చుచేసిందని కనకమేడల విమర్శించారు.

# లోకేష్ 'శంఖారావం' సభకు భద్రత కల్పించటంలో పోలీసులు విఫలం

## -డిజిపికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కల్యాణదుర్గం, రాయదుర్గం శంఖారావం సభలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయటంలో పోలీసులు వైఫల్యమంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సోమవారం డిజిపికి లేఖ రాశారు.. భద్రతా ఏర్పాట్లు కల్పించాలని పోలీసులను ముందుగానే కోరినా, కావాలనే విస్మరించారని పేర్కొన్నారు. సభకు విచ్చేసిన అశేష ప్రజానీకం తోసుకోవటంతో లోకేష్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది రాంబాబు గాయాలపాలయ్యారని తెలిపారు.. లోకేష్ యువగళం పాదయాత్రకు సైతం సరైన భద్రత కల్పించలేదని పేర్కొన్నారు.. కళ్యాణదుర్గం, రాయదుర్గం సభా ప్రాంగణాలకు సమీపంలోఒక్క పోలీసులు అధికారి కూడా కన్పించపోవటం ఆశ్చర్యం కల్గిస్తోందని తెలపారు. భద్రతా లోపాలకు సంబంధించి అనేక ఫిర్యాదులు గతంలోఇచ్చినా పోలీసు అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడటం లేదన్నారు.. ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించపోవటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. త్వరలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలోనైనా తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# బిజెపి, టిడిపి, జనసేన పొత్తు ఎపిలో ఘన విజయం సాధిస్తాం

## కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్



పవన్ కల్యాణ్.,గజేంద్ర షేకావత్

**విజయవాడ.మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపీ టీడీపీ జనసేన పొత్తుకు ఎట్టి పరిస్దితుల్లో ఘన విజయం సాధిస్తామముపి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ స్పష్టం చేసారు.ఏపీలె ఇంత రాక్షసత్వంతో కూడిన పరిపాలన సాగిందపి ఉహించలేదన్నారు విజయవాడలో ఆయనను జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు.ఇతరశాలు షెకావత్‌కు పవన్ కల్యాణ్ వివరించారు.మహాకూటమిలో అభ్యర్దుల ఎంపిక నిమిత్తం ఆయన ఒక్కడికి వచ్చాచు.పార్టీ కీలక నేతల సమావేశం అనంతరం ఆయనను పవన్ కలిసారు.పొత్తులో జనసేనకు 24 ఎంఎల్ఏలు,బీజెపి ఆరు ఎంపీ సీట్లు కేటాయించినట్లు ప్రచారం జరుగుతంది.తాము బిజపి కలిసి వున్న తాము 30సీట్లు 10 అసెంబీ సీట్లు పోటీ చేసారు . మహాకూటమి పొత్తు ఏపీలో వైకాంగ్రెస్ గెలవదన్నాదన్న దీమాతో బిజెపి కూటమి ఉంది.పొత్తులో టీడీపీ బిజెపి- జనసేనను ఒక కూటమిగా పరిగణించి అడుగులు ముందుకు వేస్తోంది.ఈ క్రమంలో టీడీపీ జనసేనకు మూడు పార్లమెంటు సీట్లు కేటాయించినా బిజెపి,జనసేనను ఒక్కటి పరిగణించి కేవలం రెండు సీట్లు కేటాయించింది.ప్రస్తుతం చంద్రబాబు నివాసగృహంలో టీడీపీ.జనసేన- బిజెపికి కేటాయించే సీట్లపై అధ్యయనం చేస్తోంది.ఈ సమావేశంలో చంద్రబాబు.పవన్ కల్యాణ్,నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జగన్ వివక్షకు తెరపడుతుంది - దగ్గుపాటి పురందేశ్వని జగన్ బీసీ.ఎస్టీ,ఎస్సీ,మైనారిలకు.,మహిళల సంక్షేమానికి న్యాయం పేరుతో నిజమైన ఇతర సామాజిక వర్గాలకు సంక్షేమం అందిందలేదని బిజెపి దగ్గుబాటు పురందేశ్వరి ఆరోరించారు.వథరాల లోపాలను గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.జగప్ మోసగాడన్నారు.రాష్ట్రంలో బిజెపి ఆధ్వర్యంలో మహాకూటమి దెబ్బకు వైకాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుని పోతుంది,కూటమిలో ఎవ్వరికి ఎన్ని సీట్లు అనే అంశంపై క్లారిటీ ఈ రోజు వచ్చే అవకాశం ఉందన్నారు. దేశంలోను,రాష్ట్రంలోను బిజెపి కూటమిదే విజయమన్నారు.

# బిజెపిలో అంతర్గతపోరు

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారతీయ జనతా పార్టీ టీడీపీ.జనసేన పొత్తుపై బిజెపిలో అంతర్గతపోరు సాగుతుంది.జనసేనతో కలిసి బీజేపీ టీడీపీ పొత్తులో భాగంగా కొత్త సమీకరణలు వెలుగు చేసాయిజ రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు అడిగిన బిజెపి,చివరికి జనసేనతో కలిపి అన్నట్లుగా 30అసెంబ్లీ స్దానాలకు.10 లోక్ సభ స్దానాలకు పోటీ చేయాలని నిర్ణయించుకుంది.ఇప్పటి వరకు బిజెపి అభ్యర్దులకు సంబంధించి లీకైన పేర్లు దగ్గుబాటు పురందేశ్వరి.కిరణ్‌కుమార్,సుజనా చౌదరి.సీఎం రమేష్‌తో సహా టీడీపీ వలసవాదేలకు అభ్యర్దిత్వాలు ఇస్తున్నటున లీకులు వచ్చాయి ఈ సీట్లను గమనించినప్పుడు దశాబ్దాలు పార్టీ అంకిత భావంతో పనిచేసిన సోము వీర్రాజు,జీవీఎల్ నరసింహారావుకు సీటు దకే అవకాశాలు కన్పించడం లేదు.అమిత్‌షాను రాళ్ళకొట్టించిన ఘవత చంద్రబాబుకు ఉంటే,అందుకు స్కెచ్ వేసిన వ్యక్తి బిజెపిలో చేర్చుకోవడం తప్పయితే ఎంపీ సీటు ప్రాధానత్యను ఇవ్వడాన్ని వారు తప్పుపడుతున్నారు.యురేనియం గనుల ద్వారా పదుగురి ప్రాణాలని ప్రయత్నించి.సీబీఐ నిందితుడైన ఓ నేతకు విజయవాడ వంటి సీటు ఇవ్వడం దారుణమని వారు వాపోతున్నారు.ఏపీలో బిజెపి ప్రత్యమ్నయ రాజకీయ శక్తి అవుతుందిపి చెబుతున్నా చంద్రబాబుతో కలడడమేమిటపి వాదిస్తున్నారు.కుటుంబ పాలన కోసం పురందేశ్వరి బిజెసి చంద్రబాబుకు తాకట్టు పెట్టి ందంటున్నారు. పురందేశ్వరి, చంద్రబాబుతో కలిసి ఒక సామాజిక వర్గ ప్రయోజనాలకు ప్రయత్నించిందని వారు ఆరోపిస్తున్నారు.

# రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఎండి వాసుదేవారెడ్డిని బదిలీ చేయండి

## -కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.వాసుదేవారెడ్డిని బదిలీ చేయాలని పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు.. ఎపిలో మద్యం ఉత్పత్తి చేస్తున్న డిస్టిలరీలు ఎక్కువ శాతం అధికార పార్టీ నాయకుల ఆధీనంలో ఉన్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. మద్యం ఉత్పత్తి నఉంచి అమ్మకాలు వరకు మొత్తం ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనడుస్తోందని తెలపిఆరు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటర్లకు లిక్కర్ పంపిణీ చేసేందుకు అధికార పార్టీ వైకాపా నాయకులు ఇప్పటికే పెద్దఎత్తున స్టాక్ పెట్టుకున్నారని తెలపిఆరు.. అందుకు ఎపి బేవరేజెస్ కార్పొరేషన్, ఎక్సయిజ్ శాఖ, పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తోందని తెలిపారు.. ప్రభుత్వ అవుట్‌లెట్లలో లిక్కర్ అమ్మకాలు చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సైతం వెఎస్సార్సీకి చెందిన కార్యకర్తలే అని అన్నారు. వైకాపా పార్టీ సమావేశాలకు ప్రజలను ప్రలోభ పెట్టి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ నాయకులు ఇప్పటికే లిక్కర్ పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఐఆర్‌టిఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డికి రాష్ట్రంలోని అధికార పార్టీ లిక్కర్ మాఫియాతో దగ్గర సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# కొలిక్కిరాని టిడిపితో బిజెపి సీట్ల పంచాయితీ

## - వాళ్లకు వద్దు.. వీళ్లకు వద్దు అని ఫిర్యాదుల పరంపర

## - మార్చి 14, 15 తేదీల్లో ఫైనల్‌గా ఖరారయ్యే అవకాశం

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి భారతీయ జనతా పార్టీతో ఎట్టకేలకు పొత్తు ఖరారైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ మూడు పార్టీలు ఏఏ స్థానాలు భారతీయ జనతాపార్టీకి వదలాలి, ఆయా స్థానాల్లో అభ్యర్థులు ఎవరన్న విషయం సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు వైజయంతి పాండెలు బిజెపి తరుపున సోమవారం విజయవాడకు వచ్చి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసం ఉన్న ఉండవల్లికి వచ్చి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. అంతకు ముందు బిజెపి రాష్ట్ర నాయకులతో కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమాలోచనలు చేశారు. టిడిపి, జనసేనతో బిజెపి నేతలు చేసిన చర్చలు ఒక మేర సత్ఫలితాలు ఇచ్చినా పూర్తి స్థాయిలో కొలిక్కి రాలేదని సమాచారం. మంగళవారం కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాండె విజయవాడలోనే ఉండి ఆంధ్రప్రదేశ్ బిజెపి నాయకులతోనూ అభ్యర్థులతోనూ పూర్తిస్థాయిలో సమాలోచనలు చేయనున్నట్లు అందులో భాగంగా టిడిపి, జనసేన అభిప్రాయాలను కూడా వారికి చెప్పనున్నట్లు ్ల తెలియవచ్చింది. ఈ నెల 14వ తేదిన బిజెపి పార్లమెంటరీ కమిటీ సమావేశం ఉందని ఆ సమావేశంలోనే బిజెపి తరుపున ఏఏ లోక్ సభ, ఏఏ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బరిలో దింపాలన్నది ఖరారవుతుందని పార్లమెంటరీ కమిటీ సమావేశం జరగకముందే ఏదీ ఖరారయ్యే కాదని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా టిడిపి, జనసేన కూటమి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో కొందరిలో సంతోషం ఉన్నా, కొందరిలో ఇబ్బందిపడేవారు కూడా ఉన్నారు. తమ సీట్లకు ఎసరు పెడతారేమోనని తెలుగుదేశం నాయకుల్లో అంతర్మదనం కొనసాగుతోంది. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండి ప్రస్తుతం బిజెపిలో ఉన్న రాష్ట్ర నాయకులకు టికెట్లు ఇవ్వవద్దని కొందరు బిజెపి నాయకులు పార్టీ అధిష్టాన వర్గానికి గతంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సీఎం రమేష్, సుజనా చౌదరి లాంటి ముఖ్య నేతలకు టికెట్లు ఇవ్వవద్దని అప్పట్లో పార్టీలో మొదటి నుంచి ఉన్న కొందరు బిజెపి నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. సోమవారం విజయవాడలో అంతర్గతంగా జరిగిన చర్చల్లో సోము వీర్రాజు, జెవిఎల్, సూర్యనారాయణరాజు లాంటి బిజెపి ముఖ్య నాయకులకు ప్రస్తుతం టికెట్లు ఇవ్వవద్దని వారికి గతంలో వైసీపీ వారితో సంబంధాలు ఉన్నాయని కొందరు టిడిపి నేతలు బిజెపి ముఖ్యులకు ఫిర్యాదులు చేసినట్లు తాజా సమాచారం. విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థలు పార్టీ ముఖ్యులకు దృష్టికి తీసుకుపోవడంతో స్థానాలు కుదిరినా, వాటితోపాటు అభ్యర్థుల ఎంపిక మరికొంత జాప్యం జరిగే అవకాశం కనిపిస్తోంది.

# ఉద్యోగులు, పెన్షనర్లుకు ఉపయోగపడేలా హెల్త్ కార్డ్స్ ఉండాలి

## నేటికి పూర్తి స్థాయిలో అమలు కాని ఎంప్లాయిస్ హెల్త్ స్కీం

## అవస్థలు పడుతున్న ఉద్యోగులు, పెన్షనర్లు చికిత్సలు అందాలంటే నెట్‌వర్క్ ఆసుపత్రులకు సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లించాలి

## ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**సచివాలయం. మార్చి 11. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లో ఎం ప్లాయీస్ హెల్త్ స్కీం ద్వారా చికిత్సలు పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షనర్లు నెల వారి చందా చెల్లిస్తున్నప్పటికీ పూర్తి స్దాయిలో వైద్య సేవలు అందక ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఎం ప్లాయీస్ హెల్త్ కార్డ్ మీద సీఈఓతో జరిగిన సమావేశంలో బొప్పరాజు మాట్లాడుతూ ఎం ప్లాయీస్ హెల్త్ స్కీంలో ఉన్న అనేక సమస్యలపై మంత్రి వర్గ ఉప సంఘం, ఉన్నతాధికారుల దృష్టికి అనేక పర్యాయాలు తీసుకెళ్లినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేదని, ఇప్పటికైనా ఇ.హెచ్.యస్ ద్వారా క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు ఇ.హెచ్.యస్ సీ ్కమ్‌కు సొంత డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా పూర్తి స్దాయిలో వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు వైద్య సేవలు అందక పోవడానికి ప్రధాన కారణం నెట్ వర్కు ఆసుపత్రులకు ప్రతి నెల చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదన్నారు. అంతేకాకుండా అత్యవసర పరిస్దితులు, ప్రమాదాలు జరిగిప్పుడు కూడా ఉద్యోగులకు సకాలంలో వైద్య సౌకర్యాలు అందక ఇంబంది పడే పరిస్దితులు ఉన్నాయన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు అవసరమైతే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి సంవత్సర ం నెట్‌వర్కు ఆసుపత్రులతో సమావేశాలు నిర్వహించి టారిఫ్‌లను మార్చుకొనేలా ఒప్పందాలు చేసుకొని ఉద్యోగులు, పెన్షనర్లుకు సరైన వైద్య సౌకర్యాలను క్యాష్ లెస్ పద్ధతిలో అందేలా చూడాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీముఖలింగేశ్వర చక్రతీర్థ స్నానాలు



**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), మార్చి 11 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో సోమవారం చక్రతీర్థ స్నాన ఘట్టం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం 12.2 నిమిషాలకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ పార్వతీ పరమేశ్వరులను బయటకు తెచ్చారు. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, జిల్లా ఎస్పీ రాధిక, టెక్కలి డిఎస్పీ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను నంది వాహనంపై ఆసీనులను చేసి, వంశధార నది వద్దకు ఊరేగింపుగా తెచ్చారు. అక్కడ ఎల్ఎల్‌పేట మండలం మిరియాబిల్లి గ్రామస్తులు స్వామికి స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పందిరిలో ప్రత్యేకపూజలు చేశారు. వంశధార నది తీరం భక్తజన సంద్రమైంది. పుణ్య జలాలలో స్నానం ఆచరించి భక్తి లోకం పులకరించింది. దారులన్నీ స్వామి వైపే సాగాయి. తర్వాత చక్రతీర్థ స్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పోలీస్ బందోబస్తు నడుమ వంశధార నదికి అర్చిక స్వాములు తీసుకొచ్చారు. ఈ మహత్తర వైభవాన్ని కనులారా తిలకించేందుకు వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. గంటల తరబడి స్వామివారిని దర్శించుటకు క్యూలైన్లఓ దారి పొడవునా కిటకిటలాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రాధిక చర్యలు తీసుకున్నారు. ఉత్సవ మూర్తులను ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకరరావు, వెంకటాచలం పట్టుకోగా ఈఓ ప్రభాకరరావు, సర్పంచ్ తమన్నగారు సతీష్ ఆలయ కమిటీ చైర్మన్ బసవ వెంకటరమణమూర్తి, జనార్ధన, పూజారులు, సిఐ ప్రసాదరావు, స్థానిక ఎస్సై మధుసూదనరావు ఆధ్వర్యంలో నంది వాహనంపై తెచ్చారు. సాయి భజన మండలి, సీఎంఆర్ కంపెనీ వారు జిఎస్ గోల్డ్ షాపు వారు భక్తులకు మజ్జిగ, త్రాగునీరు ప్యాకెట్లు అందజేశారు. దేవదాయ, రెవెన్యూ సిబ్బంది అహర్నిశలు భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కృషి చేశారు. ముందుగా రెవెన్యూ శాఖ డీటీ శ్రీనివాసరావు స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయను కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నాగలక్ష్మి, ఎంపీడీఓ దామోదరరావు, ఆర్ఐ సతీష్, సిబ్బంది ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ వెంకటేశ్వరరావు, చైతన్య పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఉచిత వైద్య సేవలను అచ్యుతాపురం పిహెచ్ వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్న, ఈఓ బి.ఎం.నాయుడు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. అదే విధంగా సోంపేట ఈఓ బి.రామారావు, పాటపత్నం ఈఓ వాసుదేవరావు, ఎక్స్ ఈఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరులో బయటపడ్డ పురాతన విగ్రహాలు

**-ఆలయ పునర్నిర్మాణ పనులలో బయటపడ్డ వరదరాజస్వామి,శ్రీదేవి,భూదేవి విగ్రహాలు -ఆలయం కింద మరో ఆలయం గుర్తింపు**

**పలమనేరు,మార్చి 11,ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలోని కూర్మాయి గ్రామంలో శ్రీవరదరాజస్వామి ఆలయంలో ఆదివారం కొన్ని వేల సంవత్సరాల పూరాతన విగ్రహాలు బయటపడ్డాయి. ఎంతో ప్రాచీన ఆలయం పునర్నిర్మాణ క్రమంలో ఆలయంలో చేపటిన్న పనులలో ఆలయం క్రింది భాగంలో మరో ఆలయం అందులో సుమారు 2 వేల సంవత్సరాల క్రితం నాటి విగ్రహాలు బయటపడ్డాయి.మండలంలోని కూర్మాయి వరదరాజస్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనది.ఈ ఆలయంలో 1952 నుండి 1962 మధ్య కాలంలో వరదరాజస్వామి విగ్రహం ఉన్న గర్భగుడిలో పలు అభివృద్ధి పనులను చేపట్టారు.అప్పటి నుండి ఆలయంలో నెలకొన్న వరదరాజస్వామికి ఆలయ కమిటీ పూజలు నిర్వహిస్తున్నారు. డా.ఆదినారాయణ పి.హెచ్‌డి చేసే క్రమంలో ఈ ఆలయంపై పలురకాల పరిశోధనలు చేసి 2005న గంగవరం మండలంలోని కీలపట్ల ఆలయం,కూర్మాయి ఆలయం,యాదమరి ఆలయాల చరిత్రలపై పుస్తకాన్ని రూపొందించారు.కూర్మాయి ఆలయ ధర్మకర్తల అధ్యక్షతన ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది.ఈ క్రమంలో ప్రభుత్వం ఆలయ పునర్నిర్మాణానికై కోటి రూపాయలను కేటాయించారు.దీంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఆలయంలోని వరదరాజస్వామి విగ్రహాని గర్భగుడి నుండి ఆలయంలోని మరో ప్రాంతంలో ప్రతిష్ఠించి గర్భగుడిలో నిర్మాణ పనులను చేపట్టారు.ఈ క్రమంలో ఆదివారం ఆలయం గర్భగుడి వద్ద ఉన్న మట్టిని తొలగించే క్రమంలో వరదరాజస్వామి,శ్రీదేవి,భూదేవి విగ్రహాలతో పాటు పలు పూజాకైంకర్యాలకు ఉపయోగించే వస్తువులు బయటపడ్డాయి. దీంతో ఆలయ నిర్వాహకులు ఆ విగ్రహాలను తీసి భద్రపరచి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.దీంతో తహసీల్దార్ రంగనాయకులు ఆలయానికి చేరుకుని విగ్రహాలను పరిశీలించి అధికారులకు సమాచారం అందించి ఆలయానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నో వేల నాటి చరిత్ర కలిగిన ఈ ఆలయం అందులో ప్రస్తుత ఆలయం నుండి సుమారు 10 అడుగుల లోపల విగ్రహాలు ఆ ప్రాంతంలో పురాతన ఆలయ నిర్మాణాలు గుర్తించడంతో పురాతన రాతిశిలాఫలకాలు బయటపడడంతో గ్రామస్తులు ఆలయంపై పూర్తి స్థాయి పరిశోధనలు చేసి ఆలయం చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

## హైకోర్టులో మాజీ ఎంపి కొత్తపల్లి గీతకు ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** అరకు మాజీ ఎంపీ కొత్తపలల్లి గీతకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. అవినీతి కేసులో ఆమెకు సిబిఐ కోర్టు గతంలో ఐదేళ్ల శిక్ష విధించగా ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో సిబిఐ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి అనుమతించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసం చేసి రుణం పొందారనే కేసులో సిబిఐ కోర్టు గీత.ఆమె భర్తతో పాటు మరో ఇద్దరికి సెప్టెంబర్ 13, 2022లో ఐదేళ్ల శిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె హైకోర్టును ఆశ్రయించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కొత్తపల్లి గీత పోటీ చేయనున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సిబిఐ కోర్టు తీర్పు వల్ల పోటీకి అనర్హులయ్యే అవకాశం ఉందని వాదించారు. విచారణ అనంతరం ధర్మాసనం స్టే విధించి... లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించింది. కాగా, కొత్తపల్లి గీ అరకు నియోజకవర్గం నుంచి 2014లో వైసీపీ నుంచి ఎంపీగా గెలిచారు.

## నకిలీ పాస్‌పోర్టుల స్కాంలో ముగ్గురు పోలీసులుసహా నలుగురి అరెస్టు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** హైదరాబాద్, బోధన్ కేంద్రంగా వెలుగు చూసిన నకిలీ పాస్‌పోర్టు స్కాంలో మరో నలుగురిని సిఐడి అధికారులు సోమ వారం అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు పోలీసు అధికారులున్నారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 22కు చేరింది. రెండు నెలల క్రితం వెలుగు చూసిన ఈ స్కాం వల్ల శ్రీలంకతో పాటు బంగ్లాదేశ్‌కు చెం దిన పలువురు భారత పౌరులుగా చలామణి అయి విదేశాలకు భారత పాస్‌పోర్టులతో ఉడాయించడం తెలిసిందే. ఈ స్కాంలో నకిలీ పాస్‌పోర్టులు పొందిన వారితో పాటు వీరికి సహకరిం చిన బ్రోకర్లను అరెస్టు చేయడం విదితమే. చెన్నై, బెంగళూరులలో దళారులు పట్టుబడిన క్రమంలో ఈ స్కాం రట్టయ్యింది. కాగా ఈ స్కాం తెలంగాణలోని హైదరాబాద్, బోధన్ కేంద్రంగా కొనసాగినట్లు సిఐడి విచారణలో తేలింది. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు 18 మంది అరె స్టయ్యారు. తాజాగా ఈ కేసులో నగరంలోని ఎస్ఆర్ నగర్‌కు చెందిన కొప్పిశెట్టి కల్యాణ్ అనే వ్యక్తితో పాటు మారెడ్‌పల్లి ట్రాఫిక్ విభాగం ఏఎస్ఐ తిప్పన్న, పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ నజీర్ పాషా, హాకా భవన్‌లోని షీ బృందాల విభాగం ఏఎస్ఐ గుంటూరు వెంకటేశ్వర్లు అరెస్టయ్యారు. వీరిని నాలుగు రోజులుగా వి చారించిన సిఐడి అధికారులు సోమవారం నాడు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి న్యాయస్థానం ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఈ స్కాంలో మొత్తం 125 మంది నకిలీ పాస్‌పోర్టులు పొందినట్లు సిఐడి గుర్తించింది. ఇందులో 95 మంది శ్రీలంక పౌరులుండగా మిగతా 30 మంది ఇతరులున్నారు. వీరి పాస్‌పోర్టులు అక్రమమని తేలడంతో దీనిపై పాస్‌పోర్టు విభాగానికి ఫిర్యాదు చేశారు. తప్పుడు పద్ధతులతో నకిలీ పాస్‌పోర్టులు పొంది విదేశాలకు ఉడాయించిన వారిని అరెస్టు చేసేందుకు ఆయా దేశాలలోని రాయబార కార్యాలయాలకు సమాచారం అందించి లుకవుట్ నోటీసులు జారీ చేశారు. సిఐడి అదనపు డిజి శిఖా గోయల్ ఈ కేసును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## ఏప్రిల్ 8 నుంచి 18 వరకు ఎస్ఏ-2 పరీక్షలు

**23న ఫలితాల ప్రకటన.. 24 నుంచి వేసవి సెలవులు**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలను ఏప్రిల్ 8 నుంచి ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 18 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టర్ సోమవారం పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేశారు. 7వ తరగతి వరకు ఉదయం పూట పరీక్షలను నిర్వహించాలని.. 8, 9 తరగతుల వారికి మధ్యాహ్నం పరీక్షలను నిర్వహించనున్నారు. 18 వరకు పరీక్షలను నిర్వహించిన అనంతరం 22 వరకు జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగిస్తారు. ఏప్రిల్ 23న పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసి ఫలితాలను ప్రకటించనున్నారు. అనంతరం ఏప్రిల్ 24 నుంచి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి.

## ఎసిబికి పట్టుబడిన టాక్స్ ఇన్‌స్పెక్టర్

**ఓనర్‌షిప్ మార్పునకు రూ. 8 వేలు డిమాండ్**



ఎసిబికి పట్టుబడిన రాధాకృష్ణ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మార్చి 11, ప్రభాతవార్త:** లంచం తీసుకుంటుండగా ఓ జీహెచ్ఎంసీ ట్యాక్స్ ఇన్స్పెక్టర్‌ని రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ప్లాట్ ఓనర్‌షిప్ మార్పు చేసేందుకు రూ.8వేల లంచం డిమాండ్ చేసిన నేపథ్యంలో సరూర్‌నగర్ సర్కిల్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణను ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు. లింగోజిగూడకు చెందిన టి.శ్రీధర్ తన ఇంటి యాజమాన్య మార్పు సంబంధించి టాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణను సంప్రదించాడు. యాజమాన్య మార్పు చేయడం కోసం రాధాకృష్ణ డబ్బులు డిమాండ్ చేయడంతో శ్రీధర్ వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించి వివరాలను వెల్లడించారు. శ్రీధర్ చెప్పిన వివరాలను తెలుసుకున్న ఏసీబీ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఏసీబీ అధికారుల ప్రణాళిక ప్రకారం సోమవారం రాధాకృష్ణకు కార్యాలయంలో రూ.8వేల నగదు అప్పగించగా అక్కడికి చేరుకున్న ఏసీబీ అధికారులు వెంటనే రాధాకృష్ణను అరెస్ట్ చేశారు. నిందితుడు రాధాకృష్ణను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## టి-శాట్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ స్కిల్ అకాడమిక్ అండ్ ట్రైనింగ్ టి-శాట్‌నెట్ వర్క్ ఛానళ్ళ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రముఖ పాత్రికేయుడు బోదనపల్లి వేణు గోపాల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ ఐటి శాఖ అదనపు కార్యదర్శి కిరణ్‌కుమార్ ఇతర సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో చానల్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బోదనపల్లి వేణు గోపాల్ మాట్లాడుతూ చానళ్ళను నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు.టిసాట్‌ను విస్తరించడం జరుగుతందని ఆయన తెలి పారు. రైతులు, వ్యవసాయం, గ్రామీణ, వైద్యం సంబంధించిన అంశాలలో ప్రజలకు చైతన్యం పెంచేలా చేస్తామని ఆయన తెలిపారు.

## వివేకా హత్య కేసు.. శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు సోమవారం నాడు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల రూపాయల పూచీకత్తుతో కూడిన బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. ప్రతీ సోమవారం ఈ కేసును విచారిస్తున్న పోలీసుల ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. సిబిఐ కోర్టులో ట్రయల్ జరిగేటపుడు ఎపిలో వుండకూడదని హైకోర్టు పేర్కొంది. పాస్ పోర్టు ను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. 2021 సెప్టెంబర్ 17వ తేదీన శివశంకర్ రెడ్డి అరెస్టవడం తెలిసిందే. శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరవడంతో ఆ యన సోమవారం సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలై పులివెందులకు వెళ్లారు.

## కెటిఆర్.. నోటి కొచ్చినట్లు మాట్లాడకు

**ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, వెడ్మబొజ్జపటేల్**

**హైదరాబాద్,మార్చి 11,ప్రభాతవార్త:** బిడ్డా కెటిఆర్ మా ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్లు మాట్లాడుతావా నీకు మా రేవంత్‌రెడ్డిపై విమర్శచేసే స్థాయి ఉందా అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జ పటేల్ నిలదీశారు. సోమవారం శాసనసభ కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ముసుగులో ఇచ్చిన హామిలు నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేశారు అని ఎమ్మెల్యేలు విమర్శించారు. రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజల్లో ఆధరణ చూసి ఓర్వలేకపోతున్నారని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎష్ నామరూపాలు లేకుండా పోతుంది అని వారు అన్నారు.

# ఎపిలో వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు

**- అభ్యర్థుల ఎంపికలో షర్మిలరెడ్డి బిజీ బిజీ**

**- 14, 15 తేదీల్లో వామపక్షాలతో చర్చలకు సన్నాహాలు**

**- షర్మిల, రఘువీరారెడ్డి బరిలో లేనట్లేనా?**

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్.షర్మిలరెడ్డి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు సన్నాహాలు చేస్తోంది. గత కొద్ది రోజులుగా తమకు టికెట్ కావాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో వేర్వేరుగా మాట్లాడినట్లు సమాచారం. అభ్యర్థులు అభ్యర్థుళతో ముఖాముఖిగా మాట్లాడి తీసుకున్న సమాచారంతోపాటు ఆదివారం రోజు అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలతో వేర్వేరుగా ఫోన్‌లో వైఎస్.షర్మిలరెడ్డి సంప్రదించి ఏ నియోజకవర్గానికి ఏ అభ్యర్థి అయితే బాగుంటుంది వారి బాలా బలాలు, ఆర్థిక పరిస్థితులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పిసిసి అధ్యక్షులు షర్మిల కొన్ని పేర్లు చె ప్పి వీరైతే ఎలా ఉంటుందని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ విధంగా వచ్చిన సమాచారంతో ఇప్పటికి ఉన్న పరిస్థితుల ప్రకారం ఏ స్థానానికి ఎవరైతే బాగుంటుందనేది ప్రాథమికంగా ఒక జాబితాను షర్మిల తయారు చేసుకుందని తెలుస్తోంది. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కాంగ్రెస్ హవాలో తమదైన శైలిలో పనిచేసిన నేతలు, మాజీ ఎంపిలు, మాజీ మంత్రులు, మాజీ రాజ్య సభ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో ఇప్పటికీ ఉన్నారు. రాబోయే ఎ న్నికల్లో అభ్యర్థుల ఎంపిక సంబంధించి వైఎస్ షరిర్మల ప్రత్యేకంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోను, అభ్యర్థుల తోనూ మాట్లాడింది కానీ ఆయా జిల్లాలో సీనియర్ నేతలు అభిప్రాయాన్ని ఇప్పటికీ ఇప్పటి వరకు తీసుకోలేదని రాబోయే రోజుల్లో తీసుకుంటుందా లేదా అన్నది తెలియటం లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా ఉమ్మడి అనంతపురం జిల్లాకి సంబంధించి మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి శైలజానాథ్ సింగనమల స్థానం నుంచి బరిలో దిగే అవకాశ్ణ ఉంది. మాజీ ఎమ్మెల్యేంసుధాకర్ మడకశిర ఎస్సీ నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి రాబోయే ఎన్నికల్లో బరిలో దిగేందుకు ఆసక్తి కనపరచడం లేదని కాంగ్రెస్ వర్గాల ద్వారా సమాచారం. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం ను ంచి రఘువీరారెడ్డి పోటీ చేయాలని ఆ ప్రాంత కాంగ్రెస్ అభిమానులు, నాయకులు గత క ఒన్ని నెలలుగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. వయస్సు దృష్ట్యా ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేసేంఉదకు రవిరెడ్డి ఆసక్తి చూపలేదని సమాచారం. ఇదేవిధంగా పసిసి చీఫ్‌గా ఉన్న వైఎస్ షర్మిలరెడ్డి రాష్ట్రంలో ఏ స్థానం నుంచి పోటీ చేస్తారనేది కూడా సస్పెన్స్‌గా ఉంది. అసలు షర్మిల పోటీ చేస్తారా లేదా అన్నది కూడా మనసులో మాట కూడా బయటికి రావడం లేదని కాంగ్రెస్ ముఖ్య నేతలు కూడా అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. తాజా సమాచారం బట్టి కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రంలో స్టార్ కాంపైనర్‌లు పిసిసి చీఫ్ షర్మిలరెడ్డి, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, రాష్ట్రంలో పర్యటించి కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఆంధ్ర ప్రదేశ్‌కు సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నందున ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఇతర నేతలు సహకారం తీసుకొని కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ముఖ్యులు ఉన్నట్లు సమాచారం. ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా ఉన్నందున సిపిఐ, సిపిఎం నేతలతో ఈ నెల 18తేదీలోగా రెండు విడుతలుగా సమావేశాలు జరపాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇప్పటికే ఎంపి అభ్యర్థుల సంబంధజంచి ఒక ప్రతిపాదన మాజీ రాజ్య సభ సభ్యులు మధుసూధన్ మిశ్రా ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీకి పంపినట్లు, ఆ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారని, ఆ కమిటీ కూడా అన్ని పరిశీలించి కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి నివేదిస్తుందని సమాచారం. ఎంపి అభ్యర్థులతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఢిల్లీ సా థయిలోనే ఫైనల్ కావాలసి వస్తుంది. ఏపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రయత్నాలు ఎవరికి లాభం ఎవరికి నష్టం అన్నది పక్కన పెడితే రాష్ట్రంలో కాంగ్రెస్ బలం అవుతుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# డిప్యూటీసిఎంకు అవమానంతో బయటపడిన కాంగ్రెస్ నిజస్వరూపం

**సిఎం రేవంత్‌రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి**

**బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను యాదగిరి లక్ష్మీనరసింహా స్వామి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా అవమానించారని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. భట్టిని అవమానించి కాంగ్రెస్ తన నిజస్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు. ఇది యావత్ దళిత జాతిని అవమానించినట్టుగా బీఎస్‌పీ భావిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా ట్వీట్టర్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. నిత్యం ఇందిరామ్మ రాజ్యం, ప్రజాపాలన, 6 గ్యారంటీలు అంటూ ఊదరగొడుతున్న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఏ పాపం చేశారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను అవమానించారని ప్రశ్నించారు.

తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. యాదాద్రి దేవాలయంలో పూజల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దంపతులతోపాటు సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలను గౌరవంగా ఎత్తయిన కుర్చీలపై కూర్చోబెట్టి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అవమానకరంగా తక్కువ ఎత్తయిన పీటలపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పేద ప్రజలంటే గౌరవం లేదని విమర్శించారు. అధికార పర్యటనలో ప్రోటోకాల్ పాటించకుండా దళితులను అవమానించడం దారుణమన్నారు.

# మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



సోమవారం సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించినున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుంచి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్‌ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉన్న సీట్ల వరకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న మహిళలకు సరిపడా సీటింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బారికేడింగ్, ప్రత్యేక క్యూ లైనట్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిజిపి రవిగుప్తా, అడిషనల్ డిజి అభిలాష బిస్త్, సిటీ పీలసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, మున్సిపల్ శాఖ డైరక్టర్ దివ్య. పంచాయతీరాజ్‌శాఖ కమిషనరన అనితా రామచంద్రన్, హైదరాబాద్, మేడ్చేల్ మల్కాజిరిగి జిల్లా కలెక్టర్లు అనుదీప్, గౌతమ్, సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరికృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్.

## నయా దేశ్‌ముఖ్ రేవంత్ పాలనను ఎండగట్టాలి: బాల్క సుమన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** దళితులు,బీసీ మంత్రులను,ఉపముఖ్యమంత్రులను వాళ్ల కాళ్ల దగ్గర కూర్చోపెట్టుకుంటున్న ఈ నయా దేశ్‌ముఖ్ రేవంత్‌రెడ్డి పాలనను ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రజలను కోరారు. సోమవారంనాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ ఇలా లేదని, ఇది కొత్త సంప్రదాయమని పేర్కొన్నారు. గతంలో కులం సంఘం మీటింగ్‌లో పాల్గొని మేమే పరిపాలన చేయాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్సీ,బీసీలు పాలించబడేటోళ్లు, మేం దేశ్‌ముఖ్‌లం... పాలించేటోళ్లం అని రేవంత్ చెప్పారని, ఇవాళ అది ఆచరణలో చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్?

**బిఆర్ఎస్ టికెట్ వద్దంటున్న గుత్తా తనయుడు**

**చేవెళ్ల, నల్లగొండ, భువనగిరిలో అభ్యర్థుల ఎంపికపై కెసిఆర్ కసరత్తు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** బిఆర్ఎస్ తరఫున చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పేరు ఖరారైనట్లు సమాచారం. చేవెళ్లతో పాటు నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల(భువనగిరి,నల్లగొండ) ఎన్నికల కార్యాచరణపై పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దిశానిర్దేశం చేశారు. చేవెళ్లలో సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి ఎన్నికల పోటీ నుంచి తప్పుకోవడంతో ప్రత్యామ్నాయంగా అభ్యర్థి విషయమై సమావేశంలో చర్చించారు. కొన్ని వ్యక్తిగత,ఇతర కారణాల రీత్యా రంజిత్‌రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, ఆయన ఎక్కడికీ వెళ్లరని పార్టీలోనే కొనసాగుతారని కెసిఆర్... పార్టీ నేతలకు వివరించినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పరంగా చూస్తే మెజారిటీ ఉందని, లోక్‌సభ ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. కాసాని జ్ఞానేశ్వర్ అభ్యర్థిత్వానికి నేతలు మొగ్గు చూపినట్లు సమాచారం. లోక్‌సభ టికెట్ ఆశించి, ఆ తర్వాత వెనక్కి తగ్గిన గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతల సమావేశానికి హాజరు కాలేదు.

**ముస్లింలంటే చిన్నచూపు..**

## గాడ్సే ఆలోచనల ప్రతిరూపమే సిఎఎ

**ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** కేంద్ర ప్రభుత్వ 'పౌరసత్వ సవరణ చట్టం-2019(సిఏఏ) అమల్లోకి తీసుకురావడంపై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి స్పందించారు. మతం ఆధారంగా కాకుండా హింసకు గురైన వారికి ఆశ్రయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది విభజన చట్టం... ముస్లింలను రెండో తరగతికి పంపాలన్న గాడ్సే ఆలోచనలకు ఇది ప్రతిరూపమని ఆరోపించారు. 'సిఏఏపై మాకున్న అభ్యంతరాలు అలాగే ఉన్నాయి. వీటి నిబంధనలను ఐదేళ్లుగా ఎందుకు పెండింగ్‌లో పెట్టారు? ఇప్పుడే ఎందుకు అమలు చేస్తున్నారు? అని ప్రశ్నించారు. వీటికి కేంద్రం సమాధానం చెప్పాలన్నారు. ముస్లింలే లక్ష్యంగా సిఏఏ, ఓఎన్‌పిఆర్- ఓఎన్ఆర్‌సీ తెచ్చారని ఆరోపించారు. ఈ మేరకు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు.

# పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త :** తెలంగాణలో పేదోడి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని ఊరు, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయనిక్క మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కేసీఆర్ పాలన అంటే నలుగురి కుటుంబ పాలన అనీ, కాంగ్రెస్ పాలన అంటే నాలుగు కోట్ల మంది ప్రజా పాలనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించుకోవడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపుతామనీ, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

# మిస్ వరల్డ్ విజేత క్రిస్టినా పిస్కోవా ..



మిస్ వరల్డ్ 2024 అందాల పోటీల ఫైనల్స్ ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీల్లో చెక్‌రిపబ్లిక్‌కు చెందిన క్రిస్టినా పిస్కోవా విజేతగా నిలిచి కిరిటాన్ని దక్కించుకుంది. దాదాపు 115 దేశాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. వీరంతా తమ అందం, ప్రతిభతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకునేలా ప్రదర్శన ఇచ్చారు. ఇంతమంది అందగత్తెలను వెనక్కి నెట్టి ఫైనల్‌లో క్రిస్టినా పిస్కోవా కిరిటాన్ని కైవసం చేసుకుంది. పోలాండ్‌కు చెందిన మాజీ ప్రపంచ సుందరి కరోలినా బిలావ్స్క క్రిస్టినా పిస్కోవాకు తన కిరీటాన్ని అందించింది.

**ఇంతకీ ఎవరీమె అంటే..**

క్రిస్టినా పిస్కోవాకి ఇంగ్లీష్, పోలిష్, స్లోవాక్, జర్మన్ తదితర భాషలపై మంచి పట్టు ఉంది. ఆమె ఎత్తు 180 సెం.మీ చెక్ రిపబ్లిక్ నుంచి 2006 మిస్ వరల్డ్ పోటీలో గెలుపొందిన టానా కుచరోవా తర్వాత క్రిస్టినా మళ్లీ ఈ కిరీటాన్ని దక్కించుకోవడం విశేషం. క్రిస్టినా యువత, పిల్లలు, పెద్దలు, వికలాంగులకు విద్య అందేలా ఒక ఫౌండేషన్‌ని నడుపుతోంది. అలాగే సంక్షేమ పనులు కోసం క్రిస్టినా పిస్టకోవా ఫౌండేషన్‌ను స్థాపించింది. ఇవిగాక టాంజానియాలో ఒక ఆంగ్ల మాధ్యమ పాఠశాలను ఏర్పాటు చేసి యువత విద్యను కొనసాగించేలా చేసింది. నిరుపేద పిల్లలకు విద్య అందేలా చేయడం వంటి పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టింది. పెద్ద మొత్తంలో దాతృత్వక కార్యక్రమాలు చేసింది. ఆమెకు కళలంటే మక్కువ. ఆ ఆసక్తితోనే ఆర్ట్ అకాడమీలో చేరి సంగీతం, వేణువు వయోలిన్ వంటివి వాయించడం నేర్చుకుంది.

# కేన్సర్ రోగులకు 'వీకీ వేర్'



**సాధారణంగా రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్న వారెవరైనా.. ఇన్నాళ్లూ పనిచేసి అలసిపోయాం, ఇక విశ్రాంతి తీసుకుందాం అనుకుంటారు. అయితే సుకన్య, సంధ్యారావులు మాత్రం ఇలా అనుకోలేదు.**

రిటైర్మెంట్ తరువాత కొత్త వ్యాపారం చేయాలనుకున్నారు. అరవై ఏళ్లకు దగ్గరలో ఉన్నా వారిలోని హుషారు, ఉత్సాహం ఏ మాత్రం తగ్గలేదు. అక్క సుకన్య ఎమ్మెస్సీ చేసింది. దానికితోడు టీచింగ్, ఫార్మా,ఆడిటింగ్, ఆర్ట్స్ విభాగాల్లో పనిచేసిన అనుభవం ఉంది. టెక్స్‌టైల్ టెక్నాలజీ ఇంజినీర్ జాతీయ అంతర్జాతీయ బ్రాండ్స్‌లో పనిచేసిన అనుభవం వాటికి తోడైంది. అయితే అనుకోకుండా ఎదురైన ఒక సంఘటన వల్ల వారు క్యాన్సర్ రోగులకు ముఖ్యంగా స్త్రీలకు అవసరం అయిన ప్రత్యేక తరహా దుస్తులను రూపొందిస్తూ తమ వైవిధ్యాన్ని కూడా చాటుకుంటున్నారు. దుస్తుల పరిశ్రమలో ఇరవై ఏళ్లపాటు పనిచేసిన సంధ్య తనకు తనే బాస్ కావాలి అనుకునేది. ఈ క్రమంలోనే ఏదైనా దుస్తుల తయారీ కంపెనీ పెడితే బాటుంటుందని అనుకున్నారు అక్కాచెల్లెళ్లు. వీరు ఇలా ఆలోచిస్తున్న సమయంలో వీరిద్దరికీ ఎంతో ఇష్టమైన వీరి మేనత్తకు రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు తెలిసింది. సుకన్య, సంధ్యలకు మంచి స్నేహితురాలిలా ఉండే మేనత్త క్యాన్సర్‌తో బాధపడడం వారిని కలచి వేసింది.

ఒకపక్క క్యాన్సర్ బాధిస్తుంటే మరోపక్క ఆమె ధరించే దుస్తులు ఆమెకు సౌకర్యంగా లేకపోవడాన్ని ఇద్దరూ గమనించారు. క్యాన్సర్‌తో బాధపడే ఎంతోమంది రోగులు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. క్యాన్సర్ రోగులు ధరించడానికి వీలుగా ఉండే దుస్తులు రూపొందిస్తే వందలాది మంది క్యాన్సర్ రోగులకు సాయం చేసినట్లే అనుకుని 'వీకీ వేర్' పేరిట క్యాన్సర్ రోగులకు దుస్తులు తయారు చేయడం ప్రారంభించారు. ఆంకాలజిస్టులు, క్యాన్సర్ రోగుల సలహాలు, సూచనలు తీసుకుని 2017లో తలకు పెట్టుకునే టోపీని రూపొందించారు కాటన్‌తో తయారు చేసిన ఈ టోపీని కీమోథెరపీ చేయించుకునేటప్పుడు ధరించడానికి అనుకూలంగా తయారు చేశారు. తరువాత మాస్టెక్టమీ బ్రాలను రూపొందించారు. చర్మానికి సౌకర్యంగా ఉండే బ్రాలను మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇలా క్యాన్సర్ రోగులకు అవసరమైన వాటిని స్వయం సహాయక గ్రూపులతో తయారు చేయిస్తూ సాటి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. వీరి వీకీ వేర్ ఉత్పత్తులు ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. వీకీ వేర్ ఉత్పత్తులు తయారుయాక క్యాన్సర్ రోగులకు టెస్టింగ్ కోసం పంపించి, వారికి అన్ని విధాల సౌకర్యంగా ఉన్నాయన్న నిర్ధారణ అయిన తరువాత మార్కెట్లో విక్రయిస్తున్నారు. క్యాన్సర్ కేర్ ఆసుపత్రుల్లోని డాక్టర్లను కలిసి వీకీ వేర్ గురించి చెప్పడం, క్యాన్సర్‌తో ధైర్యంగా పోరాడుతున్న రోగులకు వాటిని ఇవ్వడం ద్వారా వీకీ వేర్ రోగులకు చేరుతున్నాయి. వీకీవేర్ వెబ్‌సైట్, సోషల్ మీడియా, ఈ కామర్స్ సైట్ల ద్వారా ఉత్పత్తులు విక్రయిస్తున్నారు సుకన్య సంధ్యలు యువతానాకి ధైర్యాన్ని నూరిపోస్తున్నారు.

# జంక్ ఫుడ్స్ పై మనసు ..



**కొంతమందికి కడుపు నిండా ఆహారం తీసుకున్నా జంక్ ఫుడ్స్‌పైకి మనసు లాగుతుంటుంది. ఈ అలవాటు దీర్ఘకాలంలో వివిధ రకాల అనారోగ్యాలకు దారితీస్తుంది. అందుకే ఇలాంటి ఆహారపు కోరికల్ని అదుపులో పెట్టుకోవాలంటే కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు నిపుణులు.**

**.. ఊబకాయం తప్పదు...** సాధారణంగా గర్భం ధరించిన మహిళలకు ఈ తరహా ఆహారపు కోరికలు ఎక్కువగా కలుగుతుంటాయి. అలాప మూడ్ స్వింగ్స్, పని ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం కూడా దీనికి ఆకరణమవుతుంటాయి. ఇలాంటి సమయాల్లో జంక్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొవ్వులు, క్యాలరీలు పెరిగిపోతాయి. ఇవి దీర్ఘకాలంలో ఊబకాయానికి దారితీస్తాయి. పైగా గర్భిణులు ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకోవడం తల్లీబాడ్డలిద్దరికీ మంచిది కాదు. కాబట్టి ఈ ఆహారపు కోరికల్ని అదుపులో ఉంచుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి..** నీళ్ల తగిన మోతాదులో తీసుకోవడం వల్ల ఆహార కోరికలు నియంత్రణలో ఉంటాయంటున్నారు నిపుణులు. అదేవిధంగా శరీరం తేమను కోల్పోకుండా కూడా జాగ్రత్తపడచ్చు.

**ఎక్కువ గ్యాప్ ఇవ్వద్దు ! ....**

బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌ల మధ్య ఎక్కువ గ్యాప్ ఇవ్వద్దు. తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు ఆహారం తినడం వల్ల చిరుతిండ్లపైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే మధ్యమధ్యలో బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పడ్లు.. వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవాలి.

**బాగా నమిలి మింగండి...**

ఆహారాన్ని బాగా నమిలి మింగడం వల్ల ఆహార కోరికలు తగ్గిపోతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఈ విషయంలో చూయింగ్ గమ్ కూడా సమర్థంగా పనిచేస్తుందని చెబుతున్నారు.

**భోజనం మానద్దు ! ....**

చాలామంది వివిధ పనుల్లో పడి భోజనం చేయడం మర్చిపోతుంటారు. ఇక ఆకలేసినప్పుడు అందుబాటులో ఉన్న పదార్థాలతో ఆకలిని తీర్చుకుంటారు.

అయితే ఇది ఏ మాత్రం మంచి అలవాటు కాదంటున్నారు నిపుణులు. కాబట్టి సరైన సమయంలోనే ఆహారం తీసుకోవడం వల్ల జంక్‌ఫుడ్స్‌కి దూరంగా ఉండచ్చంటున్నారు.

**ప్రోటీన్లు బాగా తీసుకోవాలి. .**

కార్బోహైడ్రేట్లతో పోల్చితే ప్రొటీన్లు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి ప్రటీన్లు పుష్కలంగా లభించే కోడిగుడ్లు, పాలు, పదార్థాలు, నట్స్.. వంటివి తీసుకుంటే ఎక్కువ సేపు కలుపునిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఇతర ఆహార పదార్థాల పైకి మనసు మళ్లదు.

వీటితోపాటు కంటి నిండా నిద్ర, ఒత్తిడిని దూరం చేసుకోవడానికి యోగా, ధ్యానం ఇతర వ్యాయామాలు చేయడం వల్ల కూడా ఆహారపు కోరకిల్ని అదుపు చేసుకోవచ్చు. ఫలితంగా జంక్ ఫుడ్స్ పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు.

# వారి ప్రవర్తన మార్చండిలా..

పిల్లల జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ప్రవర్తన చాలా ముఖ్యం. అందుకే ముందు నుంచే కొన్ని యాక్టివిటీలను వారికి అలవరచాలంటున్నా నిపుణులు. అవేంటంటే.. చాలా మంది తల్లి దండ్రులు పిల్లలకు మొదట ఏ పలకనో, పుస్తకమో కొనిస్తుంటారు కదా! వాటికంటే కూడా డ్రాయింగ్ వస్తువులు, బ్లాక్ బిల్డింగ్, ఫోల్డింగ్ పేపర్ వంటి ఆట వస్తువులను ఇమ్మంటున్నారు పరిశోధకులు. ప్రీస్కూల్ పిల్లలు ఎవరైతే ఎక్కువగా వాటితో ఆడతారో వారిలో ఫైన్ మోటార్ స్కిల్స్ పెరిగినట్లు అధ్యయనాల్లో వెల్లడైంది. అంతేకాదు దీనివల్ల పిల్లలు




చదువుల్లో మెరుగ్గా ఉండటమే కాకుండా మంచి ప్రవరనతనా అలవరచుకుంటారట. ఈ నైపుణ్యాలు లేని పిల్లల్లో ప్రైమరీ, సెకండరీ స్కూల్ దశలో ఏడిహెచ్‌డి లాంటి ప్రవర్తనా సమస్యలు కనిపించాయట. అందుకే పిల్లలు చదవాలన్నా, మంచి ప్రవర్తనతో మెలగాలన్నా ఇటువంటి నైపుణ్యాలు నేర్చుకునేలా ప్రోత్సహించండి.

# ఎక్కువ సమయం కూర్చోవద్దు..

**ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు.**

✦ ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మధ్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని



ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పనిచేస్తాయి.


✦. నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్ల తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి.

✦. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, పడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది.

# గడువు ముగిసిందా?

**ఒకటి కొంటే మరొకటి ఫ్రీ అనో, ముందే కొనిపెట్టేసుకుంటే నయం అని బ్యూటీ ఉత్పత్తులు స్టాక్ పెట్టుకుంటూ ఉంటాం కదా!** కొన్ని సార్లు ఎక్కడో పెట్టి మర్చిపోతాం. తీరా చూసుకునే సరికి ఎక్స్‌పైరీ అవుతుంటాయి. ఇలాంటి అనుభవం మీకు అయిందా? అంతంత డబ్బు పోసి కొంటాం. పడేయాలంటే మనసు బాధపడుతుంది కదూ! పోనీ ఇలా వాడేద్దాం.

✦. స్కిన్ కేర్ రొటీన్ మొదలయ్యేదే క్లెన్సర్‌తో కదా! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంఇ కదూ! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కద్దె! దాన్ని ఇతర వస్తువుల శుభ్రతకి వాడొచ్చని తెలుసా? మేకప్ బ్రష్‌లు, ట్యాప్‌లను దీంతో క్లీన్ చేస్తే సరి. జిడ్డు వదలడమే కాదు, తెలిగ్గా శుభ్రమవుతాయి.



✦. మాయిశ్చరైజర్‌ని అయితే పాదాలు, మోకాళ్లూ మోచేతులకు వాడొచ్చు. ముఖంతో పోలిస్తే అక్కడి చర్మం కాస్త మందంగా ఉంటుంది. కాబట్టి, తట్టుకుంటుంది. అయినా రిస్క్ తీసుకోలేమంటారా? అయితే హ్యాండు బ్యాగుల శుభ్రతకు వాడేయండి. మెత్తని వస్త్రంపై కొద్దిమొత్తంలో మాయిశ్చరైజర్ తీసుకొని, దాంతోపైన తుడిస్తే సరి. మెరుపు కోల్పోవు. అయితే లెదర్ బ్యాగులు.. ముదురు రంగులవి శుభ్రం చేసేప్పుడు జాగ్రత్త. కాస్త రంగు మారే అవకాశముంది.

✦. టోనర్లు సాధారణంగా కాస్త పెద్ద బాటిల్‌లోనే వస్తుంటాయి. ఆన్‌లైన్ షాపింగులోనేమో తేదీ చెక్ చేసుకునే వీలుండదు. పొరపాటున వచ్చాకా చెక్ చేసుకోలేదో.. అది పూర్తయ్యేలోపు గడువు ముగిసే దాఖలాలెన్నో. అదికాకపోయినా కొన్నిసార్లు చర్మతీరుకు సరిపడకపోవచ్చు. దాంతో పక్కన పెట్టేస్తాం. అదీ వృథానేగా! వాటితో అద్దం ఫర్నీచర్, షూ, చెక్క వస్తువులు తుడిచి చూడండి. మెరవడం ఖాయం.

✦. ఫ్లేవర్ నచ్చిందని ఒకటి, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని బ్యాగులోకొకటి..ఇలా ఎక్కువ కొనేవాటిల్లోలిప్‌బామ్ ఒకటి. ఇది సరిపడకపోయినా, ఎక్స్‌పైరీ అయినా బాధపడనక్కర్లేదు. గోల్లపక్కన చర్మం తరచూ పొడిబారడం, కాళ్ల పగుళ్ల లాంటి సమస్యలున్నాయా? వాటికి వాడిస్తే సరి. సమస్యా తీరుతుంది. డబ్బు వృథా అయిదననన బాధా ఉండదు.

# సిరి ఉండే చోటు..

**ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే** వరకు వేచి ఉండి తదుపరి తనువు చాలించేందుకు భీష్ముడు అంపశయ్య మీద ఉన్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజుతో భీష్ముడు సకల ధర్మాలూ తెలిసిన లోకజ్ఞాని, మహాత్ముడు. రాజ్యపాలన ఎలా చేయాలో ఆయన్ను అడిగి తెలుసుకో అన్నాడు. ధర్మజుడు అలాగేనని వెళ్లి తాతా! శీలం అంటే ఏమిటి? దానికి అంత ప్రాముఖ్యత ఎందుకిస్తారు? అనడిగాడు. ధర్మజా! దీనికి సంబంధించిన త్రేతాయుగం నాటి ఓ ఉదంతం చెబుతాను. విని అర్థం చేసుకో! ప్రహ్లాదుడు మూడు లోకాలనూ జయించి అధిపతి అయ్యాడు. రాజ్యం కోల్పోయిన ఇంద్రుడు మళ్లీ తన పదవి ఎలా సంపాదించుకోవాలో తెలుసుకునేందుకు దేవతల గురువు బృహస్పతిని ఆశ్రయించాడు. అతడు ప్రహ్లాదుడి గురువైన శుక్రాచార్యుణ్ణి అడగమన్నాడు. ఆయనేమో ప్రహ్లాదుణ్ణే అడగమన్నాడు. ఇంద్రుడు బ్రాహ్మణవేషంలో వెళ్లి ప్రహ్లాదుడికి శుశ్రూష చేస్తూ మెప్పు పొందాడు. మహాత్మా ముల్లోకాలనూ జయించి పరిపాలించే శక్తి మీకెలా వచ్చింది. అనడిగాడు. నేనెన్నడూ గర్వించను. సకల లోకాలూ సుఖంగా ఉండాలని తమ తపస్సు ధారపోసే బ్రాహ్మణులను నొప్పించను ఆ సచ్ఛీలతే ఇందుకు కారణం అన్నాడు. అయితే మీ శీలం నాకు ప్రసాదించండి అని బతిమాలాడు. తన శీలం కోరుతున్నాడంటే ఇతడెవరో గొప్ప వాడై ఉంటాడనే అనుమానం వచ్చింది. అయినా అడిగిన వారిని కాదనకుండా తన శీలాన్ని దానం చేశాడు. వెంటనే ప్రహ్లాదుడి దేహం నుంచి శీలం, ధర్మం, సత్యం ఇలా తేజో దైవస్వరూపాలు ఒక్కొక్కటిగా బయటకు రాసాగాయి. చివరిగా పద్మ ముఖంతో మరో రూపం బయటి కొచ్చింది. అందమైన ఆ రూపాన్ని చూస్తూ అమ్మా! నువ్వెవరివి? అనడిగాడు ప్రహ్లాదుడు. అతడికేసి జాలిగా చూస్తూ. నేను సిరిని. నీ శీలాన్ని దేవేంద్రుడికి దానం చేశావు కదా! శీలం ఉన్నచోట ధర్మం, ధర్మం, దగ్గర సత్యం, అది ఉన్నచోట నడవడి, దాని వెంట బలం ఉంటాయి. ఇవన్నీ కలిసి ఉన్నచో సిరిని నేనుంటాను. నీ నుంచి శీలం తొలగిపోగానే ఒకరొకరుగా అందరూ వెళ్లారు. వారితోపాటు నూనె వెళ్లిపోతున్నాను అంటూ సిరి వెళ్లి పోయింది. దేవేంద్రుడికి మళ్లీ అలా రాజ్యం వచ్చింది. కనుక సంపదలు కోరేవారికి శీలం ఉండితీరాలి. ఇదే శీల విశిష్టత అంటూ వివరించాడు భీష్మపితామహుడు.

ఆధ్యాత్మికం

# పిల్లల్లో తరచూ చెవి ఇన్ఫెక్షనా..?

**పసి తనంలో పిల్లలకు అప్పు డప్పుడూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అవి సాధారణమే అని తేలిగ్గా తీసుకుంటున్నారా.. కానీ అవి పిల్లల్లో భాషా నైపుణ్యాలు కొరవడేలా చేస్తాయని మీకు తెలుసా!**

పసి పిల్లలు ముఖ్యంగా మూడేళ్ల లోపు వారిలో తరచూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటే.. వాటిని తెలిగానతీసుకోవద్దని పరిశోధకులు చెబుతున్నారు. ఎందుకంటే అవి వారిలో తాత్కాలికంగా వినికిడి లోపించేలా చేసి, భాషా నైపుణ్యాలు మెరుగుపడ్‌కుండా చేస్తాయట.



5-10ఏళ్ల పిల్లలను పరిశీలించినప్పుడు వాళ్లలో మూడేళ్లలోపు ఎవరికైతే ఎక్కువ చెవి ఇన్ఫెక్షన్లు వచ్చాయో, వాళ్లలో పద ఉచ్చారణ సరిగా లేనట్లు గుర్తించారు. ఈ ఇన్ఫెక్షన్లు వారి కర్ణభేరిలో ఒక రకమైన ఫ్లూయిడ్ ఏర్పడేలా చేస్తాయట. ఇది శబ్దాలు వినపడకుండా అడ్డుకుంటుందట. అందుకే చెవి ఇన్ఫెక్షన్లు ప్రమాదకరమైనవనీ, గుర్తించిన వెంటనే చికిత్స చేయించాలనీ చెబుతున్నారు.

# మొక్కజొన్న పిండితో క్లీనింగ్



**వంటకాల్లో రుచిని పెంచడానికి మొక్కజొన్న పిండి వినియోగిస్తాం. అయితే ఇది రుచికే కాదు, ఇంటినీ, వస్తువులనూ మెరిసేలా చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. అదెలాంగంటే..**

✱ ఇది సహజసిద్ధమైన గ్లాస్ క్లీనర్‌గా పని చేస్తుంది. రెండు కప్పుల నీటికి టేబుల్‌స్పూన్ చొప్పున మొక్కజొన్నపిండి, వెనిగర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే సీసాలో నింపి గాజు కిటికీ, షెల్ఫ్ డోర్స్, టీపాయి, డైనింగ్ టేబుల్ వంటివాటిపై చల్లి మృదువైన వస్త్రంతో తుడిస్తే చాలు. మరకలు, దుమ్ము, గీతలు వంటివన్నీ మాయమై, తళతళలాడతాయి.

✱ వాహనం నడిపేటప్పుడు దుస్తులకయ్యే గ్రీజ్, మరకలను ఈ పొడితో తేలికగా పోగొట్టొచ్చు. మరక ఉన్నచోట చెంచా మొక్కజొన్న పిండిని చల్లి 12 గంటలు పక్కన ఉంచాలి. ఆ తర్వాత పిండిని దులిపి వాషింగ్ మెషిన్‌లో వేస్తే ఆ వస్త్రం నుంచి గ్రీజ్ తేలికగా దూరమైపోతుంది.

✱ వెండి నగలు, పాత్రల మెరుపు తగ్గినప్పుడు అరకప్పు పొడిని తీసుకుని సరిపడినంత నీటితో పేస్టులా చేయాలి. దీన్ని ధవస్తువులకు పట్టించి మృదుమైన రుద్దితే పూర్వపు మెరుపు తిరిగి వస్తుంది.

✱. బూట్లు ఎక్కువసేపు ధరించినప్పుడు చెమట పట్టి దుర్వాసన వస్తాయి. బూట్లలో కొంచెం మొక్కజొన్న పిండిని చల్లి రాత్రంతా వదిలేయాలి. తెల్లారిన తర్వాత షూ దులిపి, పొడి వస్త్రంతో తుడవాలి. దుర్వాసనను ఈ పిండి పీల్చుకోవడంతో సమస్య దూరమవుతుంది.

✱ కార్పెట్‌పై పిల్లలు రకరకాల పదార్థాలను ఒంపుతుంటారు. దీంతో ఎంత శుభ్రపరిచినా ముక్కవాసన వదలదు. ముఖ్యంగా నూనె, పడితే ఆ జిడ్డు మరకలు త్వరగా పోవు. ఆ ప్రాంతంలో కాస్తంత మొక్కజొన్న పిండిని చల్లి అరగంటసేపు ఉంచి ఆ తర్వాత, దులిపి శుభ్రపరిస్తే చాలు మరకలూ, వాసనా దూరమవుతాయి.

# రసం పొడి ఇలా చేయండి..



**మనలో చాలా మందికి పప్పుచారు అంటే ఎంత ఇష్టమో రసం కూడా అంతే ఇష్టం. ముఖ్యంగా తమిళుల రసం మరీ మరీ బాగుంటుంది. అయితే రసం పౌడర్‌బయట కొనుకోనకవాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే సులువుగా చేసుకోవచ్చు.**

**కావలసినవి :** ఏడెనిమిది ఎండు మిరపకాయలు, ఇంగువ, పసుపు చెంచా చొప్పున తీసుకుంటే పావు కిలో రసం పొడి తయారవుతుంది.

**తయారీ :** ముందుగా శనగ, కందిపప్పులను వేయించి తీయాలి. అదే కడాయిలో ధనియాలు వేయించాలి. అవి తీసి జీలకర్ర తర్వాత మిరియాలు వేయించాలి. ఆ తర్వాత మిరపకాయలు, కరివేపాకు కలిపి వేయించాలి. ఇలా ఒకదాని తర్వాత ఒకటిగా వేయించి.. చల్లారాక మిక్సీ జార్‌లో వేయాలి. వాటికి ఇంగువ, పసుపు జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే రసం పొడి తయారైపోతుంది. దీన్ని తడి లేని, గాలి చొరబడని సీసాలో నిలవ చేసుకుంటే.. క్షణాల్లో ఘుమఘుమలాడే రసం చేసుకోవచ్చు. రసం నోటికి హితవుగానూ ఉంటుంది. తిన్నది తేలిగ్గా జీర్ణమవుతుంది కూడా.




## 2017 నుండి 1.65 కోట్లు విద్యుత్ కనెక్షన్లు జారీ

- 1,21,324 గ్రామాలకు విద్యుద్దీకరణ (మజ్‌రాలు)
- రూ.21,000 కోట్ల పెట్టుబడితో 176 ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్‌లు మరియు విద్యుత్ లైన్‌ల చైతన్యవంతం
- 2600 మెగావాట్‌ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ల స్థాపన
- గ్రామీణ ప్రాంతాలకు 18 నుంచి 20 గంటలు, తహసిల్ హెడ్ క్వార్టర్‌లకు 21 నుంచి 22 గంటలు, మరియు జిల్లా హెడ్ క్వార్టర్‌ల వద్ద 24 గంటలు విద్యుత్ సరఫరా
- 33/11KV కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌లు 740, స్థాపించడం మరియు 1589 విద్యుత్ సబ్ స్టేషన్‌ల సామర్థ్యం పెంపుదల.
- 16,348 MW నుండి 28,900 MW కు విద్యుత్ ప్రసార విధానం యొక్క మొత్తం సామర్థ్యం పెంపుదల
- కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ ప్లాంట్, బయో బొగ్గు, బయోడీసెల్/బయో ఇథనాల్‌ల అభివృద్ధి.
- గోరఖ్‌పూర్‌లో కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ స్థాపన
- 'బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్'వేను 'సౌర విద్యుత్ ఎక్స్‌ప్రెస్ వే'గా పురోగతి
- 328 MW సౌర పైకప్పు విద్యుత్ ఉత్పాదక ప్లాంట్ స్థాపన
- అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాలను నమూనా సౌర విద్యుత్ ఉత్పాదక నగరాలుగా పరివర్తన
- ప్రస్తుతం అయోధ్యలో 10కిమీ రోడ్ పొడవున సౌర విద్యుత్ సుందర వీధి దీపాల అలంకరణతో ప్రపంచ స్థాయిలో కొత్త రికార్డు
- బుందేల్‌ఖండ్‌లో హరిత ఇంథన కారిడార్-2 ప్రాజెక్ట్ క్రింద సౌర విద్యుత్ వెలుగులు
- 4000 MW సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పాదన ప్రణాళికకు పార్క్ అభివృద్ధి
- విద్యుత్ విధానం యొక్క స్మార్ట్ మీటరింగ్ మరియు ఆధునీకరణ పురోగతి కొరకు ప్రసార పంపిణీ రంగంలో అధునాతన పథకాలు అమలు
- 1 లక్ష మందికంటే ఎక్కువగా రైతుల ప్రయోజనం పొందేటట్టుగా, డార్క్ జోన్స్‌లో ప్రవేటు గొట్టపుబావుల కనెక్షన్లపై ఆంక్షల తొలగింపు
- ప్రైవేట్ గొట్టపు బావులకు విద్యుత్ బిల్లులపై 100 శాతం రిబేటు మరియు 24 గంటలలో తప్పుదు ట్రాన్స్ ఫార్మర్‌ల పునఃస్థాపించే హామీ చర్యలు.







అవిఘ్నంగా నిరంతర విద్యుత్

డబుల్ ఇంజన్ యొక్క ప్రభుత్వం

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఉత్తరప్రదేశ్.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.